

# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు


*జాబ్ ఫస్ట్ అనేది కూటమి ప్రభుత్వ విధానం. ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లో 6 లక్షలమందికిపైగా ఉపాధి కల్పించాం. పెట్టుబడులు, పరిశ్రమల స్థాపనతో పెద్దఎత్తున ఉద్యోగాలు సృష్టించేందుకు కృషి చేస్తున్నాం. ఇచ్చిన మాట ప్రకారం.. ప్రభుత్వ శాఖల్లో 10,060 ఉద్యోగాల భర్తీకి ప్రకటన విడుదల చేయడం ఆనందంగా ఉంది. మే 15నుంచి అక్టోబర్ 15వరకు నోటిఫికేషన్లు విడుదల చేస్తాం. ఉద్యోగార్థులు సన్నద్ధత, ప్రతిభతో అవకాశాలు అందిపుచ్చుకోవాలి. -సీఎం చంద్రబాబు నాయుడు*



# కొలువుల జాతర

## ఏపీలో జాబ్ క్యాలెండర్ విడుదల.. నోటిఫికేషన్ల వివరాలతో ప్రకటన

అమరావతి (చైతన్య రథం): ఏపీలో 10,060 పోస్టుల భర్తీకి జాబ్ క్యాలెండర్ విడుదలైంది. ఉగాది కానుకగా ఉద్యోగాల పండగ ప్రకటిస్తున్నట్టు మంత్రి లోకేశ్ 'ఎక్స్'లో పేర్కొన్నారు. వివిధ శాఖల్లో భర్తీ చేయనున్న పోస్టుల వివరాలను వెల్లడించారు. ఇకపై ఏటా ఉగాదికి జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామన్నారు.

**10,060 ప్రభుత్వ ఉద్యోగాలతో జాబ్ క్యాలెండర్**

| నోటిఫికేషన్ తేదీ | విభాగం | పోస్టుల సంఖ్య |
|---|---|---|
| మే 15, 2026 | ఉన్నత విద్య | [illegible] |
| ఆగష్టు 15, 2026 | గ్రూప్ I | 91 |
| | హోమ్ శాఖ | 2778 |
| | ఇతర శాఖలు | 928 |
| సెప్టెంబర్ 15, 2026 | [illegible] II | 750 |
| | ఇంజనీరింగ్ | 503 |
| | ఇతర శాఖలు | 506 |
| అక్టోబర్ 15, 2026 | పాఠశాల/ఇంటర్ విద్య | 3004 |
| మొత్తం ఉద్యోగాలు | | 10,060 |



## మాట నిలబెట్టుకున్నా

*యువగళం పాదయాత్రలో జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తానని నేనిచ్చిన హామీని ప్రజా ప్రభుత్వం నెరవేర్చడం చాలా సంతోషంగా ఉంది. వివిధ ప్రభుత్వ శాఖల్లో 10,060 ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్లు ఏ తేదీని వస్తాయో, ఎన్ని పోస్టులు భర్తీ చేస్తామో ప్రకటిస్తూ జాబ్ క్యాలెండర్ విడుదల చేశాం. నిర్దేశిత సమయంలోనే పరీక్షలు నిర్వహించి ప్రకటించిన అన్ని పోస్టులు భర్తీ చేస్తాం. సిలబస్ కూడా ముందుగానే ప్రకటిస్తాం. ఉద్యోగార్థులంతా నైపుణ్యం పోర్టల్‌నందు వన్ టైం రిజిస్ట్రేషన్ చేసుకోని అలర్ట్స్ పొందవచ్చు. ఇకపై ఏటా ఉగాదికి ఉద్యోగాల ప్రకటన పండగ ఉంటుంది. నా మాట నేను నిలబెట్టుకున్నాను. ఇక మీరు పోటీ పరీక్షలకు సిద్ధమవ్వండి. ఉద్యోగార్థులందరికీ ఉగాది శుభాకాంక్షలు'*

**-విద్య, ఐటీ మంత్రి లోకేష్**



# రాష్ట్రం అగ్రస్థానం.. నా లక్ష్యం

*స్వల్ప, మధ్య, దీర్ఘకాలిక ప్రణాళికలతో రాష్ట్రాన్ని అభివృద్ధి పథాన నిలుపుతామని ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యాఖ్యానించారు. 2047నాటికి తెలుగు జాతిని అగ్రస్థానంలో నిలిపేలా సంకల్పం తీసుకున్నామని వెల్లడించారు. విజయవాడలోని తుమ్మలపల్లి క్షేత్రయ్య కళాక్షేత్రంలో నిర్వహించిన శ్రీ పరాభవ నామ సంవత్సర ఉగాది వేడుకలకు ముఖ్యమంత్రి హాజరయ్యారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. ఉగాది పచ్చడి మన జీవితాలను ప్రతిబింబిస్తుందని.. షడ్రుచుల తరహాలోనే జీవితంలో కష్ట సుఖాలు ఉంటాయని ముఖ్యమంత్రి అన్నారు.*

- 2047నాటికి తెలుగు జాతిని ఆ స్థాయికి తీసుకెళ్తా
- స్వల్ప, మధ్య, దీర్ఘకాలిక ప్రణాళికలతో రాష్ట్రాభివృద్ధి
- ప్రతి ఒక్కరికీ ఆర్థిక, సామాజిక, ఆరోగ్య భద్రత
- కంజ్యూమర్ జస్టిస్‌లో ఆంధ్రప్రదేశ్‌దే అగ్రస్థానం
- పండుగలతో.. ఆరోగ్యకరమైన జీవనశైలి
- ఉగాది పచ్చడి మన జీవితాలకు ప్రతిబింబం..
- ఉగాది వేడుకలలో సీఎం చంద్రబాబు నాయుడు
- టీటీడీ, వ్యవసాయ పంచాంగాలు ఆవిష్కరించిన సీఎం
- కూటమి ప్రభుత్వ సంకల్పం సిద్ధిస్తుంది: నాగఫణిశర్మ

2

## యువత ఆకాంక్ష నెరవేరుస్తున్నాం



● డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ 6

## మాటిచ్చాం.. అమలుచేశాం..



● టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా 5



## అకాల వానలపట్ల అప్రమత్తం

- పూర్తిస్థాయిలో పంటనష్టాల గణన
- అధికారులకు సీఎం ఆదేశాలు
- 1215 హెక్టార్లలో దెబ్బతిన్న పంటలు
- 267 హెక్టార్లలో ఉద్యాన పంటలకూ నష్టం
- సీఎంకు అధికారుల ప్రాథమిక నివేదిక

- 4వ పేజీలో



## సం'క్షేమమే.. సంకల్పం

- కొత్త ఏడాదిలో సీఎం తొలి సంతకం
- రూ.55.63 కోట్ల సీఎంఆర్ఎఫ్ నిధుల విడుదల
- 6787మందికి ఉపశమనం
- 21నెలల్లో సీఎంఆర్ఎఫ్ కింద రూ.1241 కోట్ల సాయం
- సీఎంను టీటీడీ, దుర్గగుడి అర్చకుల ఆశీర్వచనం

- 4వ పేజీలో




# అగ్రస్థానం.. నా సంకల్పం

## 2047నాటికి తెలుగు జాతిని ఆ స్థాయికి తీసుకెళ్తా: సీఎం చంద్రబాబు నాయుడు

- **స్వల్ప, మధ్య, దీర్ఘకాలిక ప్రణాళికలతో రాష్ట్రాభివృద్ధి**
- **ప్రతి ఒక్కరికీ ఆర్థిక, సామాజిక, ఆరోగ్య భద్రత**
- **కంజ్యూమర్ జస్టిస్‌లో ఆంధ్రప్రదేశ్‌దే అగ్రస్థానం**
- **పండుగలతో.. ఆరోగ్యకరమైన జీవనశైలి**
- **ఉగాది పచ్చడి మన జీవితాలకు ప్రతిబింబం..**
- **ఉగాది వేడుకలలో సీఎం చంద్రబాబు నాయుడు**
- **టీటీడీ, వ్యవసాయ పంచాంగాలు ఆవిష్కరించిన సీఎం**
- **కూటమి ప్రభుత్వ సంకల్పం సిద్ధిస్తుంది: నాగఫణిశర్మ**
- **శ్రీ పరాభవ నామ సంవత్సరంలో ప్రజలందరికీ మంచి జరగాలి**
- **పంచాంగ పఠనంలో మాడుగుల నాగఫణిశర్మ వెల్లడి**
- **తుమ్మలపల్లి క్షేత్రయ్య కళాక్షేత్రంలో వైభవంగా ఉగాది వేడుకలు**



అమరావతి (చైతన్య రథం): స్వల్ప, మధ్య, దీర్ఘకాలిక ప్రణాళికలతో రాష్ట్రాన్ని అభివృద్ధి పథాన నిలుపుతామని ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యాఖ్యానించారు. 2047నాటికి తెలుగు జాతిని అగ్రస్థానంలో నిలిపేలా సంకల్పం తీసుకున్నామని వెల్లడించారు. విజయవాడలోని తుమ్మలపల్లి క్షేత్రయ్య కళాక్షేత్రంలో నిర్వహించిన శ్రీ పరాభవ నామ సంవత్సర ఉగాది వేడుకలకు ముఖ్యమంత్రి హాజరయ్యారు. ఉగాది పచ్చడి ప్రసాదాన్ని సేవించిన అనంతరం మంత్రులు ఆనం రామనారాయణరెడ్డి, కందుల దుర్గేష్, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి సీఎం చంద్రబాబు పంచాంగ శ్రవణం చేశారు. బ్రహ్మశ్రీ మాడుగుల నాగఫణి శర్మ పంచాంగ పఠనం చేశారు. అనంతరం ప్రసంగించిన ముఖ్యమంత్రి ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. ఉగాది పచ్చడి మన జీవితాలను ప్రతిబింబిస్తుందని.. షడ్రుచుల తరహాలోనే జీవితంలో కష్ట సుఖాలు ఉంటాయని ముఖ్యమంత్రి అన్నారు. పండుగలు ఆరోగ్యకరమైన జీవనశైలిని నేర్పుతాయన్నారు. పండుగలు, ఆచారాల్లోనే సైన్సు ఉందని...వాస్తులాంటి శాస్త్రాలు, సూర్య నమస్కారంలాంటి ఆచారాలు ఇలాంటివేనని సీఎం అన్నారు. యోగా, నేచురోపతిలాంటి వైద్యం కూడా ప్రకృతినుంచి వచ్చిందేనని... ఆరోగ్యం, ఆనందం, సంపద వీటి వల్లే సాధ్యమవుతుందన్నారు. నేలను, ప్రకృతిని, నీటిని ఆరాధిస్తామని.. దానిని అందిపుచ్చుకుని నీటిని పరిరక్షించేలా నీటి భద్రత విధానాన్ని తీసుకువచ్చామన్నారు. తాగునీటికి, సాగునీటికి, పరిశ్రమలకు అవసరమైన నీటిని సరఫరా చేసేలా నీటి యాజమాన్యం చేస్తున్నట్టు వివరించారు. ప్రస్తుతం వేసవి వచ్చినా రాష్ట్రంలోని రిజర్వాయర్లలో 65 శాతంమేర నీటి నిల్వలున్నాయని తెలిపారు. అందుకే మే 15నాటికే నారుమళ్లు వేసుకోవాలని ముందుగానే ప్రకటించిన ప్రభుత్వం తమదేనని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. ముఖ్యమంత్రిగా మూడోమారు గోదావరి పుష్కరాలను నిర్వహించే గౌరవం తనకుదక్కిందని .. ఆ తదుపరి కృష్ణా పుష్కరాలు కూడా ఘనంగా నిర్వహిస్తామన్నారు. పోలవరం ప్రాజెక్టు నిర్వాసితుల కోసం ఇప్పటి వరకూ రూ.1943 కోట్ల రూపాయలు ఇచ్చామని.. గత పాలకులు పైసా కూడా ఇవ్వలేదన్నారు. అన్ని ప్రాంతాలు సస్యశ్యామలం కావాలంటే పోలవరం పూర్తి కావాలని..గోదావరి పుష్కరాలకంటే ముందు ప్రాజెక్టు పూర్తిచేసి జాతికి అంకితం చేస్తామన్నారు. కృష్ణా డెల్టాకు, విశాఖకు గ్రావిటీతో నీళ్లు వెళ్తే.. రాష్ట్రం సస్యశ్యామలం అవుతుందన్నారు. ఇంకా రూ.5వేల కోట్ల మేర నిధులు వెచ్చించాల్సి ఉందన్నారు. ప్రాజెక్టు నిర్మాణానికి నిధులు అందిస్తున్న కేంద్రానికి సీఎం చంద్రబాబు ధన్యవాదాలు తెలిపారు.

### విదేశాల్లో మన సంస్కృతికి తెలుగువారే బ్రాండ్ అంబాసిడర్లు

సమీప భవిష్యత్తులో పూర్తిస్థాయి సాంకేతికతతో పాలన జరిగే అవకాశం ఉంటుందని, వాతావరణం, ప్రకృతి వైపరీత్యాలు ఇలా వేర్వేరు పరిస్థితులు అప్పటికప్పుడు అధ్యయనం చేసి దానికి అనుగుణంగా నిర్ణయాలు తీసుకునే పరిస్థితి వచ్చేసిందన్నారు. 30 ఏళ్ల క్రితమే తాను ఐటీ విప్లవాన్ని ఊహించి టెక్నాలజీని ప్రోత్సహించానని.. తద్వారా చాలామంది జీవితాల్లో మార్పు వచ్చిందన్నారు. నాడు తీసుకున్న నిర్ణయంతోనే హైదరాబాద్ ఇప్పుడు నాలెడ్జి ఎకానమీగా ఎదిగిందన్నారు. ఇప్పుడు ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్, క్వాంటం టెక్నాలజీ, డేటా సెంటర్ల గురించి చర్చిస్తున్నానని ముఖ్యమంత్రి అన్నారు. మన సంస్కృతీ సంప్రదాయాలు నేర్పే విలువలను గౌరవించాలని.. ఇక్కడ ఉండే మనకంటే విదేశాల్లోని ప్రవాస తెలుగు వారు వాటికి బ్రాండ్ అంబాసిడర్లుగా మారారన్నారు. తెలుగుజాతిని ప్రపంచంలో అగ్రస్థానంలో నిలబెట్టటమే తన సంకల్పమని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. రాష్ట్రంలో ప్రజల ఆరోగ్యాన్ని కాపాడేందుకు సంజీవని ప్రాజెక్టు ద్వారా ముఖ్యమైన ముందడుగు వేశామన్నారు. 2024కంటే ముందు ఎవరూ సంతోషంగా పండుగలు జరుపుకునే పరిస్థితి లేదని.. ఒక వ్యక్తి కారణంగా ఎక్కడ చూసినా భయం, విధ్వంసం, దారుణాలు జరిగాయని ఆక్షేపించారు. మన దేశంలో ఉమ్మడిగా అంతా కలిసి ఉండే సంప్రదాయం ఉందని.. కొందరు స్వార్థంతో తల్లికి, చెల్లెలికి ఆస్తులు ఇవ్వని వ్యక్తులు కూడా ఉన్నారని సీఎం అన్నారు. టీడీపీ, బీజేపీ, జనసేన కూటమిగా ఏర్పడి సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలనను అందిస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలోని ప్రతీ వ్యక్తికి ఆర్థిక, సామాజిక, ఆరోగ్య భద్రత అందించాలన్నది లక్ష్యమని తెలిపారు. పాపులేషన్ మేనేజ్మెంట్ పాలసీతో మళ్లీ మన జనాభా పెంచేలా చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ఇందులో భాగంగానే తల్లికి వందనం ద్వారా ఎంతమంది ఉన్నా ఆర్థిక సహకారం అందిస్తున్నట్టు వివరించారు. అన్నదాత సుఖీభవ ద్వారా రైతులను, స్త్రీశక్తి ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాలు కల్పిస్తామన్నారు. ఇప్పటి వరకూ 56 కోట్ల ప్రయాణాలు జరిగాయన్నారు. దివ్యాంగశక్తి ద్వారా దివ్యాంగులకు ఉచిత ప్రయాణంతో ఆత్మగౌరవాన్ని కల్పించటంతో పాటు డబ్బులు ఆదా అయ్యేలా చేస్తున్నామని వివరించారు. అర్చకులకు రూ.15 వేల వేతనం ఇవ్వటంతో పాటు ఇమామ్, మౌజన్లకు గౌరవ వేతనాన్ని అందిస్తున్నట్టు తెలిపారు.

### కంజ్యూమర్ జస్టిస్‌లో అగ్రస్థానంలో ఏపీ

సమాజంలో అట్టడుగున ఉండిపోయిన వారిని పేదరికంనుంచి బయటపడేసేలా జీరో పావర్టీ కార్యక్రమం పీ-4 చేపట్టామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. పేదల జీవన ప్రమాణాలు పెంచేలా దీనిని అమలు చేస్తున్నామన్నార. సమాజంలో సంపన్నులైన 10 శాతంమంది అట్టడుగునున్న 20 శాతం మందిని ఆదుకునేలా పీ-4 చేపట్టామని తెలిపారు. తాను పనిచేసేది 5 కోట్లమంది రాష్ట్రప్రజల కోసమని.. అందరి జీవన ప్రమాణాలు మెరుగుపర్చటం కోసమేనని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. రాష్ట్రంలో సమగ్ర అభివృద్ధి కోసం విశాఖ, తిరుపతి, అమరావతి కేంద్రాలుగా ప్రాంతీయ ఎకనామిక్ కారిడార్లు తీసుకువచ్చామని అన్నారు. పోర్టులు, ఎయిర్ పోర్టులు, రహదారులు, రైల్వేలైన్లు అనుసంధానం చేసి లాజిస్టిక్స్ వ్యవస్థను తీర్చిదిద్దుతున్నట్టు వివరించారు. ప్రజా రాజధాని అమరావతి అద్భుతంగా అభివృద్ధి సాధించేలా ప్రణాళికలు చేశామని ముఖ్యమంత్రి తెలియచేశారు. తాను అందరివాడిగా ఉండాలని కోరుకుంటున్నానని.. కొందరు దుష్టులు ఏమార్చే కుట్రలు చేస్తారని వారినుంచి అప్రమత్తంగా ఉండాలని సీఎం సూచించారు. కూటమి ప్రభుత్వం యువతకు హామీ ఇచ్చినట్టుగానే 20 లక్షల ఉద్యోగాల కల్పనకు సంకల్పం చేశామన్నారు. ఉగాదిని పురస్కరించుకుని 10,060 ఉద్యోగాలను ఏపీపీఎస్సీ ద్వారా భర్తీ చేసేందుకు జాబ్ క్యాలెండర్ జారీ చేశామని తెలిపారు. మే 15నుంచి అక్టోబరు వరకూ వివిధ నోటిఫికేషన్ల ద్వారా ఉద్యోగాలను భర్తీ చేస్తామన్నారు. గత 21 నెలల్లో 15,940 మంది టీచర్లకు మెగాడీఎస్సీ ద్వారా ఉద్యోగాలు కల్పించామని, 5757 మంది పోలీసు కానిస్టేబుళ్ల నియామకాలు చేశామన్నారు. ఇప్పటి వరకూ 30,607 మందికి ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చామన్నారు. ఇక ప్రైవేటు రంగంలో 6.28 లక్షల మందికి ఉద్యోగాలు వచ్చాయని వివరించారు. కంజ్యూమర్ జస్టిస్‌లో ఏపీ అగ్రస్థానంలో ఉందని ఓ నివేదిక వచ్చిందని.. వినియోగదారులందరికీ న్యాయం జరిగేలా చూస్తున్న రాష్ట్రంగా ఏపీ ముందంజలో ఉందన్నారు. 2047నాటికి వెల్తీ, హెల్తీ, హ్యాపీ సొసైటీగా ఏపీ మారాలంటే అన్ని రంగాల్లోనూ రాష్ట్రం ముందుండాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. పరాభవ నామ సంవత్సరంలో తెలుగు జాతి కీర్తి ప్రతిష్టలు ప్రపంచానికి చాటిచెప్పేలా సంకల్పం చేద్దామని సీఎం పిలుపునిచ్చారు.

### రాష్ట్రానికి ఆర్థిక ప్రగతి- ప్రజలకు సుఖ శాంతులు: మాడుగుల నాగఫణిశర్మ

ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని బ్రహ్మశ్రీ మాడుగుల నాగఫణి శర్మ పంచాంగ పఠనం చేశారు. శ్రీ పరాభవ నామ సంవత్సరంలో రాష్ట్ర ప్రభుత్వానికి విజయం సిద్ధిస్తుందని పేర్కొన్నారు.ప్రభుత్వం సంకల్పించిన ప్రతీదీ ఫలిస్తుందని స్పష్టం చేశారు. తెలుగు వారు ఏ రంగంలో ఉన్నా అగ్రస్థానంలో ఉండాలన్న ముఖ్యమంత్రి సంకల్పం నెరవేరుతుందని వివరించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సఖ్యంగా ప్రజాహితంతో ముందడుగులు వేస్తాయని వెల్లడించారు. లగ్నాల ప్రకారం ఈ ఏడాది వర్షపాతం బాగానే ఉంటుందని.. అందుకే ఉగాదికి ముందుగానే కురిసిన వర్షం దీనికి సూచిక అని తెలిపారు.ప్రత్యేకంగా ఈ ఏడాది సాంస్కృతిక చైతన్యం కలుగుతుందని వివరించారు. అమరావతి విశ్వనగరిగా ఎదుగుతుందని.. రాష్ట్రానికి ప్రభుత్వానికి ఆర్థిక ప్రగతి ఉంటుందని స్పష్టం చేశారు. ప్రజలకు ఎలాంటి విఘ్నాలు లేకుండా సుఖ శాంతులతో ఉంటారని వివరించారు. పంచాంగ పఠనం చేసిన బ్రహ్మశ్రీ మాడుగుల నాగఫణి శర్మను సీఎం నూతన వస్త్రాలతో సత్కరించారు. అనంతరం టీటీడీ పంచాంగం, వ్యవసాయ పంచాంగంతో పాటు సాంస్కృతిక శాఖ క్యాలండర్లను ముఖ్యమంత్రి ఆవిష్కరించారు. వివిధ రంగాల్లో విశిష్ట కృషి చేసిన కళాకారులకు ముఖ్యమంత్రి చంద్రబాబు ఉగాది పురస్కారాలు అందించారు. సాహిత్యం, సంగీతం, కళలు, సామాజిక సేవ రంగాల్లో ఉగాది కళారత్న పురస్కారాలను సీఎం అందించారు. 38 మందికి కళారత్న, 122 మందికి ఉగాది పురస్కారాలను ముఖ్యమంత్రి చంద్రబాబు అందజేశారు. వివిధ దేవాలయాలకు చెందిన పురోహితులను ముఖ్యమంత్రి సత్కరించారు. ఈ కార్యక్రమానికి మంత్రులు ఆనం రామనారాయణ రెడ్డి, కందుల దుర్గేష్, స్థానిక ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు హాజరయ్యారు.






విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో  ఏపీ ప్రభుత్వం ఆధ్వర్యంలో ఉగాది పండుగ వేడుకలు సంప్రదాయబద్ధంగా సాగాయి.  ఉగాది వేడుకల్లో పాల్గొన్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు.. వేదికపై జ్యోతిని వెలిగించి పండుగను ప్రారంభించారు. కార్యక్రమంలో మంత్రులు ఆనం రామనారాయణరెడ్డి, కందుల దుర్గేష్, ఎమ్మెల్యేలు బోండా ఉమామహేశ్వరరావు, గద్దె రామ్మోహన్, ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ, పలువురు కార్పొరేషన్ ఛైర్మన్లు, అధికారులు పాల్గొన్నారు. సంప్రదాయానికి పెద్దపీట వేస్తూ.. తొలుత ఉగాది పచ్చడి ప్రసాదాన్ని స్వీకరించిన ముఖ్యమంత్రి, మంత్రులు, నేతలు.. అనంతరం మాడుగుల నాగఫణి శర్మ పంచాంగ శ్రవణాన్ని శ్రద్ధగా ఆలకించారు.

















"నా ఛాంపియన్‌తో కలిసి ఉగాది వేడుకలు జరుపుకోవడం హ్యాపీగా ఉంది. ఈ ఏడాది 'చేదు' క్షణాలను మరింత తగ్గించి, మరిన్ని 'మధురమైన' క్షణాలతో నింపుకుందామని రాష్ట్ర ప్రజలకు పిలుపునిస్తున్నా. పండుగ ఆహారాన్ని ఆస్వాదించడానికి.. ఒకరోజు నా కఠినమైన ఆహార నియమాన్ని పక్కన పెడుతున్నా"

– విద్య, ఐటీ మంత్రి నారా లోకేష్

## సం'క్షేమమే ధ్యేయంగా..

# కొత్త ఏడాదిలో తొలి రోజున సీఎం తొలి సంతకం

- రూ.55.63 కోట్ల సీఎంఆర్ఎఫ్ నిధుల విడుదల
- 6,787మంది పేద కుటుంబాలకు పెద్ద ఉపశమనం
- 21 నెలల్లో సీఎంఆర్ఎఫ్ ద్వారా రూ.1,241 కోట్ల సాయం
- ముఖ్యమంత్రికి టీటీడీ, దుర్గగుడి అర్చకుల ఆశీర్వచనం



అమరావతి (చైతన్య రథం): తెలుగు నూతన సంవత్సరం తొలి రోజున పేదల సంక్షేమానికి అధిక ప్రాధాన్యతనిస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తొలి సంతకం చేశారు. గురువారం ఉగాది పర్వదినాన ముఖ్యమంత్రి సహాయ నిధి దస్త్రంపై తొలి సంతకం చేశారు. 6,787 మందికి లబ్ధి కలిగేలా రూ.55.63 కోట్ల ఆర్థిక సాయం విడుదలకు సీఎం ఆమోదం తెలుపుతూ సంతకం చేశారు. ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేద కుటుంబాలకు ఈ సాయం ఎంతో ఉపశమనం కలిగించనుంది. ప్రభుత్వం ఏర్పడిన 21 నెలల కాలంలో ఫైనాన్సియల్ అసిస్టెన్స్, వైద్య సహాయం, ఎల్‌ఓసిల ద్వారా రాష్ట్రవ్యాప్తంగా మొత్తం రూ.1,241 కోట్లకుపైగా ప్రభుత్వం నేరుగా ఆర్థిక సాయం అందించింది. దీనిద్వారా 1,36,240 మంది పేదలకు లబ్ధి చేకూరింది. 2024లో 15,206మందికి రూ.184 కోట్లు, 2025లో 1,03,568 మందికి రూ.889 కోట్లు, 2026లో ఇప్పటి వరకు 17,466 మందికి రూ.169 కోట్లతో మొత్తం 1,36,240 మందికి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ప్రభుత్వం సాయం అందించింది. ఇప్పుడు తెలుగు సంవత్సరాదిన అదే ఒరవడిని కొనసాగిస్తూ... మరో 6,787 మందికి ప్రయోజనం చేకూర్చే రూ.55.63 కోట్లు విడుదల చేస్తూ దస్త్రంపై ముఖ్యమంత్రి సంతకం చేశారు. ఆర్థిక సవాళ్లు ఉన్నప్పటికీ, పేదల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని ముఖ్యమంత్రి చంద్రబాబు వారి వైద్యపరమైన అవసరాల నిమిత్తం నిధులకు లోటు లేకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. వైద్యం చేయించుకుని ఆర్థిక ఇబ్బందులు పడుతోన్న పేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధితో ఆర్థిక ఇబ్బందులు తొలుగుతున్నాయి. అంతముందు క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఉగాది సందర్భంగా టీటీడీ, దుర్గగుడి అర్చకులు ఆశీర్వచనం అందించారు. కార్యక్రమంలో టీటీడీ అడిషనల్ ఈవో వెంకయ్య చౌదరి, దుర్గగుడి ఛైర్మన్ బొర్రా రాధాకృష్ణ, ఈవో శీనా నాయక్ పాల్గొన్నారు.

### ఏబీఎన్ న్యూస్ ఛానల్ ఏపీ బ్యూరో

## పూర్ణ మృతిపట్ల సిఎం తీవ్ర విచారం



అమరావతి (చైతన్య రథం): చిన్న వయసులోనే "ఏబీఎన్ పూర్ణ" అనారోగ్యంతో దూరమవ్వడం కలిచివేస్తోందని సీఎం చంద్రబాబు నాయుడు విచారం వ్యక్తం చేశారు. ఏబీఎన్ ఆంధ్రజ్యోతి న్యూస్‌ఛానల్ ఏపీ బ్యూరో రిపోర్టర్ కేసంనేని పూర్ణచంద్రరావు మృతిపట్ల ముఖ్యమంత్రి చంద్రబాబు సంతాపం తెలిపారు. చిన్న వయసులోనే పూర్ణ అనారోగ్యంతో అందరికీ దూరమవ్వడం తనను కలిచివేస్తోందని వ్యాఖ్యానించారు. ఏబీఎన్ పూర్ణ పేరుతో అందరికీ సుపరిచితుడిగా, అందరికీ ఆత్మీయుడిగా ఉండే పూర్ణ మృతి విచారకమన్నారు. అనారోగ్యంతో కొద్దిరోజుల క్రితం ఆసుపత్రిలో చేరిన పూర్ణ కోలుకుంటారని తాను భావించానని, కానీ నేడు దూరమవ్వడం బాధాకరమన్నారు. ఏబీఎన్ ఛానల్ తరపున తెలుగుదేశం పార్టీ వార్తల కవరేజ్ విధులు నిర్వహించే పూర్ణ తనతో సన్నిహితంగా ఉండేవారని సీఎం గుర్తు చేసుకున్నారు. పార్టీ కార్యాలయంలో ఎప్పుడు కలిసినా ప్రజల సమస్యలు గురించి పూర్ణ నిర్మొహమాటంగా చెప్పేవారని అన్నారు. మంచిని మంచి, చెడును చెడు అని చెప్పే మనస్తత్వం ఉన్న ఆయన.. అందరితో కలివిడిగా ఉంటూ, ఎంతోమంది స్నేహితులను సంపాదించుకున్నారన్నారు. 54 ఏళ్ల వయసులోనే పూర్ణ అందరికీ దూరమవ్వడం తీవ్ర విషాదకరమని సీఎం చంద్రబాబు అన్నారు. పూర్ణ కుటుంబీకులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపిన ముఖ్యమంత్రి.. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.

### మంత్రి లోకేష్ సంతాపం

అత్యంత ఆత్మీయులు, ఏబీఎన్ ఆంధ్రజ్యోతి బ్యూరో రిపోర్టర్ కేసంనేని పూర్ణచంద్రరావు మృతి చాలా బాధాకరమని విద్య, ఐటీ మంత్రి నారా లోకేష్ అన్నారు. ఎక్కడ కనిపించినా చెరగని చిరునవ్వుతో పలకరించే పూర్ణ లేరంటే నమ్మడం కష్టంగా ఉందని విచారం వ్యక్తం చేశారు. పాత్రికేయ విలువల రూపం పూర్ణచంద్రరావు మృతిపట్ల ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. ఈ కష్ట సమయంలో కుటుంబ సభ్యులకు మనోధైర్యం ప్రసాదించాలని దేవుడిని ప్రార్థిస్తున్నానని మంత్రి లోకేష్ పేర్కొన్నారు.

### మంత్రి కొలుసు సంతాపం

జర్నలిస్టు అనే పదానికి పరిపూర్ణమైన అర్థం ఏబీఎన్ ఛానల్ ఏపీ బ్యూరో రిపోర్టర్ కేశంనేని పూర్ణచంద్రరావు అని మంత్రి కొలుసు పార్థసారథి గుర్తు చేసుకున్నారు. అనారోగ్య కారణంగా పూర్ణ ఆకస్మిక మరణం తీవ్రంగా కలచివేసిందని విచారణం వ్యక్తం చేశారు. వృత్తిపట్ల అంకితభావం, సమాజంపట్ల గౌరవం, బాధ్యత, సమస్యలపై అధ్యయనం చేసే విధానం చూస్తే జర్నలిజమంటే ఆయనకు ఎంత మక్కువో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదని అన్నారు. తెలుగుదేశంపార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా రిపోర్టింగ్ చేసే పూర్ణచంద్రరావు.... తాను పనిచేసే ఛానల్ పేరునే ఇంటిపేరుగా పిలిపించుకునేంతగా సమాజంలో కీర్తిప్రతిష్టలు గడించారన్నారు. ఆయన మృతికి సంతాపాన్ని, కుటుంబ సభ్యులకు, జర్నలిస్టు మిత్రులందరికీ ప్రగాఢ సానుభూతిని మంత్రి కొలుసు పార్థసారథి ప్రకటించారు.

# అకాల వానలపై అప్రమత్తం

- పూర్తిస్థాయిలో పంట నష్టాలను లెక్కించండి
- అధికారులకు సీఎం చంద్రబాబు సూచన
- 1,215 హెక్టార్లలో పంటలకు నష్టం వాటిల్లింది
- ఆరు జిల్లాల్లోని 16 మండలాలపై అధిక ప్రభావం
- దెబ్బతిన్న మరో 267 హెక్టార్లలోని ఉద్యాన పంటలు
- వ్యవసాయ శాఖపై సమీక్షలో సీఎంకు నివేదిక
- ప్రాథమిక అంచనాలు వెల్లడించిన అధికారులు



అమరావతి (చైతన్య రథం): రాష్ట్రంలో కురుస్తున్న అకాల వర్షాలు, వడగళ్ల వానలతో వ్యవసాయ పంటలకు జరిగిన నష్టంపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఇప్పటివరకు గాలివానలు, వర్షాలు, వడగళ్లత కారణంగా దెబ్బతిన్న పంట నష్టం వివరాలను సీఎం అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా కృష్ణా, నెల్లూరు, శ్రీ సత్యసాయి, ఎన్టీఆర్, అనంతపురం, పార్వతీపురం మన్యం జిల్లాలకు సంబంధించి 16 మండలాల్లోని 89 గ్రామాల్లో పంటలు వర్షాలతో దెబ్బతిన్నట్టు అధికారులు ప్రాథమిక అంచనాలను ముఖ్యమంత్రికి వివరించారు. 384 హెక్టార్లలో వరి, 630 హెక్టార్లలో మొక్కజొన్న, 200 హెక్టార్లలో మినుమువంటి పంటలకు నష్టం వాటిల్లినట్టు తెలిపారు. మొత్తం 1,215 హెక్టార్లలో సాధారణ పంటలు దెబ్బతినగా, 2,043మంది రైతులు నష్టపోయినట్టు చెప్పారు. అలాగే అనంతపురం, శ్రీసత్యసాయి, ఎన్టీఆర్ జిల్లాల్లోని ఉద్యాన పంటలపైనా అకాల వర్షాలు తీవ్ర ప్రభావం చూపాయని... మొత్తం 307మంది రైతులకు చెందిన 267 హెక్టార్లలోని అరటి, బొప్పాయి, మామిడి, ఆరెంజ్ తదితర పంటలకు నష్టం వాటిల్లినట్టు ముఖ్యమంత్రికి అధికారులు వివరించారు. అయితే పూర్తిస్థాయిలో పంట నష్టం వివరాలు సేకరించాలని సీఎం చంద్రబాబు సూచించారు. అలాగే వాతావరణ పరిస్థితులపై ఎప్పటికప్పుడు రైతులకు సమాచారం ఇస్తూ... అప్రమత్తం చేయాలన్నారు. తద్వారా పంట నష్టం తగ్గించగలిగేలా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు.



చైతన్యరథం

# మాట ఇచ్చాం... అమలు చేశాం!

### ఉగాది రోజునే జాబ్ క్యాలెండర్ విడుదల : టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు

- దీంతో యువతకు భరోసా...
- సంక్షేమం-అభివృద్ధి సమన్వయంతో 'బ్రాండ్ ఆంధ్ర'గా రాష్ట్రం అవతరణ

అమరావతి (చైతన్యరథం): మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన గురువారం నిర్వహించిన ఉగాది వేడుకల్లో పాల్గొన్న టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు రాష్ట్ర ప్రజలందరికీ శ్రీపరాభవ నామ సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు దూరదృష్టి, మంత్రి నారా లోకేష్ నిరంతర కృషి, పట్టుదలతో కూటమి ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీనీ అమలు చేస్తూ ప్రజల్లో విశ్వాసాన్ని మరింత బలపరుస్తోందన్నారు.

యువత భవిష్యత్తుకు బాటలు వేసే దిశగా మంత్రి నారా లోకేష్ విడుదల చేసిన జాబ్ క్యాలెండర్ చారిత్రాత్మక నిర్ణయమని పల్లా అన్నారు. 10,060 పోస్టులతో ప్రారంభమైన ఈ నియామక ప్రక్రియ ద్వారా గ్రూప్-1, గ్రూప్-2, పోలీస్, ఉన్నత విద్య, పాఠశాల విద్య, ఏఈఈ తదితర విభాగాల్లో భారీ నియామకాలు చేపడుతున్నామని తెలిపారు. యువతకు ఉపాధి కల్పించడంలో లోకేష్ కృషి ఆదర్శప్రాయమని కొనియాడారు.

**6.28 లక్షల ఉద్యోగాలు... ఉపాధి సృష్టిలో కూటమి ప్రభుత్వం దూసుకుపోతోంది**

'జాబ్ క్యాలెండర్‌కు ముందే కూటమి ప్రభుత్వం మొత్తం 6,28,347 ఉద్యోగాలు కల్పించింది. ప్రభుత్వ ఉద్యోగాలు 30,607, ఎంఎస్ఎంఈ రంగంలో 2,48,906, జాబ్‌మేళాలు, స్కిల్ డెవలప్‌మెంట్ ద్వారా 1,46,627, పరిశ్రమల్లో 95,174, ఫుడ్ ప్రాసెసింగ్‌లో 64,035, ఐటీ, ఎలక్ట్రానిక్స్‌లో 13,866, పర్యాటక రంగంలో 5,028 ఉద్యోగాలు సృష్టించడం కూటమి ప్రభుత్వ నిబద్ధతకు నిదర్శనం' అన్నారు.

**'తల్లికి వందనం' నుంచి 'స్త్రీ శక్తి', 'దివ్యాంగ శక్తి' వరకు... సంక్షేమంలో సువర్ణ అధ్యాయం**

చంద్రబాబు నాయకత్వంలో సంక్షేమానికి కొత్త నిర్వచనం తీసుకువచ్చామని పల్లా పేర్కొన్నారు. 'తల్లికి వందనం' ద్వారా




రూ.10,090 కోట్లను 67 లక్షలకు పైగా తల్లుల ఖాతాల్లో జమ చేసి కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించామని తెలిపారు. 'స్త్రీ శక్తి' ద్వారా 43 కోట్లకు పైగా ఉచిత బస్సు ప్రయాణాలు కల్పించి రూ.1,532 కోట్లు ఖర్చు చేశామని చెప్పారు. 'దివ్యాంగ శక్తి' కింద దివ్యాంగులకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించి, వారి జీవనంలో గౌరవం, స్వావలంబన పెంపొందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమన్నారు. 'దీపం-2' ద్వారా 3.64 కోట్ల ఉచిత గ్యాస్ సిలిండర్లు పంపిణీ చేసి రూ.2,891 కోట్లు వ్యయం చేశామని తెలిపారు.

'అన్నదాత సుఖీభవ' ద్వారా 46 లక్షల రైతులకు రూ.6,310 కోట్లు, పింఛన్ల రూపంలో 63లక్షల మందికి రూ.58,654 కోట్లు అందించామని చెప్పారు. మత్స్యకారులకు రూ.250 కోట్లు, ఆటో డ్రైవర్లకు రూ.436 కోట్లు అందించడం ద్వారా ప్రతి వర్గానికీ అండగా నిలిచామని తెలిపారు. అన్న క్యాంటీన్ల ద్వారా కోట్లాది భోజనాలు అందించామని చెప్పారు. ఇమామ్‌లు, మౌజన్లు, పాస్టర్లు, అర్చకులకు గౌరవ వేతనాలు పెంచి అన్ని మతాల పట్ల సమాన గౌరవాన్ని చాటామన్నారు.

**మైనార్టీలకు అండగా కూటమి ప్రభుత్వం**

ఇమామ్, మౌజన్‌లకు రూ.180 కోట్ల ప్రకటన, రూ.45 కోట్లు విడుదల, బడ్జెట్‌లో రూ.6,090 కోట్ల కేటాయింపుతో మైనార్టీల సంక్షేమానికి ప్రాధాన్యం ఇచ్చిన ప్రభుత్వం కూటమిదేనని పల్లా స్పష్టం చేశారు.

**మౌలిక వసతుల్లో విప్లవాత్మక మార్పులు**

రాష్ట్రవ్యాప్తంగా రూ.వెయ్యి కోట్లతో రోడ్ల మరమ్మతులు, రూ.3వేల కోట్లతో కొత్త రహదారులు, గ్రామాల్లో 4వేల కిలోమీటర్ల రోడ్ల నిర్మాణం చేపట్టామని తెలిపారు. ప్రతి ఇంటికి తాగునీరు అందించే ప్రాజెక్టులు, పట్టణాల్లో మౌలిక వసతుల అభివృద్ధి వేగంగా కొనసాగుతున్నాయని చెప్పారు.

**విద్య, వైద్యం, డిజిటల్ పాలనలో నూతన దిశ**

విద్యా రంగంలో సంస్కరణలు, టీచర్ల నియామకాలు, ఫీజు రీయింబర్స్‌మెంట్, ఆరోగ్య రంగంలో యూనివర్సల్ హెల్త్ పాలసీ ద్వారా ప్రతి కుటుంబానికీ ఆరోగ్య భద్రత కల్పిస్తున్నామని తెలిపారు. డిజిటల్ గవర్నెన్స్ ద్వారా 900కు పైగా సేవలను ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చామని చెప్పారు.

**పెట్టుబడుల వరద... 'బ్రాండ్ ఆంధ్ర' దిశగా**

చంద్రబాబు విజన్, లోకేష్ గ్లోబల్ అవుట్‌రీచ్ వల్ల రాష్ట్రానికి భారీ పెట్టుబడులు వస్తున్నాయన్నారు. విశాఖలో గూగుల్ ఏఐ హబ్, రిలయన్స్ డేటా సెంటర్, టీసీఎస్, కాగ్నిజెంట్ వంటి ప్రపంచ దిగ్గజ సంస్థలు పెట్టుబడులు పెడుతున్నాయని తెలిపారు. కేవలం 20 నెలల్లోనే రూ.20లక్షల కోట్ల పెట్టుబడులు, 25 లక్షలకు పైగా ఉద్యోగావకాశాలు సృష్టించడం చరిత్రాత్మకమన్నారు.

**వ్యవసాయం, నీటిపారుదలలో ప్రగతి**

సాగునీటి ప్రాజెక్టులకు రూ.23,793 కోట్లు ఖర్చు చేసి, పోలవరం వంటి ప్రాజెక్టులను వేగంగా పూర్తి దిశగా తీసుకెళ్తున్నామని తెలిపారు. రైతులకు మార్కెట్ సపోర్ట్, నీటి వనరుల పెంపు ద్వారా వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేస్తున్నామని చెప్పారు.

కేవలం 22 నెలల్లోనే సూపర్ సిక్స్ హామీల్లో 95% అమలు చేసి, రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న నాయకత్వం చంద్రబాబుదేనని పల్లా స్పష్టం చేశారు. లోకేష్ కృషితో యువతకు ఉపాధి, రాష్ట్రానికి పెట్టుబడులు, ప్రజలకు సంక్షేమం ఈ మూడు రంగాల్లో కూటమి ప్రభుత్వం అపూర్వ విజయాలు సాధించిందన్నారు.

ఇక నుంచి కూడా ఇదే వేగంతో సంక్షేమం-అభివృద్ధి కార్యక్రమాలను మరింత విస్తరించి ప్రతి కుటుంబానికీ మేలు చేసేలా కృషి చేస్తామని, ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టే పాలన కొనసాగుతుందని పల్లా శ్రీనివాసరావు హామీ ఇచ్చారు.

## "తెలుగుకు వెలుగు తెస్తున్న నేత" చంద్రబాబు

- మంచి ప్రభుత్వానికి ప్రాభవ నామ సంవత్సరం
- దుష్టులకు "పరాభవ" నామ సంవత్సరం
- తెలుగు కళా వైభవాన్ని పునరుద్ధరిస్తాం
- కవులు, కళాకారులకు సమున్నత గౌరవం
- ఉగాది వేడుకల్లో మంత్రి కందుల దుర్గేష్



విజయవాడ(చైతన్యరథం): కూటమి ప్రభుత్వం తెలుగు కళా వైభవాన్ని పునరుద్ధరిస్తోందని పర్యాటక మంత్రి కందుల దుర్గేష్ పేర్కొన్నారు. విజయవాడ తుమ్మలపల్లి క్షేత్రయ్య కళాక్షేత్రంలో శ్రీ పరాభవ నామ సంవత్సర ఉగాది వేడుకలు గురువారం అత్యంత వైభవంగా జరిగాయి. ముఖ్యమంత్రి చంద్రబాబు జ్యోతి ప్రజ్వలన చేసి ఈ ఉత్సవాలను ప్రారంభించారు. పర్యాటక మంత్రి కందుల దుర్గేష్, మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, స్థానిక ప్రజాప్రతి నిధులు పాల్గొన్నారు. మంత్రి మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్ర బాబును "తెలుగుకు వెలుగు తెస్తున్న నేత"గా అభివర్ణించారు. 2019-2024 గత ప్రభుత్వ హయాంలో నిర్లక్ష్యానికి గురైన తెలుగు కళ, సాంస్కృతిక వైభవాన్ని పునరుద్ధరించేందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. గతంలో నిలిపివేసిన కందుకూరి పురస్కారాలు, ఉగాది పురస్కారాలను సీఎం ఆదేశాల మేరకు తిరిగి నిర్వహిస్తున్నామని తెలిపారు. నిరుద్యోగుల కోసం 10 వేల ఉద్యోగాలతో జాబ్ క్యాలెండర్ విడుదల చేయడం, దివ్యాంగులకు దివ్యాంగ శక్తి ద్వారా ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించడం ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమని అన్నారు. "పరాభవ" నామ సంవత్సరం అంటే అన్యాయం, అక్రమాలు, తప్పులు చేసే వారికి పరాభవం.. మంచి, న్యాయం చేసే కూటమి ప్రభుత్వానికి ఇది "ప్రాభవ" (విజయ) సంవత్సరమని వ్యాఖ్యానించారు. అనంతరం సహచరులతో కలిసి ఉగాది పచ్చడిని స్వీకరించారు. ప్రముఖ సిద్ధాంతి మాడుగుల నాగఫణి శర్మ పంచాంగ శ్రవణాన్ని ఆసక్తిగా ఆలకించారు. వివిధ రంగాల్లో ప్రతిభ కనబరిచిన కళాకారులను, రచయితలను ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్ర మంలో భాగంగా సంస్కృతి, సాహిత్యం, సంగీతం, నృత్యం, సామాజిక సేవ, జర్నలిజం, పెయింటింగ్, కళలు తదితర విభా గాల్లో కమిటీ ఎంపిక చేసిన 161 మందికి ఉగాది, కళారత్న (హంస) పురస్కారాలు ప్రదానం చేశారు.

## జాబ్ క్యాలెండర్ ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనం

**- రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్**



అమరావతి (చైతన్యరథం): యువతకు ఉగాది కానుకగా కూటమి ప్రభుత్వం జాబ్ క్యాలెండర్‌ను విడుదల చేసింది. దీనిపై మంత్రి అనగాని సత్యప్రసాద్ స్పందించారు. ఉగాది పర్వదినాన రాష్ట్ర యువతకు మంత్రి నారా లోకేశ్ తీపి కబురు అందించారని తెలిపారు. జాబ్ క్యాలెండర్ విడుదల కూటమి ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమని పేర్కొన్నారు. గత 22 నెలల్లో ఆరున్నర లక్షల ఉద్యో గాలను కూటమి ప్రభుత్వం కల్పించిందన్నారు. తాజా జాబ్ క్యాలెండర్ ద్వారా ప్రభుత్వం.. విద్య, పోలీస్ శాఖలకు అధిక ప్రాధాన్యం ఇచ్చిందని తెలిపారు. ప్రాథమిక విద్యతో పాటు ఉన్నత విద్యలో ప్రమాణాలు పెంచేందుకు మంత్రి లోకేశ్ చేస్తున్న కృషికి ఇది నిదర్శనమని తెలిపారు. గతంలో జగన్‌రెడ్డి ప్రభుత్వం ఏటా జాబ్ క్యాలెండర్ ఇస్తామని హామీ ఇచ్చి యువతను మోసం చేసింది దని విమర్శలు గుప్పించారు. కొత్త పరిశ్రమలు తీసుకురాకపోగా, కమీషన్ల కోసం ఉన్న వాటిని వెళ్లగొట్టి ఉపాధి అవకాశాలు లేకుండా చేశారని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు పెట్టుబడులు ఆకర్షించడంతో పాటు 25 లక్షల ఉద్యోగాల సాధనకు కృషి చేస్తోందని పేర్కొన్నారు.



## దైవానుగ్రహంతో రాష్ట్రం సుభిక్షంగా ఉండాలి

- ఉగాది కానుకగా జాబ్ క్యాలెండర్, దివ్యాంగ శక్తి
- మంత్రి డోలా బాలవీరాంజనేయస్వామి
- ఒంగోలులో వేడుకల్లో పాల్గొన్న మంత్రి స్వామి

ఒంగోలు(చైతన్యరథం): దైవానుగ్రహంతో రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి ఆకాంక్షించారు. శ్రీ పరాభవ నామ సంవ త్సర ఉగాది వేడుకలు గురువారం ఒంగోలు రైస్ మిల్లర్స్ అసోసియేషన్ హాలులో ప్రభుత్వ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. మంత్రితో పాటు జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు దంపతులు, ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి, సంతనూతలపాడు శాసన సభ్యులు బి.ఎన్.విజయ్‌కుమార్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్‌పర్సన్ ముప్పవరపు సుచిత్ర, ఇతర ప్రముఖులు ఈ వేడుకల్లో పాల్గొన్నారు. వేద పండితుడు దక్షిణామూర్తి ఈ సంవత్సర పంచాంగాన్ని వివరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఉమ్మడి ప్రకాశం జిల్లాలో కీలకమైన వెలిగొండ ప్రాజెక్టు, రామాయపట్నం పోర్టు, సంగమేశ్వరం, కొరిసపాడు, ఇతర ప్రాజెక్టులు, అభివృద్ధి పనులు త్వరలోనే ప్రజలకు అందుబాటులోకి తెచ్చేలా దైవాశీసులతో ముందుకు వెళుతున్నట్లు చెప్పారు. అన్ని రంగాలలోనూ జిల్లా ప్రకాశించాలని అభిలాషించారు. ఉగాది కానుకగా నిరుద్యోగ యువతకు జాబ్ క్యాలెండర్, దివ్యాంగులకు దివ్యాంగ శక్తి ఇచ్చా మన్నారు. కూటమి పాలన సుదీర్ఘకాలం కొనసాగాలని ఆకాంక్షించారు.

## యువత ఆకాంక్షలను నెరవేరుస్తున్నాం

**- ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్**



అమరావతి (చైతన్యరథం): ఉగాది పర్వదినాన రాష్ట్ర యువతకు తమ కూటమి ప్రభుత్వం తీయటి కబురు చెప్పిందని ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ వ్యాఖ్యానించారు. 10,060 ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీకి జాబ్ క్యాలెండర్ విడుదల చేశామని తెలిపారు. ఈ మేరకు సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా ట్వీట్ పెట్టారు. నిర్దేశిత సమయంలో ఈ ఉద్యోగాలు భర్తీ చేస్తామని స్పష్టం చేశారు. సీఎం చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం యువత ఆకాంక్షలను నెరవేరుస్తోందని అన్నారు. తమ ప్రభు త్వం అధికారంలోకి వచ్చిన 20 నెలల్లో 30,607 ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేశామని చెప్పుకొచ్చారు. ఉపాధ్యాయ, కానిస్టే బుల్ పోస్టులకు ఎంపికైన వారికి నియామకపత్రాలు అందించి నప్పుడు యువత కళ్లలో ఆనందం చూశామని అన్నారు. ఈ ఏడాది ఇచ్చే నోటిఫికేషన్ల ద్వారా 10,060 ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేస్తామని స్పష్టం చేశారు. గ్రూప్ 1, గ్రూప్ 2, ఇంజనీరింగ్, టీచింగ్, యూనిఫాం సర్వీసెస్ పోస్టులను భర్తీ చేయనున్నామని తెలిపారు. ఇక ఉద్యోగార్థులు ప్రిపరేషన్‌లో నిమగ్నం కావాలని సూచించారు.

## ఏపీలో మరో మూడురోజులు వర్షాలు



విశాఖపట్నం(చైతన్యరథం): ఉపరితల ఆవర్తనం. ద్రోణి ప్రభావంతో రాబోయే మూడురోజులు ఏపీలోని వివిధ ప్రాంతాల్లో పిడుగులతో కూడిన వర్షాలు కురిసే అవకాశముందని అమరావతి వాతావరణ కేంద్రం పేర్కొంది. గంటకు గరిష్ఠంగా 50 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీయొచ్చని తెలిపింది. శుక్రవారం రాష్ట్రవ్యాప్తంగా తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురవొచ్చని విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ తెలిపారు. శనివారం శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, పోలవరం, విశాఖపట్నం, అనకాపల్లి, కాకినాడ, గుంటూరు, బాపట్ల, పల్నాడు, మార్కాపురం, ప్రకాశం జిల్లాల్లో అక్కడక్కడా తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురవొచ్చన్నారు. ఈ నేపథ్యంలో రైతులు అప్రమత్తంగా ఉండి తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఉరుములతో కూడిన వర్షాలు పడే సమయంలో చెట్ల కింద, పొలాల్లో ఉండరాదన్నారు.

## కేజీహెచ్ అభివృద్ధికి చేయూత

**- సమకూరుతున్న సీఎస్ఆర్ నిధులు**
**- కీలక విభాగాల్లో మౌలికవసతుల కల్పన**
**- ఆసుపత్రిలో అత్యాధునిక పరికరాలు ఏర్పాటు**
**- రోగులకు మెరుగైన వైద్య సేవలే ధ్యేయం**

విశాఖపట్నం(చైతన్యరథం): ఉత్తరాంధ్రుల పెద్దాస్పత్రి కేజీహెచ్ అభివృద్ధికి, మౌలిక సదుపాయాల కల్పనకు కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబులిటీ (సీఎస్ఆర్) కింద నిధులు అందించేందుకు అనేక సంస్థలు ముందుకువస్తున్నాయి. ఆస్పత్రి అధికారుల విజ్ఞప్తి మేరకు కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ ప్రత్యేక చొరవ తీసుకోవడంతో ఇబ్బడిముబ్బడిగా నిధులు సమకూరుతున్నాయి. ఈ నిధులను ఆస్పత్రిలో వివిధ విభాగాల ఆధునికీకరణ, మౌలిక వసతుల కల్పన, ఆధునిక పరికరాల ఏర్పాటుకు వినియోగిస్తున్నారు. కేజీహెచ్ అభివృద్ధికి ఒక్క ఏడాదిలో సుమారు రూ.15 కోట్లు సీఎస్ఆర్ నిధులు అందాయి. ఇందులో ఎన్టీపీసీ రూ.2 కోట్లు అందించగా, ఈ మొత్తంతో నెఫ్రాలజీ విభాగానికి అవసరమైన పది డయాలసిస్ యంత్రాలు, ఇతర పరికరాలను కొనుగోలు చేశారు. గ్యాస్ట్రో ఎంటరాలజీ విభాగానికి రూ.50 లక్షలతో ల్యాప్రో స్కోపిక్ మెషీన్లను కూడా ఈ సంస్థ అందించింది. హెచ్‌పీసీఎల్ సంస్థ రూ.1.2 కోట్ల నిధులివ్వగా ప్లాస్టిక్ సర్జరీ విభాగంలో బర్న్స్ వార్డును ఆధునికీకరించారు. రూ.50 లక్షలను అభివృద్ధికి కేటా యించగా, రూ.70 లక్షలను అత్యాధునిక పరికరాల కొనుగోలుకు వినియోగిం చనున్నారు. విశాఖ పోర్టు ట్రస్ట్ సంస్థ రూ.కోటి అందించగా క్యాజువాల్టీ, ఫిజియోథెరపీ విభాగం, ఫార్మసీ కౌంటర్లను ఆధునికీకరిస్తున్నారు. దివీస్ సంస్థ సమకూర్చిన రూ.1.28 కోట్లతో ఎనిమిదిచోట్ల ఆర్వో ప్లాంట్లను ఏర్పాటు చేశారు.

# జాబ్ క్యాలెండర్ నిరుద్యోగులకు భరోసా

- **జగన్ అరాచక పాలనలో యువత నాశనం**
- **వైసీపీ ఐదేళ్ల పాలనలో 4100 మంది ఆత్మహత్యలు**
- **చంద్రబాబుతోనే యువత, విద్యార్థులకు భవిష్యత్తు**
- **జాబ్ కేలండర్ రిలీజ్‌పై మంత్రి కొండపల్లి శ్రీనివాస్ హర్షం**



అమరావతి(చైతన్యరథం): జాబ్ క్యాలెండర్ నిరుద్యోగులకు ఒక భరోసా అని ఎంఎస్ఎంఈ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ తెలిపారు. గురువారం పరాభవ నామ ఉగాది పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం జాబ్ క్యాలెండర్ ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ప్రభుత్వం వచ్చే నాలుగేళ్లలో 20 లక్షల ఉద్యోగాల కల్పించడమే లక్ష్యంగా పెట్టు కుందని.. ఇప్పటికే 20 నెలల్లో 6,28,347 ఉద్యోగాలు యువత కు కల్పించామన్నారు. ఇందులో డీఎస్సీలో 30,607 - ఎంఎస్ఎంఈల నుంచి 2,48,906, జాబ్ ఫెయిర్, స్కిల్ డవలప్‌మెంట్ ద్వారా 1,46,627, పరిశ్రమల రంగంలో 95,174, ఫుడ్ ప్రాసెసింగ్‌లో 64,035, ఐటీ & ఎలక్ట్రానిక్స్‌లో 13,866, పర్యాటక రంగంలో 5208 ఉద్యోగాల కల్పన జరిగిందన్నారు. అలాగే మరో రూ.23 లక్షల కోట్ల పెట్టుబడితో 25 లక్షల ఉద్యోగాలు కల్పనకు ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని మంత్రి తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వంలో ఏటా 2.30 లక్షల ఉద్యోగాలతో జాబ్ క్యాలెండర్ అన్న జగన్ అధికారంలోకి వచ్చాక నిరుద్యోగులను నిలువునా మోసం చేశారని విమర్శించా రు. జగన్ పాలనలో కమీషన్ల కోసం ఉన్న కంపెనీలకు రాష్ట్రం నుంచి తరిమేసి 34 లక్షల మంది యువత భవిష్యత్తు నాశనం చేశారని మండిపడ్డారు. జగన్ పాలనలో కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన పీరియాడిక్ లేబర్ ఫోర్స్ సర్వే నివేదిక ప్రకారం గ్రాడ్యుయేట్లలో 24 శాతం నిరుద్యోగంతో దేశంలోనే ఆంధ్రప్రదేశ్ ప్రథమస్థానంలో ఉందని.. ఎన్సీఆర్బీ నివేదిక ప్రకారం నాడు రాష్ట్రంలో ఉపాధి లేక 4100 మంది నిరుద్యోగులు ఆత్మహత్యలకు పాల్పడ్డారని.. ఇంతకంటే దారుణమైన పాలన ఉంటుందా? అని దుయ్యబట్టారు. చంద్రబాబు పాలనలో విద్యార్థి, యువతకు అన్ని విధాలా అండగా ఉంటే... జగన్ రెడ్డి మాత్రం తన అవినీతి, అరాచక పాలనతో యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేకుండా చేసి భవిష్యత్‌ను నాశనం చేశారని విమర్శించారు.

# పాలకొల్లులో నైన్త్ విద్యార్థులకు సైకిళ్లు

- **ధర్మారావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో కార్యక్రమం**
- **పాల్గొన్న మంత్రి నిమ్మల రామానాయుడు**



పాలకొల్లు (చైతన్యరథం): జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు పాలకొల్లులో 9వ తరగతి విద్యార్థులకు ఉచితంగా 300కు పైగా సైకిళ్లు పంపిణీ చేశారు. ధర్మారావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో యూనియన్ బ్యాంకు సీఎస్ఆర్ నిధులతో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యూనియన్ బ్యాంకు సీఎస్ఆర్ నిధులతో సామాజిక బాధ్యతగా పనిచేయడం అభినందనీయం. చంద్రబాబు పీ4 పిలుపును అందుకుని పలు సంస్థల సీఎస్ఆర్ నిధుల ద్వారా అభివృద్ధి పనులు, సేవా కార్యక్రమాలు జరిపేందుకు ముందుకు వస్తున్నాయి. విద్యా వ్యవస్థలో చంద్రబాబు ఆదేశాలతో మంత్రి లోకేష్ అనేక నూతన సంస్కరణలు తీసుకొచ్చారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే మెగా డీఎస్సీ ద్వారా 16 వేల ఉపాధ్యాయులను నియమించారు. కుటుంబంలో చదువుకునే పిల్లల ఆర్థిక భారం పడకూడదనే ఉద్దేశంతోనే తల్లికి వందనం కింద 15 వేలు చొప్పున తల్లులు ఖాతాలో వేస్తున్నాం. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యా బోధనతో పాటు పాఠ్య పుస్తకాలు, దుస్తులు, బ్యాగులు ఉచితంగా అందజేయడం జరిగింది. ఒక క్లాసు ఒక టీచరు విధానం విద్యార్థులకు చాలా ప్రయోజనం కలుగుతుంది. ఉగాది కానుకగా యువతకు 10,069 పోస్టులతో జాబ్ క్యాలెండర్ విడుదల చేశారని వివరించారు.

# ఉచిత ప్రయాణంపై దివ్యాంగుల సంబరాలు

**- సీఎం చంద్రబాబుకు కృతజ్ఞతలు**
**- కేక్ తినిపించిన మంత్రి డోలా**



కొండపి(చైతన్యరథం): ఉచిత ప్రయాణంపై దివ్యాంగుల సంబరాలు చేసుకుంటున్నారు. ప్రకాశం జిల్లా టంగుటూరు మండలం తూర్పునాయుడుపాలెం క్యాంపు కార్యాలయంలో విభిన్న ప్రతిభావంతుల వయోవృద్ధుల సంక్షేమ శాఖ మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామిని దివ్యాంగులు కలిశారు. సీఎం చంద్రబాబు, మంత్రి స్వామికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి మంత్రి దివ్యాంగులకు తినిపించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ దివ్యాంగులకు ఉగాది కానుకగా 'దివ్యాంగ శక్తి' పథకం అమలకు శ్రీకారం చుట్టిన సీఎం చంద్రబాబుకి ధన్యవా దాలు. దివ్యాంగ శక్తి పథకం ద్వారా 12.76 లక్షల మంది దివ్యాంగులు, సహాయకులకు లబ్ధి కలుగుతుంది. దివ్యాంగుల అభివృద్ధి, సంక్షేమానికి కూటమి కట్టుబడి ఉంది. దివ్యాంగులకు దేశంలో ఎక్కడా లేని విధంగా రూ.6 వేలు, మంచానికే పరిమిత మైన వాళ్లకు రూ.15 వేలు పింఛన్ ఇస్తున్నాం. దివ్యాంగుల బ్యాక్‌లాగ్ పోస్టులు భర్తీ చేస్తున్నాం. దివ్యాంగు ల కోసం విశాఖలో రూ.200 కోట్ల అత్యాధునిక పారా స్పోర్ట్స్ కాంప్లెక్స్ నిర్మిస్తున్నాం. ఇది దక్షిణ భారతదేశంలోనే మొదటి క్రీడా కేంద్రం. దివ్యాంగ విద్యార్థులకు ల్యాప్‌టాప్‌లు, అందజేస్తున్నాం. దివ్యాంగులకు త్రీ వీలర్ మోటారుసైకిళ్ల పంపిణీకి చర్యలు చేపట్టాం. దివ్యాంగులకు రుణ రాయితీ పథకాన్ని పునరుద్ధరిస్తాం. దివ్యాంగుల జీవితాల్లో వెలుగులు నింపేందుకు సీఎం చంద్రబాబు ఇంద్రధనస్సు కార్యక్ర మం తీసుకొచ్చారు. వైసీపీ హయాంలో దివ్యాంగులకు ఒక్క మేలు చేయలేదు, ఒక్క రూపాయి సాయం చేయలేదని తెలిపారు

# జగన్‌రెడ్డి యువతను రోడ్డున పడేశారు

- **ఉద్యోగాలు కల్పించకపోగా పరిశ్రమల్ని తరిమేశారు**
- **నేడు జాబ్ క్యాలెండర్‌తో పోస్టులు భర్తీ చేస్తున్నాం**
- **బ్యాక్‌లాగ్ ఖాళీలను త్వరలో భర్తీ చేస్తాం**
- **మంత్రి డోలా బాలవీరాంజనేయస్వామి**

అమరావతి(చైతన్యరథం): యువతకు ఇచ్చిన మాట ప్రకారం ఉగాది కానుకగా 10,060 పోస్టులతో జాబ్ క్యాలెండర్ ఇచ్చాం. ఇది ముఖ్యమంత్రి చంద్రబాబు, కూటమి ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమని సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డోలా బాల వీరాంజనే యస్వామి పేర్కొన్నారు. అధికారంలోకి వచ్చిన ఏడాది లోనే 16,347 టీచర్ పోస్టులతో పాటు ఎస్సై, కానిస్టేబుల్ ఉద్యోగాలు భర్తీ చేశాం. స్వర్ణ గ్రామం, స్వర్ణ వార్డు కార్యాలయాల ద్వారా స్థానిక యువత స్కిల్‌ని గుర్తించి వర్క్ ఫ్రమ్ హోమ్ అవకాశాలు కల్పిస్తున్నాం. దివ్యాంగుల బ్యాక్‌లాగ్ పోస్టులు భర్తీ చేస్తున్నాం.. త్వరలో ఎస్సీ, ఎస్టీ బ్యాక్‌లాగ్ పోస్టులు భర్తీ చేస్తాం. రాష్ట్రం ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్నా చెప్పిన హామీలన్నీ అమలు చేస్తు న్నాం. ఇది సీఎం చంద్రబాబు చిత్తశుద్ధికి నిదర్శనం. వైసీపీ పాలన లో ఉద్యోగాలు కల్పించకపోగా కమీషన్ల కోసం ఉన్న పరిశ్రమలు తరిమేసి యువతను రోడ్డున పడేశారని ధ్వజమెత్తారు.

# అమరావతి సాకారం.. స్వర్ణాంధ్ర లక్ష్యం

**- రాష్ట్రానికి చంద్రబాబు నాయకత్వమే శ్రీరామరక్ష: టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు**

**- పార్టీ కేంద్ర కార్యాలయంలో వైభవంగా ఉగాది సంబరాలు**

మంగళగిరి (చైతన్యరథం): తెలుగువారి నూతన సంవత్సరం 'పరాభవ' ఉగాది పర్వదినాన్ని మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో గురువారం ఉదయం అత్యంత వైభవంగా నిర్వహించారు. సంప్రదాయబద్ధంగా జరిగిన వేడుకలో పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఒకరికొకరు ఉగాది శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన పంచాంగ శ్రవణం ఆకట్టుకుంది. టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, మాజీ ఎమ్మెల్సీ, టీడీపీ కేంద్ర కార్యాలయ కార్యదర్శి పరుచూరి అశోక్‌బాబు, టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య, ఏపీ బ్రాహ్మణ కార్పొరేషన్ బుచ్చి రాంప్రసాద్, ఏపీ బయోడైవర్సిటీ బోర్డు చైర్మన్ నీలాయపాలెం విజయకుమార్, ఏపీ కమ్మ కార్పొరేషన్ చైర్మన్ నాదెండ్ల బ్రహ్మం చౌదరి, ఏపీఈడబ్ల్యూఐడీసీ చైర్మన్ ఎస్.రాజశేఖర్, ఏపీ గ్రంథాలయ పరిషత్ చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు, ఏపీ బిల్డింగ్, కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ అడ్వైజరీ కమిటీ చైర్మన్ గొట్టుముక్కల రఘురామకృష్ణంరాజు, శ్రీశైలం ఆలయ కమిటీ సభ్యుడు ఏవీ రమణ, టీడీపీ జాతీయ అధికార ప్రతినిధి, నాలెడ్జ్ సెంటర్ చైర్మన్ గురజాల మాల్యాద్రి, మీడియా కో-ఆర్డినేటర్ దారపనేని నరేంద్రబాబు, నేతలు పరుచూరి కృష్ణ, శనక్కాయల రాజకుమారి, గంటా గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.




**అమరావతి నిర్మాణం రాష్ట్ర అభివృద్ధికి వెన్నెముక**

ఈ సందర్భంగా టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య మాట్లాడుతూ.. 'గత పాలకుల నీడ నుంచి రాష్ట్రం బయటపడింది. ఇకపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో ఎక్కడా కల్తీ లేని, పారదర్శకమైన పాలన ప్రజలకు అందుతుంది. ఒకనాడు దేవతల రాజధానిగా విరాజిల్లిన అమరావతి మళ్లీ మన కళ్లముందే అద్భుతమైన రాజధానిగా సాకారం కాబోతోంది. అమరావతి నిర్మాణం రాష్ట్ర అభివృద్ధికి వెన్నెముక. ఇందుకు నాందిగా అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహావిష్కరణ జరగడం శుభపరిణామం. ఇది తెలుగువారి ఆత్మగౌరవానికి ప్రతీక. పంచాంగ శ్రవణంలో సిద్ధాంతి చెప్పిన విషయాలు వాస్తవానికి అత్యంత దగ్గరగా ఉన్నాయి. భవిష్యత్తులోనూ చంద్రబాబు నాయకత్వమే రాష్ట్రానికి శ్రీరామరక్ష... ఇదే ప్రభుత్వం మళ్లీ మళ్లీ అధికారంలోకి వస్తుందని సిద్ధాంతి నిగూఢంగా చెప్పారు. రాష్ట్రంలో చంద్రబాబు నాయకత్వం ఎంత పటిష్టంగా ఉందంటే.. భవిష్యత్తులో ప్రత్యర్థులకు ఇక్కడ స్థానమే ఉండదన్నట్లు. ప్రజల మద్దతు కూడా అదే దిశగా ఉంది' అన్నారు.

**'స్వర్ణాంధ్ర'దిశగా అడుగులు వేయాలి**

టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు రాష్ట్ర ప్రజలందరికీ పరాభవ నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. సిద్ధాంతి మాచిరాజు వేణుస్వామి చెప్పిన పంచాంగ శ్రవణం విన్నాక రాష్ట్ర భవిష్యత్తుపై మరింత నమ్మకం కలిగిందన్నారు. ఆయన చెప్పినట్లుగానే ఈ ఏడాది రాష్ట్రం అన్ని విధాలా బాగుంటుందని, సిరిసంపదలతో వర్ధిల్లుతుందని నమ్ముతున్నానన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు వారందరికీ ఈ ఉగాది శుభాలను చేకూర్చాలని ఆకాంక్షించారు. 'చంద్రబాబు పాలనలో ప్రజలంతా సంతోషంగా ఉండాలి. మనమంతా కలిసి 'స్వర్ణాంధ్రప్రదేశ్' లక్ష్యాలను చేరుకునేలా అడుగులు వేయాలి. భగవంతుడి ఆశీస్సులు మన రాష్ట్రంపై ఎప్పుడూ ఉండాలి' అని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానన్నారు. 'మన యువ నేత, భవిష్యత్తు నాయకుడు నారా లోకేష్ అత్యంత కీలకమైన విద్యా శాఖ తీసుకున్నారు. భవిష్యత్తు తరాల తలరాతను మార్చే ఈ శాఖను నిర్వహించడం సవాలుతో కూడుకున్నదైనా ఆయన ఎంతో సమర్ధవంతంగా ముందుకు తీసుకెళ్తున్నారు. లోకేష్ ఆశించిన విధంగా విద్యా వ్యవస్థ అభివృద్ధి చెందాలి. ఆయన నాయకత్వంలో మనమంతా ముందుకు సాగాలి. సీఎం చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రం మరింత అభివృద్ధి పథంలో పయనించాలి' అని కోరారు.

**కొత్త ఏడాది అందరి జీవితాల్లో వెలుగులు నింపాలి**

బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ బుచ్చిరాంప్రసాద్ మాట్లాడుతూ... 'ఈ ఉగాది వేడుకలకు విచ్చేసిన సిద్ధాంతి మాచిరాజు వేణుగోపాల్‌కు ప్రత్యేక ధన్యవాదాలు. ఆయన ఇక్కడ పంచాంగ శ్రవణం చేయడం ఇది మూడోసారి కావడం విశేషం. 2024 ఎన్నికల సమయంలో సిద్ధాంతి చెప్పిన మాటలు అక్షర సత్యాలయ్యాయి. టీడీపీ 135 సీట్లతో ఘన విజయం సాధిస్తుందని ఆయన అప్పుడే చెప్పారు. అన్నట్లుగానే కూటమి ప్రభుత్వం భారీ మెజారిటీతో అధికారంలోకి వచ్చింది. ఈ పవిత్రమైన ఉగాది పర్వదినం సందర్భంగా రాష్ట్ర ప్రజలందరికీ మనస్ఫూర్తిగా శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను. ఈ కొత్త ఏడాది అందరి జీవితాల్లో వెలుగులు నింపాలి' అని కోరారు.

సిద్ధాంతి మాచిరాజు వేణుగోపాల్ పంచాంగ శ్రవణం చేశారు. పరాభవ నామ సంవత్సరంలో అమ్మవారి అనుగ్రహంతో అందరికీ మంచి జరుగుతుందని చెప్పారు. ఆంజనేయస్వామిని ప్రార్థించాలన్నారు. వాస్తవాలను కళ్లకు కట్టినట్లు వివరించిన సిద్ధాంతిని నేతలు ఘనంగా సత్కరించారు. తొలుత పార్టీ ముఖ్య నేతలు కార్యాలయ ఆవరణలో శాస్త్రోక్తంగా పూజ చేశారు. వారితో పాటు వచ్చిన వారందరికీ షడ్రుచులతో కూడిన పచ్చడి ప్రసాదంగా పెట్టారు.






# నిరుద్యోగులకు పెద్దన్నలా లోకేష్



**- ఇచ్చిన హామీ నెరవేరుస్తున్నారు**

**- కమ్మ కార్పొరేషన్ చైర్మన్ బ్రహ్మం చౌదరి**

**- జాబ్ క్యాలెండర్ విడుదలపై హర్షం**

మంగళగిరి(చైతన్యరథం): నిరుద్యోగులకు ఇచ్చిన ప్రతీ హామీని కూటమి ప్రభుత్వం నెరవేరుస్తుందని కమ్మ కార్పొరేషన్ చైర్మన్ నాదెండ్ల బ్రహ్మం చౌదరి పేర్కొన్నారు. గురువారం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉగాది కానుకగా నిరుద్యోగుల కోసం 2026 జాబ్ క్యాలెండర్‌ను విడుదల చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. 10,060 ప్రభుత్వ ఉద్యోగాల భర్తీకి సంబంధించి వివిధ శాఖల వారీగా స్పష్టమైన షెడ్యూల్ ను ప్రభుత్వం విడుదల చేసిందని ఆయన అన్నారు. నారా లోకేష్ యువగళం పాదయాత్రలో ఇచ్చిన హామీని నెరవేరుస్తూ నేడు జాబ్ క్యాలెండర్ విడుదల చేయడం ద్వారా నిరుద్యోగులకు లోకేష్ పెద్దన్నలా వ్యవహరిస్తున్నారని కొని యాడారు. ఒక పక్క ప్రైవేట్ పెట్టుబడులను ఆకర్షిస్తూ ప్రైవేట్ రంగంలో ఉద్యోగ అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో పనిచేస్తూ.. మరోపక్క ఖాళీగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేయడం ద్వారా యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయన్నారు. యువత ఆశలకు అనుగుణంగా ఈ ప్రభుత్వం పనిచేస్తుందని దానికి ఇదే నిదర్శనమన్నారు. పక్కా ప్రణాళికతో జాబ్ క్యాలెండర్ ప్రభుత్వం ఇచ్చిందని, నిరుద్యోగ యువత వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు.

# రూ.4 కోట్లతో అరసవల్లి ఇంద్ర పుష్కరిణి అభివృద్ధి

***రేపు శంకుస్థాపన కార్యక్రమం - వ్యవసాయ మంత్రికి ఆహ్వాన పత్రిక***

నిమ్మాడ(చైతన్యరథం): అరసవల్లి సూర్యనారాయణ స్వామి ఆలయ అభివృద్ధికి కూటమి ప్రభుత్వం శ్రీకారం చుట్టారు. ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న ఇంద్ర పుష్కరిణి ఆధునికీకరణ పనులు ప్రారంభం కానున్నాయి. వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు చొరవతో ఈ పనులకు రూ.4 కోట్లు ప్రభుత్వం విడుదల చేసింది. ఈ నెల 21 ఇంద్ర పుష్కరిణి ఆధునీకరణ పనులకు మంత్రి శంకుస్థాపన చేయనున్నారు. ఇంద్ర పుష్కరిణి అభివృద్ధికి గత ప్రభుత్వం నిధులు ఇస్తామని చెప్పినప్పటికీ సకాలంలో విడుదల కాకపోవడంతో పనులు చేపట్టలేదు. చుట్టూ ఉన్న మెట్లు శిథిలావస్థకు చేరుకున్నాయి. ఇంద్ర పుష్కరిణికి నీరు అందించే ప్రధాన కాలువలు మూతపడ్డాయి. ఈ పనులన్నింటిని చేపట్టకపోవడం వల్ల అంతర్భాగంలో మట్టి పూడిపోయింది. కూటమి ప్రభుత్వం వచ్చాక ఈ పనులన్నింటినీ ఇప్పుడు చేపట్ట నున్నారు. ఇప్పటికే శంకుస్థాపనకు ఆలయ అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. గురువారం నిమ్మాడ మంత్రి క్యాంప్ కార్యాలయంలో ఈవో కె.ఎన్.వి.డి.వి.ప్రసాద్, సిబ్బంది మంత్రిని కలిసి ఆహ్వాన పత్రిక అందజేశారు.



# అకాల వర్షాలపై అప్రమత్తంగా ఉండాలి



- పంట నష్టాన్ని నమోదు చేయాలి
- మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు
- ఉన్నతాధికారులతో టెలీ కాన్ఫరెన్స్

అమరావతి(చైతన్యరథం): రాష్ట్రంలో రాబోయే 3-4 రోజుల పాటు ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులు వడగళ్లతో కూడిన అకాల వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు వాతావరణ శాఖ హెచ్చరించిన నేపథ్యంలో వ్యవసాయ శాఖ మంత్రి కింజరా పు అచ్చెన్నాయుడు గురువారం అత్యవసర సమీక్ష నిర్వహించారు. వ్యవసాయ శాఖ ఇన్‌చార్జ్ కమిషనర్, ఉద్యానవన శాఖ డైరెక్టర్ శ్రీనివాసులు, ఇతర ఉన్నతాధికారులతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించి పరిస్థితిని సమీక్షించారు. బంగాళాఖాతంలో ఏర్పడిన ఉపరితల ఆవర్తనం/ద్రోణి ప్రభావంతో వర్షాలు కురుస్తున్నాయని, ముఖ్యంగా రాయలసీమ, కోస్తాంధ్ర, ఉత్తరాంధ్ర జిల్లాల్లో తీవ్ర ప్రభావం ఉండే అవకాశముందని తెలిపారు. అరటి, మామిడి, మిర్చి, మొక్కజొన్న వంటి పంటలకు నష్టం కలిగే ప్రమాదం ఉందన్నారు. వర్షాల కారణంగా దెబ్బతిన్న పంటలను త్వరితగతిన గుర్తించి నష్టాన్ని నమోదు చేయాలని ఆదేశాలు జారీ చేశారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వం అన్ని విధాలుగా సహాయం అందిస్తుందని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా రైతులకు సూచనలు చేశారు. పండిన పంటలను సాధ్యమైనంత త్వరగా సేకరించి భద్రపరచాలి. వడగళ్ల వాన, ఈదురుగాలుల సమయంలో పొలా ల్లో ఉండకూడదు. వ్యవసాయ యంత్రాలు, పరికరాలను సురక్షిత ప్రదేశాల్లో ఉంచాలి. పండ్ల తోటలకు రక్షణ చర్యలు తీసుకోవాలి. పిడుగులు పడే అవకాశం ఉన్నందున చెట్ల కింద నిలబడకూడదు, సురక్షిత ప్రదేశాల్లో ఆశ్రయం పొందాలని సూచించారు.

# ద్వారకాతిరుమలలో గోవుల అందాల పోటీలు

- నేటి నుంచి మూడురోజులు నిర్వహణ
- మార్కెట్ యార్డులో పోస్టర్ ఆవిష్కరణ



ద్వారకాతిరుమల(చైతన్యరథం): మార్కెట్ యార్డులో 20వ తేదీ శుక్రవారం నుంచి 22వ తేదీ వరకు గోవుల అందాలు, పాల పోటీలు నిర్వహిస్తామని గోజాతి సంరక్షణ రాష్ట్ర అధ్యక్షుడు యు.చక్రపాణి తెలిపారు. బుధవారం ద్వారకా తిరుమల మార్కెట్ యార్డులో సంబంధిత పోస్టర్‌ను టీడీపీ నాయకులతో కలిసి ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా త్రిదండి చినజీయర్ స్వామి, గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకట్రాజు పాల్గొంటారన్నారు. గోసమ్మేళన పేరుతో ఒంగోలు, పుంగనూరు జాతి గోవులకు ఇటు వంటి పోటీలను గత కొన్నేళ్లుగా జరుపు తున్నామన్నారు. గతంలో మాదిరిగా ఈసారి పోటీల నిర్వహణకు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తు న్నామన్నారు. పుంగనూరు, ఒంగోలు జాతుల పశువులను పెంచే నిర్వాహకులు ఇక్కడకు వచ్చేందుకు ఎంతో ఆసక్తి చూపుతున్నార న్నారు. వారికి కావాల్సిన అన్ని సౌకర్యాలను ఏర్పాటు చేస్తున్నా మన్నారు. విజేతలకు బహుమతులు అందజేస్తామని గోపాలపురం ఏఎంసీ చైర్మన్ బ్రహ్మారాజు తెలిపారు.

# మదనపల్లె ఫైల్స్ దహనం కేసులో కీలక నిందితులకు రిమాండ్



మదనపల్లె(చైతన్యరథం): అన్నమయ్య జిల్లా మదనపల్లె సబ్‌కలెక్టర్ కార్యాలయంలో దస్త్రాల దహనం కేసులో కీలక నిందితులను పోలీసులు చిత్తూరు సీఐడీ కోర్టుకు తరలించారు. ఈ కేసులో ప్రధాన కుట్రదారులుగా భావిస్తున్న మాజీ మంత్రి, పుంగ నూరు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పీఏ మునితుకారాం, ప్రధాన అనుచరుడు మాధవరెడ్డికి న్యాయస్థానం రిమాండ్ విధించింది. ఏప్రిల్ 1 వరకు రిమాండ్ విధిస్తూ ప్రత్యేక సీఐడీ కోర్టు ఇన్‌చార్జి న్యాయమూర్తి ఆదేశాలు జారీ చేశారు. ఈ కేసులో ఏ-3గా మాధవరెడ్డి, ఏ4గా మునితుకారాం ఉన్నారు. గాదంకి టోల్ ప్లాజా వద్ద బుధవారం వారిద్దరినీ పోలీసులు అదుపులోకి తీసుకున్న సంగతి తెలిసిందే.

# దశల వారీగా ఉద్యోగాల భర్తీకి చర్యలు

- యువగళం హామీ సాధ్యం చేస్తున్న లోకేష్
- హోంమంత్రి వంగలపూడి అనిత



అమరావతి(చైతన్యరథం): నిరుద్యోగ యువత కలలను సాకారం చేసే దిశగా రాష్ట్ర ప్రభుత్వం కీలక చర్యలు తీసుకుంటోందని హోం మంత్రి వంగలపూడి అనిత తెలిపారు. ఇచ్చిన మాట ప్రకారం 10,060 పోస్టులతో జాబ్ క్యాలెండర్ విడుదల చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌కు కృతజ్ఞతలు తెలిపారు. తాజాగా విడుదలైన జాబ్ క్యాలెండర్‌లో విద్య, పోలీస్ శాఖల్లో ఖాళీల భర్తీకి ప్రాధాన్యం ఇవ్వడం శుభపరిణామమని పేర్కొన్నారు. యువగళం పాదయా త్రలో ఇచ్చిన హామీలను నిలబెట్టుకుంటూ ప్రతి ఉగాది సంద ర్భంగా ఉద్యోగాల పండుగను ప్రకటించడం ప్రజా ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమని మంత్రి పేర్కొన్నారు. యువతకు భరో సా కల్పిస్తూ పారదర్శకమైన నియామకాల ద్వారా రాష్ట్ర భవిష్యత్తును తీర్చిదిద్దుతున్న నాయకత్వాన్ని అభినందించారు. ఈ సందర్భంగా రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు ఉగాది శుభాకాంక్షలు తెలిపారు.

# తెలుగు సంస్కృతికి నిలువెత్తు సాక్ష్యం ఉగాది

- పరాభవ నామం భవిష్యత్తుకు పునాదులు వేసుకుందాం
- వచ్చే ఉగాది నాటికి బందరు పోర్టును పూర్తి చేస్తాం
- మచిలీపట్నం ఉగాది వేడుకల్లో మంత్రి కొల్లు రవీంద్ర




మచిలీపట్నం(చైతన్యరథం): రాష్ట్రంలో సంక్షేమాభివృద్ధి కార్యక్రమాలను మరింత విజయవంతంగా ముందుకు సాగేలా ఆ దైవ ఆశీస్సులు ఉండాలని గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. మచిలీపట్నం బచ్చుపేట వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణ మండపంలో దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో ఉగాది వేడుకలు నిర్వహించారు. ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణరావు, డీసీ ఎంఎస్ చైర్మన్ బండి రామకృష్ణ, జిల్లా కలెక్టర్ డి.కె.బాలాజీతో కలిసి మంత్రి పాల్గొన్నారు. ఘనాపాటి విష్ణుభట్ల సూర్యనారా యణ శర్మ ఆధ్వర్యంలో పంచాంగ శ్రవణం జరిగింది. అనంత రం వేద పండితులను సన్మానించారు. ఉగాది సందర్భంగా ఏర్పాటు చేసిన కవి సమ్మేళనంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా ఉగాది వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించిన దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారులను మంత్రి అభినందించారు. తెలుగు సంస్కృతి సంప్రదాయాలకు ఉగాది వేడుకలు నిదర్శనం. భారతీయ సంస్కృతిని, సనాతన ధర్మాన్ని కాపాడుకునేలా ప్రతిఒక్కరూ నడుచుకోవాలి. గోదావరి పుష్కరాల నాటికి పోలవరం ప్రాజెక్టును పూర్తి చేసుకుంటాం. అమరావతి నిర్మాణం వేగవంతంగా జరుగుతోంది. వచ్చే ఉగాది నాటికి బందరు పోర్టును పూర్తి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి గోపు సత్యనారాయణ, పట్టణా ధ్యక్షులు స్వామి, మోట మర్రి బాబాప్రసాద్, తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# దివ్యాంగులకు ఉచిత ప్రయాణం చారిత్రాత్మకం

- కార్మికశాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్
- రామచంద్రాపురంలో పథకం ప్రారంభం



రామచంద్రపురం(చైతన్యరథం): రాష్ట్రంలో దివ్యాంగుల సాధికారికతకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని, వారి సంక్షేమమే ధ్యేయంగా పలు సంక్షేమ పథకాలు అమలు చేస్తు న్నామని కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం దివ్యాం గుల కోసం ప్రత్యేకంగా ప్రవేశపెట్టిన "దివ్యాంగ శక్తి" పథకాన్ని మంత్రి రామచంద్రపురంలో అధికారులు, కూటమి పార్టీ నాయకులతో కలిసి ప్రారంభించారు. అనంతరం దివ్యాంగులతో కలిసి ప్రయాణించి వారితో ముచ్చ టించారు. ఈ పథకం కింద 40%పైగా వైకల్యం ఉన్న దివ్యాంగులకు రాష్ట్రవ్యాప్తంగా ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించబడింది. అలాగే వారితో పాటు వచ్చే సహాయకులకు 50% రాయితీ ఇవ్వడం జరిగిం దన్నారు. గతంలో పరిమిత వర్గాలకే ఉన్న ఈ సదుపాయాన్ని ఇప్పుడు 21రకాల అంగవైకల్యాలున్న వారందరికీ విస్తరించా మని తెలిపారు. జిల్లాలో 194 బస్సులను ఈ పథకానికి వినియోగిస్తున్నట్లు చెప్పారు. రాష్ట్రంలో 11లక్షల మందిపైగా ఈ పథకాన్ని వినియోగించుకోను న్నారని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రవాణా అధికారి ఎం.శ్రీనివాసరావు, కూటమి పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

**దివ్యాంగులకు రూ.10 వేలు సహాయం**

దివ్యాంగులు ఆర్టీసీ నుంచి పొందే గుర్తింపు కార్డుకు సహాయంగా సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్ వాసంశెట్టి సత్యం రూ. 10 వేలు ఆర్థిక సహాయం అందించారు. గుర్తింపు కార్డు పొందేందుకు ప్రాసెసింగ్ చార్జి కింద ఒక్కో దివ్యాంగుడికి రూ.100 ఖర్చు అవుతుంది. దీంతో స్పందించిన వాసంశెట్టి సత్యం ఈ మొత్తాన్ని అందించారు. అవసరమైతే మరింత సహాయం అందించేందుకు ముందు ఉంటానని హామీ ఇచ్చారు.

## రూ.4 కోట్లతో అరసవల్లి ఇంద్ర పుష్కరిని అభివృద్ధి

**●ఈ నెల 21 శంకుస్థాపన చేయనున్న మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు**



నిమ్మాడ (చైతన్యరథం): అరసవల్లి శ్రీ సూర్యనారాయణ స్వామి ఆలయ అభివృద్ధికి కూటమి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న ఇంద్ర పుష్కరిని ఆధునీకరణ పనులు ప్రారంభం కానున్నాయి. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు చొరవతో ఈ పనులకు రూ.4 కోట్లు ప్రభుత్వం విడుదల చేసింది. ఈ నెల 21 ఇంద్ర పుష్కరిని ఆధునీకరణ పనులకు మంత్రి శంకుస్థాపన చేయనున్నారు. ఇంద్ర పుష్కరిని అభివృద్ధికి గత ప్రభుత్వం నిధులు ఇస్తామని చెప్పినప్పటికీ సకాలంలో విడుదల కాకపోవడంతో పనులు చేపట్టలేదు. చుట్టూ ఉన్న మెట్లు శిథిలావస్థకు చేరుకున్నాయి. ఇంద్ర పుష్కరినికి నీరు అందించే ప్రధాన కాలువలు మూతపడ్డాయి. ఈ పనులన్నింటిని చేపట్టకపోవడం వల్ల అంతర్భాగంలో మట్టి పూడిపోయింది. ఈ పనులన్నింటినీ ఇప్పుడు చేపట్టనున్నారు. ఇప్పటికే శంకుస్థాపనకు ఆలయ అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. గురువారం నిమ్మాడ మంత్రి క్యాంప్ కార్యాలయంలో ఈవో కె.ఎన్.వి.డి.వి. ప్రసాద్, సిబ్బంది మంత్రిని కలిసి ఆహ్వాన పత్రిక అందజేశారు.

## మధ్యతరగతి వర్గాలకు అందుబాటులో నియోజకవర్గాల లే-అవుట్లు



విశాఖపట్నం (చైతన్యరథం): అన్ని వర్గాలకు. మరీ ముఖ్యంగా మధ్య తరగతి వర్గాలకు అందుబాటులో ఉండే విధంగా VMRDA ఆధ్వర్యంలో లే అవుట్ల నిర్మాణం చేపడుతున్నామని VMRDA చైర్మన్ ఎం.వి ప్రణవ్ గోపాల్ అన్నారు. పెందుర్తి నియోజకవర్గం చినముషిడివాడ వద్ద VMRDA నూతనంగా నిర్మించిన ఎమరాల్డ్ లే-అవుట్‌ను పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్‌బాబు, VMRDA మెట్రోపాలిటన్ కమిషనర్ తేజ్‌భరత్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విశాఖ రూపురేఖలు మారుతున్నాయని, విశాఖతో పాటుగా ఉత్తరాంధ్ర కూడా అభివృద్ధి పథంలో పయనిస్తోందన్నారు. అన్ని వర్గాల వారికి నివాస స్థలాలు అందుబాటులోకి తీసుకురావటమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఐటీశాఖ మంత్రి నారా లోకేష్ ఇప్పటికే విశాఖను ఐటీ హబ్‌గా, వాణిజ్యపరంగా, పర్యాటకంగా అభివృద్ధి చేసేలా చర్యలు చేపట్టి, విస్తృత స్థాయిలో పెట్టుబడులు తీసుకురావటంతో రాబోయే కాలంలో విశాఖ ప్రపంచంలోనే మేటి నగరంగా అభివృద్ధి చెందుతుందన్నారు. నగరంతో పాటు పరిసర ప్రాంతాలు కూడా విస్తరిస్తున్న తరుణంలో అందరికీ ఇళ్ల స్థలాలు అందుబాటులోకి తీసుకువచ్చేలా చర్యలు చేపడుతున్నామని, VMRDAకి చెందిన లే అవుట్‌ల్లో స్థలాలు కొనుగోలు చేయటం అనేది అత్యంత సురక్షితమన్నారు.

## నాణ్యమైన విద్యుత్ అందించే బాధ్యత కూటమి సర్కార్‌ది

**● ఎమ్మెల్యే,రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటి చైర్ పర్సన్ మిరియాల శిరీషాదేవి**



రంపచోడవరం (చైతన్యరథం): నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించటంలో కూటమి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటుందని రంపచోడవరం ఎమ్మెల్యే, రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటి చైర్ పర్సన్ మిరియాల శిరీషాదేవి అన్నారు. రాజవొమ్మంగి సినిమాహాలు వీధిలో గురువారం APIIC డైరెక్టర్ గొల్లపూడి పెద్దిరాజు సౌజన్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన 63 కేవీ ట్రాన్స్ ఫార్మర్ ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి విచ్చేసిన ఆమెకు ప్రజలు సాదర స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గతంలో చాలా చోట్ల నాణ్యమైన విద్యుత్ సేవలు లేక వినియోగదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారన్నారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రాధాన్యత క్రమంలో నాణ్యమైన విద్యుత్ సరఫరా అందిస్తున్నట్లు పేర్కొన్నారు. దీనిలో భాగంగా గురువారం సినిమాహాలు వీధిలో నూతనంగా ఏర్పాటు చేసిన 63 కేవీ ట్రాన్స్ ఫార్మర్‌ను ఆమె ప్రారంభోత్సవం చేశారు. వినియోగదారులు ఆమెకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమములో ఆమె వెంట సర్పంచ్ గొల్లపూడి రమణి, సొసైటీ అధ్యక్షులు ముప్పన కేశవ్, తెదేపా నాయకులు గణజాల తాతారావ్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి వాసంశెట్టి గంగాధర రావు, దంతులూరి ప్రశాంత్ వర్మ, విద్యుత్ శాఖ అధికారులు, కూటమి పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## నిరుద్యోగులకు ఇది నిజమైన ఉగాది : మంత్రి గుమ్మిడి

**● పండుగ వేళ 10,060 పోస్టులతో జాబ్ క్యాలెండర్ విడుదలపై హర్షం**



సాలూరు (చైతన్యరథం): శ్రీ పరాభవ నామ సంవత్సరం నిరుద్యోగులకు కూటమి ప్రభుత్వం భారీ కానుక అందజేసిందని, రాష్ట్రంలోని యువతకు బంగారు భవిష్యత్ అందించేందుకు 10,060 పోస్టులతో నూతన జాబ్ క్యాలెండర్ ప్రకటించడం హర్షణీయమని రాష్ట్ర మహిళా స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి వ్యాఖ్యానించారు. ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని పట్టణంలోని శ్యామలంబ అమ్మవారి ఆలయంలో ఉగాది వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన మంత్రి సంధ్యారాణి ఉగాది పచ్చడిని స్వీకరించి, ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కొత్త సంవత్సరంలో ప్రజలందరికీ సుఖశాంతులు, ఆయురారోగ్యాలు కలగాలని ఆకాంక్షించారు. ఉగాది పండుగను పరస్కరించుకుని ప్రభుత్వం విడుదల చేసిన జాబ్ క్యాలెండర్లో ప్రధానంగా విద్య, పోలీస్ శాఖలకు పెద్దపీట వేయడం జరిగిందని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మెగా డీఎస్సీ ప్రకటించి భారీగా టీచర్ పోస్టులను భర్తీ చేసిందని... నేడు మరోసారి డీఎస్సీని, జూనియర్ లెక్చరర్ పోస్టుల కోసం 3,000 ఖాళీలను కేటాయించిందన్నారు. ఉన్నత విద్యను బలోపేతం చేసే దిశగా వివిధ యూనివర్శిటీల్లో ఖాళీగా ఉన్న 1,500 అధ్యాపక పోస్టులను భర్తీ చేస్తుందని, పరిపాలనా విభాగంలో అత్యంత ప్రతిష్టాత్మకమైన గ్రూప్-1, గ్రూప్-2 ఉద్యోగాల కోసం దాదాపు 600 పోస్టులతో పాటు శాంతిభద్రతల పరిరక్షణ కోసం 1,000 పోలీస్ కానిస్టేబుల్, 400 ఎక్సైజ్ కానిస్టేబుల్ పోస్టుల భర్తీకి ప్రభుత్వం అంగీకారం తెలపడం అభినందనీయమన్నారు. యువగళం పాదయాత్రలో నారా లోకేశ్ ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నారని, జగన్ పాలనలో దగాపడిన రాష్ట్రాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అభివృద్ధి వైపు తీసుకువెళ్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రూ.3 కోట్లతో రహదారి పనులకు ఎంపీ కలిశెట్టి శంకుస్థాపన



విజయనగరం (చైతన్యరథం): పట్టణంలోని బాలాజీ జంక్షన్ నుండి ఐస్ ఫ్యాక్టరీ జంక్షన్, దాసన్నపేట రైతు బజార్ జంక్షన్ మీదుగా కొత్తపేట నీళ్లట్యాంక్ జంక్షన్ వరకు గల 4.30 కి.మీ.ల రహదారి అభివృద్ధి పనులకు గురువారం విజయనగరం పార్లమెంట్ సభ్యులు కలిశెట్టి అప్పలనాయుడు, విజయనగరం శాసనసభ్యురాలు పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతిరాజు రింగ్ రోడ్డు సాయిబాబా కోవెల ప్రాంతంలో శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు మాట్లాడుతూ... నాబార్డు నిధులు రూ.3కోట్లతో చేస్తున్న ఈ రహదారి అభివృద్ధి పనులకు ఉగాది పర్వదినాన శంఖుస్థాపన చేయడం ఆనందంగా ఉందని, కూటమి ప్రభుత్వ పాలనలో రహదారులను అభివృద్ధి చేయడం జరుగుతుందని, ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించడం ద్వారా రాష్ట్రాభివృద్ధికి కృషి చేస్తున్నామని అన్నారు. గత ప్రభుత్వ పాలనలో రహదారులు గుంతలతో కనీసం ప్రయాణం కూడా చేయలేని దుస్థితిలో ఉండేవని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడి నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం ఇచ్చిన మాటప్రకారం రాష్ట్ర ఐటీ మరియు విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ తాజాగా 10,060 ఉద్యోగాలతో జాబ్ క్యాలెండరు విడుదల చేయడం జరిగిందని, నిరుద్యోగ యువతకు ఇది శుభపరిణామమన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తూర్పుకాపు కార్పొరేషన్ ఛైర్పర్సన్ పాలవలస యశస్వి, బీజేపీ జిల్లా అధ్యక్షులు రాజేష్ వర్మ కూటమి పార్టీల నాయకులు పాల్గొన్నారు.



**ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని ఏరువాక కార్యక్రమం చేపట్టిన ఎంపీ కలిశెట్టి**

## యువత భవిష్యత్తుకు కూటమి ప్రభుత్వం భరోసా

**● ఉగాది కానుకగా భారీ జాబ్ క్యాలెండర్ విడుదల చేయడంపై ఎమ్మెల్యే గణబాబు హర్షం**



విశాఖపట్నం పశ్చిమ (చైతన్యరథం): రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు ఉగాది పర్వదినం సందర్భంగా కూటమి ప్రభుత్వం గొప్ప కానుకను అందించిందని ప్రభుత్వ విప్ మరియు విశాఖ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గణబాబు పేర్కొన్నారు. గోపాలపట్నంలోని తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... సుమారు 10,060 ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ కోసం స్పష్టమైన కాలపరిమితితో కూడిన భారీ జాబ్ క్యాలెండర్‌ను ప్రభుత్వం ప్రకటించడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు.

**లక్ష్యసాధన దిశగా అడుగులు:** నిరుద్యోగ యువతకు 20 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని, ఇప్పటికే వివిధ రంగాల్లో 6,28,347 ఉద్యోగాలను అందించామని ఆయన తెలిపారు. యూనివర్సిటీల్లో ఖాళీగా ఉన్న 1500 పోస్టుల భర్తీకి నోటిఫికేషన్. ఆగస్టు 15 గ్రూప్-1 (91 పోస్టులు), హోం శాఖ (2778 పోస్టులు), ఎక్సైజ్ వంటి ఇతర శాఖల్లో 928 పోస్టులకు నోటిఫికేషన్లు. సెప్టెంబర్ 15: గ్రూప్-2 (750 పోస్టులు), ఇంజనీరింగ్ (503 పోస్టులు), ఇతర శాఖల్లో 506 పోస్టుల భర్తీ. అక్టోబర్ 15 : డీఎస్సీ ద్వారా పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో 3004 పోస్టుల భర్తీ చేయనుందన్నారు.

**పారదర్శకతకు ప్రాధాన్యం:** కేవలం నోటిఫికేషన్లే కాకుండా, పరీక్షల నిర్వహణ నుండి నియామక ప్రక్రియ ముగిసే వరకు ప్రతి దశను టైమ్ బౌండ్ ప్రోగ్రామ్‌గా క్యాలెండర్‌లో పొందుపరిచామని, ఇది అభ్యర్థులకు ఎంతో భరోసానిస్తుందని పేర్కొన్నారు.

**గత పాలకుల తీరు:** గత ఐదేళ్ల పాలనలో జాబ్ క్యాలెండర్ ఊసే లేదని, పరిశ్రమలను తరిమేసి లక్షలాది మంది యువత భవిష్యత్తును అంధకారం చేశారని విమర్శించారు. దానికి భిన్నంగా ప్రస్తుతం కోటమీ ప్రభుత్వం విశాఖ వేదికగా అనేక ఎంఓయూలు కుదుర్చుకుంటూ, 23 లక్షల కోట్ల పెట్టుబడుల ద్వారా 25 లక్షల ఉద్యోగ అవకాశాల కల్పనకు కృషి చేస్తోందని వివరించారు.

**నిబద్ధతతో కూడిన పాలన:** గత 20 నెలల్లో ఎంఎస్ఎంఈ, ఐటీ, పర్యాటక రంగాల్లో లక్షలాది ఉద్యోగాలు కల్పించామని, లోకేష్ పర్యవేక్షణలో టెక్నాలజీని వాడుతూ ఎంతో పారదర్శకంగా నియామకాలు జరుగుతున్నాయని కొనియాడారు. యువత ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని, నిరుద్యోగుల ఆకాంక్షలకు అనుగుణంగా ప్రభుత్వం నిరంతరం పనిచేస్తుందని గణబాబు ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నేతలు, మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.

## పోలవరం జిల్లాలోకి ప్రవేశించిన పెద్దపులి... గాలిస్తున్న ప్రత్యేక బృందాలు

పోలవరం (చైతన్యరథం): గత కొన్ని రోజులుగా హడలెత్తిస్తున్న పెద్దపులి కాకినాడ జిల్లాను వీడి పోలవరం జిల్లాలోకి ప్రవేశించింది. ప్రత్తిపాడు మండలం బాపన్నదొర కొండల నుంచి పోలవరం జిల్లా రాజవొమ్మంగి మండలం ఉర్లాకులపాడుకు చేరింది. వెళ్లిన దారిలో పులి మళ్లీ వెనక్కి వచ్చినట్లు అటవీశాఖ వర్గాలు తెలిపాయి. రాజవొమ్మంగి, అడ్డతీగల మండలాల్లోని ఉర్లాకులపాడు, కోసూరివారి వీధి, జి.శరభవరం, వెంకట్ నగర్, మద్దిబందల, లోతావారి వీధి, చికిలింత, దుర్గానగర్, పెద గర్రంగి, చిన గర్రంగి, చెరువుకొమ్ముపాలెం, సంజీవ్నగర్, బోర్నగూడెం, కొట్టంపాలెం, మిరియాల వారి వీధి, గవరయ్యపేట గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అటవీశాఖ అధికారులు హెచ్చరించారు. పులి ట్రాకింగ్ను పోలవరం డీఎఫ్ వో శివకుమార్ ఆధ్వర్యంలో హనుమాన్ బృందాలు పర్యవేక్షిస్తున్నాయి.

## జాబ్ క్యాలెండర్ ప్రకటనపై ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ హర్షం



పెదకూరపాడు (చైతన్యరథం): యువత భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని కూటమి ప్రభుత్వం తీసుకున్న జాబ్ క్యాలెండర్ నిర్ణయం చారిత్రాత్మకమని పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ అన్నారు. నియోజకవర్గ క్యాంపు కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ... ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని రాష్ట్ర యువతకు బంగారు భవిష్యత్ అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం జాబ్ క్యాలెండర్ ప్రకటించడం హర్షణీయమన్నారు. యువతకు 20 లక్షల ఉద్యోగాలు కల్పించడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని, ఇప్పటికే కేవలం 20 నెలల్లోనే 6,28,347 ఉద్యోగాలను అందించడం ప్రభుత్వ కట్టుబాటుకు నిదర్శనమన్నారు. అదేవిధంగా రూ.23 లక్షల కోట్ల పెట్టుబడులతో 25 లక్షల ఉద్యోగ అవకాశాలు సృష్టించేలా ప్రముఖ కంపెనీలతో ఒప్పందాలు కుదుర్చుకోవడం రాష్ట్ర అభివృద్ధికి దోహదం చేస్తుందన్నారు. జాబ్ క్యాలెండర్లో భాగంగా విద్య, పోలీస్ శాఖలకు అధిక ప్రాధాన్యత ఇవ్వడం జరిగిందని తెలిపారు. మెగా డీఎస్సీ ద్వారా ఇప్పటికే పెద్దఎత్తున టీచర్ పోస్టులను భర్తీ చేయగా, మరోసారి డీఎస్సీతో పాటు జూనియర్ లెక్చరర్ పోస్టుల కోసం 3,000 ఖాళీలు భర్తీకి చర్యలు తీసుకుంటున్నామన్నారు. విశ్వవిద్యాలయాల్లో ఖాళీగా ఉన్న 1,500 అధ్యాపక పోస్టులను భర్తీ చేయడం ద్వారా ఉన్నత విద్యను బలోపేతం చేయనున్నట్లు చెప్పారు. ఇంకా పరిపాలనా విభాగంలో గ్రూప్-1, గ్రూప్-2 పోస్టులకు దాదాపు 600 ఖాళీలు, శాంతిభద్రతల పరిరక్షణ కోసం 1,000 పోలీస్ కానిస్టేబుల్, 400 ఎక్సైజ్ కానిస్టేబుల్ పోస్టులను భర్తీ చేయనున్నట్లు వెల్లడించారు. జాబ్ క్యాలెండర్ ప్రత్యేకతగా పారదర్శకతకు పెద్దపీట వేయడం జరిగిందని, నోటిఫికేషన్ విడుదల నుండి నియామక ప్రక్రియ పూర్తయ్యే వరకు ప్రతి దశకు స్పష్టమైన గడువులు నిర్ణయించడం అభ్యర్థులకు ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు. ఇప్పటి కూటమి ప్రభుత్వం వరకు ప్రభుత్వ ఉద్యోగాలు 30,607, ఎంఎస్ఎంఈల ద్వారా 2,48,906, జాబ్ ఫెయిర్లు మరియు స్కిల్ డెవలప్మెంట్ ద్వారా 1,46,627, ఇతర రంగాల్లో వేలాది ఉద్యోగాలు కల్పించడం జరిగిందన్నారు. గత వైసీపీ ప్రభుత్వం యువతను మోసం చేసిందని ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ గారు మండిపడ్డారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా నిరుద్యోగులను నిరాశలోకి నెట్టిందన్నారు. పరిశ్రమలు, పెట్టుబడులు తీసుకురాకపోవడం వల్ల లక్షలాది యువత ఉపాధి కోల్పోయారని విమర్శించారు. జగన్ పాలనలో నిరుద్యోగ సమస్య తీవ్రంగా పెరిగి, అనేకమంది యువత ఆత్మహత్యలకు పాల్పడిన ఘటనలు రాష్ట్రానికి మచ్చతెచ్చాయని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర సంస్థల నివేదికల ప్రకారం నిరుద్యోగం పెరిగిందని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం మాత్రం యువతకు అండగా నిలిచి పారదర్శకంగా, వేగవంతంగా ఉద్యోగాల కల్పనకు కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. రాష్ట్ర యువత అందరూ ఈ జాబ్ క్యాలెండర్ను సద్వినియోగం చేసుకుని తమ భవిష్యత్తును నిర్మించుకోవాలని ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ పిలుపునిచ్చారు.

## యువత... పోటీ పరీక్షలకు సిద్ధం కండి : ఎమ్మెల్యే ఆదిరెడ్డి



రాజమహేంద్రవరం (చైతన్యరథం): యువకులంతా పోటీ పరీక్షలకు సిద్ధం కావాలని... 20 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తోందని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ పేర్కొన్నారు. జాబ్ క్యాలెండర్ విడుదల చేసిన నేపథ్యంలో ఆయన ఒక పత్రికా ప్రకటన విడుదల చేశారు. ఇప్పటికే 20 నెలల్లోనే 6,28,347 ఉద్యోగాలను యువతకు అందించడం జరిగిందని పేర్కొన్నారు. శ్రీ పరాభవ నామ సంవత్సరం కానుక భారీగా ఉద్యోగ కల్పనకు శ్రీకారం చుట్టిందని, రాష్ట్రంలోని యువతకు బంగారు భవిష్యత్ అందించేందుకు జాబ్ క్యాలెండర్ ప్రకటించిందని తెలిపారు.

**శాఖల వారీగా భారీ నోటిఫికేషన్లు :**

జాబ్ క్యాలెండర్లో ప్రధానంగా విద్య, పోలీస్ శాఖలకు పెద్దపీట వేయడం జరిగిందని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మెగా డీఎస్సీ ప్రకటించి భారీగా టీచర్ పోస్టులను భర్తీ చేసిందని... నేడు మరోసారి డీఎస్సీని, జూనియర్ లెక్చరర్ పోస్టుల కోసం 3,000 ఖాళీలను కేటాయించిందన్నారు. ఉన్నత విద్యను బలోపేతం చేసే దిశగా వివిధ యూనివర్సిటీల్లో ఖాళీగా ఉన్న 1,500 అధ్యాపక పోస్టులను భర్తీ చేస్తుందని, పరిపాలనా విభాగంలో అత్యంత ప్రతిష్టాత్మకమైన గ్రూప్-1, గ్రూప్-2 ఉద్యోగాల కోసం దాదాపు 600 పోస్టులతో పాటు శాంతిభద్రతల పరిరక్షణ కోసం 1,000 పోలీస్ కానిస్టేబుల్, 400 ఎక్సైజ్ కానిస్టేబుల్ పోస్టుల భర్తీకి ప్రభుత్వం పచ్చజెండా ఊపిందని తెలిపారు.

**పారదర్శకతకు పెద్దపీట :**

నోటిఫికేషన్ విడుదల నుండి పరీక్షల నిర్వహణ, ఫలితాల వెల్లడి, నియామక ప్రక్రియ ముగిసే వరకు ప్రతి దశకూ ఈ క్యాలెండర్లో స్పష్టమైన గడువులను ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. అభ్యర్థులు ఎటువంటి గందరగోళం లేకుండా తమ ప్రిపరేషన్ను ప్రణాళికాబద్ధంగా కొనసాగించే వీలు కలుగుతుందని పేర్కొన్నారు. "జాబ్ క్యాలెండర్ అంటే కేవలం ప్రకటన మాత్రమే కాదు, అది నిరుద్యోగులకు ఇచ్చే ఒక భరోసా" అనే సదుద్దేశంతో జాబ్ క్యాలెండర్ను ప్రకటించడం జరిగిందన్నారు. పారదర్శకంగా, వేగవంతంగా నియామక ప్రక్రియ చేపట్టి యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమన్నారు. వీటితో పాటు రూ.23 లక్షల కోట్ల పెట్టుబడితో 25 లక్షల ఉద్యోగ అవకాశాలు సృష్టించే కంపెనీలతో కూటమి ప్రభుత్వం ఒప్పందం చేసుకోవడం జరిగిందన్నారు.

**యువత భవిష్యత్ ను నాశనం చేసిన జగన్ :**

ఎన్నికలకు ముందు 2.30 లక్షల ఉద్యోగాలు భర్తీ, ప్రతి ఏటా జాబ్ క్యాలెండర్ అన్న జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక నిరుద్యోగుల్ని నిలువునా మోసం చేశాడని మండిపడ్డారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కొత్తగా రాష్ట్రానికి పరిశ్రమలు పెట్టుబడులు తీసుకురాకపోగా కమీషన్ల కోసం ఉన్న కంపెనీలను తరిమేసి 34 లక్షల మంది యువత భవిష్యత్ ను నాశనం చేసిందని దుయ్యబట్టారు. జగన్ పాలనలో యువత ఉద్యోగాలు, ఉపాధి లేక వేలాదిమంది నిరుద్యోగులు ఆత్మహత్యలకు పాల్పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. వైసీపీ హయాంలో కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన పీరియాడిక్ లేబర్ ఫోర్స్ సర్వే నివేదిక ప్రకారం గ్రాడ్యుయేట్లలో 24 శాతం నిరుద్యోగంతో దేశంలోనే ఏపీ ప్రథమ స్థానంలో నిలిచిందన్నారు. జగన్ పాలనలో విడుదల చేసిన ఎన్సీఆర్బీ నివేదిక ప్రకారం రాష్ట్రంలో ఉపాధి లేక 4,100 మంది నిరుద్యోగులు ఆత్మహత్యలకు పాల్పడ్డారని పేర్కొన్నారు. చంద్రబాబు నాయుడు విద్యార్థి, యువతకు అన్ని విధాల అండగా నిలిస్తే.. జగన్ రెడ్డి మాత్రం తన అవినీతి, అరాచక పాలనతో విద్యార్థి, యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేకుండా చేసి యువత భవిష్యత్ని ప్రశ్నార్థకం చేశారని విమర్శించారు.

## పట్టాభి సీతారామయ్య స్మారక భవనానికి అనుమతులు మంజూరు చేయటంపై యార్లగడ్డ హర్షం



గన్నవరం (చైతన్యరథం): కృష్ణా జిల్లా కేంద్రమైన మచిలీపట్నంలో డాక్టర్ భోగరాజు పట్టాభి సీతారామయ్య స్మారక భవనం నిర్మాణానికి అనుమతులు మంజూరు చేయటం సంతోషకరమని ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు హర్షం వ్యక్తం చేశారు. ఆంధ్రా బ్యాంక్ స్థాపించి బ్యాంకింగ్ రంగంలో కృష్ణా జిల్లా పేరును ప్రపంచ ఖ్యాతి గడించేలా చేసిన పట్టాభి సీతారామయ్య స్మారక భవనం నిర్మాణానికి అనుమతులు ఇవ్వకుండా గత 5 సంవత్సరాలుగా మచిలీపట్నం మున్సిపాలిటీ పాలకవర్గం కాలయాపన చేయడం దారుణం అన్నారు. రాజకీయాలకతీతంగా పట్టాభి సీతారామయ్య గౌరవించుకోవలసిన బాధ్యత జిల్లా ప్రజలందరిపై ఉందని యార్లగడ్డ పేర్కొన్నారు. 1915 వ సంవత్సరం సీతారామయ్య రూ. 50 వేలు సొంత నిధులతో కృష్ణా బ్యాంకును స్థాపించి బ్యాంకింగ్ రంగానికి ఆద్యులుగా నిలిచారని కొనియాడారు. 1923 లో చల్లపల్లి రాజా శ్రీమంతు యార్లగడ్డ శివరాం ప్రసాద్ బహుదూర్ సాయంతో లక్ష రూపాయల మూలధనంతో ఆంధ్ర బ్యాంకు ను స్థాపించారని గుర్తు చేశారు. కాగా పట్టాభి సీతారామయ్య ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ అధ్యక్ష పదవికి సుభాష్ చంద్రబోస్ పై పోటీ చేసి ఓటమి చెందగా పట్టాభి ఓటమిని తన ఓటమిగా గాంధీజీ పేర్కొనడాన్ని బట్టి చూస్తే సీతారామయ్య ఎంతటి గొప్ప నాయకుడో అర్థమవుతుందన్నారు. తిరిగి ఇదే పదవికి 1947లో పోటీ చేసిన పట్టాభి సీతారామయ్య విజయం సాధించారని, అనంతరం రాజ్యసభ సభ్యునిగా పని చేశారని యార్లగడ్డ పేర్కొన్నారు. ప్రస్తుతం పట్టాభి సీతారామయ్య ప్రారంభించిన ఆంధ్రా బ్యాంక్ లేకపోయినా ఈ స్మారక భవనం నిర్మించటం ద్వారా ఆయన పేరు భావితరాలకు తెలుస్తుందని యార్లగడ్డ అభిప్రాయపడ్డారు. బ్యాంకులు ఏర్పాటు చేయటం ద్వారా రైతులకు ఎంతో సేవ చేసి, పరోపకారం ఇదం శరీరం అని నిరూపించిన మహనీయుని గుర్తుగా భవన నిర్మాణం చేపట్టడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఈ భవన నిర్మాణానికి కేడీసీసీ బ్యాంకు నుండి విరాళం ఇస్తే బాగుంటుందని సూచించారు. పట్టాభి వారసులకు కే.డి.సి.సి నుంచి 50 లక్షల రూపాయల ఆర్థిక సాయం ఇవ్వాలని తాను చైర్మన్గా ఉన్న సమయంలో తీర్మానం చేశామని ఆ తీర్మానం కార్యరూపం దాల్చలేదన్నారు. ఇప్పటికైనా వారసులకు సాయం అందేలా చర్యలు తీసుకోవాలని కేడీసీసీ చైర్మన్ నెట్టెం రఘురాం కు విజ్ఞప్తి చేశారు. మున్సిపాలిటీ ప్రత్యేక అధికారిగా బాధ్యతలు స్వీకరించిన జిల్లా కలెక్టర్ బాలాజీ స్మారక భవన నిర్మాణానికి అనుమతులు మంజూరు చేయటంతో కలెక్టర్ కు కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా కేంద్రంలో పట్టాభి సీతారామయ్య విగ్రహంతో పాటు జాతీయ జెండా రూపకర్త పింగళి వెంకయ్య, వివిధ రంగాల్లో నిష్ణాతులైన మన జిల్లా వాసులు విశ్వనాథ్ సత్యనారాయణ, చెరుకూరి రామోజీరావు, కేవల్ దత్తు, ముట్నూరు కృష్ణారావు, అయ్యదేవర కాళేశ్వరరావు, చల్లపల్లి రాజా యార్లగడ్డ శివ రామ ప్రసాద్ బహదూర్ తదితర మహనీయుల విగ్రహాలను ఏర్పాటు చేయాలని యార్లగడ్డ కోరారు.

## మత సామరస్యానికి ప్రతీక విజయవాడ నగరం

**●మైనార్టీల అభివృద్ధికి కృషి చేస్తానని ఎంపీ కేశినేని శివనాథ్ వెల్లడి**



విజయవాడ (చైతన్యరథం): మత సామరస్యానికి ప్రతీక విజయవాడ నగరం అని పార్లమెంటు సభ్యులు కేశినేని శివనాథ్ (చిన్ని) అన్నారు. అందులోనూ విజయవాడ పశ్చిమ నియోజకవర్గం సర్వమత సమ్మేళనంతో ఉంటుందన్నారు. పశ్చిమ నియోజకవర్గం 46వ డివిజన్ అలీనగర్లో మస్జిద్ ఏ అలీ మసీదుకు టీడీపీ బిసి విభాగం రాష్ట్ర నాయకులు గుర్రం కొండా నేతృత్వంలో నూతనంగా నిర్మించిన మసీదు ఆర్చిని పార్లమెంట సభ్యులు కేశినేని చిన్ని గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ శివనాథ్ మాట్లాడుతూ.... పశ్చిమ నియోజకవర్గంలో అన్ని కులాలు, మతాలు వారు కలసి ఉంటారని, మత సామరస్యంకు ప్రతీకగా ఉంటారన్నారు. గడచిన ఎంపీ ఎన్నికల్లో తనకు అత్యధిక మెజార్టీ వచ్చిందంటే విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలో ముస్లిం సోదర, సోదరీమణులే కారణమన్నారు. ముస్లింలకు ఏ సమస్య వచ్చినా తక్షణమే పరిష్కరించేలా చర్యలు తీసుకుంటానని తెలిపారు. పశ్చిమ నియోజకవర్గంలో విద్యాధరపురం, చిట్టినగర్లలో షాదీఖానాల అభివృద్ధికి వెంటనే చర్యలు తీసుకుంటానని, నిధులు కేటాయింపులు చేస్తానన్నారు. ఏ మసీదు అభివృద్ధికైనా తన సంపూర్ణ సహకారం అందిస్తానని వివరించారు. మత సామరస్యంను చాటుతూ తన డబ్బు వెచ్చించి టీడీపీ బీసీ నేత గుర్రం కొండ మసీదుకు ఆర్చి నిర్మాణం చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న, 46 డివిజన్ ప్రెసిడెంట్ పోతినీడు లోకేష్, 47 డివిజన్ ప్రెసిడెంట్ నాగోతి రామారావు, కార్యదర్శి ధనాల శ్రీను, 47a డివిజన్ జనరల్ సెక్రెటరీ కట్టా సాంబయ్య, మైనార్టీ నాయకులు షేక్ అర్షద్, ఫైజాన్, 52 డివిజన్ మాజీ కార్పొరేటర్ ఉమ్మడి చంటి, 45వ డివిజన్ టీడీపీ అధ్యక్షులు ప్రెసిడెంట్ పేరం సత్యనారాయణ 52 డివిజన్ ప్రెసిడెంట్ ఈగల్ సాంబ, 51 డివిజన్ అధ్యక్షులు కుంచం దుర్గారావు, నగరాలు కార్పొరేషన్ డైరెక్టర్ బెవర సాయిసుధాకర్, రెల్లి సంఘం నాయకురాలు తుపాకుల రమణమ్మ తదితరులు పాల్గొన్నారు.

# గెలుపు ఓటములకు అతీతంగా ప్రజలకోసం పోరాడే పార్టీ టీడీపీ

◆పార్టీపై విధేయత.. ప్రజలపై విశ్వాసంతో పనిచేయడమే నాయకత్వ లక్షణం

◆స్థానిక సంస్థలు ఎప్పుడొచ్చినా ప్రజాక్షేత్రంలో టీడీపీనే గెలవాలి

◆టీడీపీ కౌన్సిలర్ల సన్మాన కార్యక్రమంలో ప్రత్తిపాటి పుల్లారావు



చిలకలూరిపేట (చైతన్యరథం): పట్టణం నుంచి గెలుపొందిన టీడీపీ కౌన్సిలర్లు అందరూ ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకున్నారని, ప్రజాభిమానం... ఆదరణ పొందిన నాయకులను వారు ఎప్పుడూ గుర్తుంచుకుంటారని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. గడచిన స్థానిక సంస్థల ఎన్నికల్లో పట్టణం నుంచి తెలుగుదేశం కౌన్సిలర్లుగా గెలుపొంది, ప్రస్తుతం పదవీకాలం పూర్తయిన వారికి ఉగాది పండుగను పురస్కరించుకొని టీడీపీ పట్టణ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఏర్పాటుచేసిన సన్మాన కార్యక్రమానికి ప్రత్తిపాటి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.

**పదవులకు అతీతంగా స్థానిక ఎన్నికల్లో పార్టీ గెలుపుకై సమిష్టిగా పనిచేయండి..**

పురపాలికల్లో ప్రత్యేక అధికారుల పాలన వచ్చినప్పటికీ, కౌన్సిలర్లు ప్రజా సమస్యల పరిష్కారంలో మునుపటిలానే సమర్థంగా పనిచేయాలని, 5, 6 నెలల్లో రాబోయే స్థానిక సంస్థలను దృష్టిలో పెట్టుకొని ఇప్పటినుంచే పార్టీ గెలుపుకోసం సమిష్టిగా పనిచేయాలని ప్రత్తిపాటి సూచించారు. టీడీపీ తరుపున గెలిచి, గత ప్రభుత్వంలో నాటి పాలకుల అరాచకాలపై కౌన్సిలర్లు అందరూ ధైర్యంగా పోరాడారని ప్రత్తిపాటి కొనియాడారు. రాజకీయాల్లో గెలుపు ఓటములు, వేధింపులు.. కక్షసాధింపులు సహజమని, అన్నిటినీ తట్టుకొని మనల్ని ఆదరించిన పార్టీ, ప్రజలకోసం పనిచేయడమే నిజమైన నాయకత్వమని ప్రత్తిపాటి పేర్కొన్నారు. కష్టకాలంలో పార్టీని, ప్రజల్ని విడవకుండా నిలిచేవారే ఎప్పటికైనా రాజకీయాల్లో మనుగడ సాధించగలరని చెప్పారు. తాను అధికారంలో కంటే ప్రతిపక్షంలోనే ఎక్కువ సమయం ప్రజలకోసం నిలిచానని, ఉమ్మడి గుంటూరు జిల్లాలో పార్టీ పటిష్టత కోసం విరామం లేకుండా శ్రమించానని ప్రత్తిపాటి తెలిపారు. ప్రస్తుత కౌన్సిలర్ అభ్యర్థులే వచ్చే ఎన్నికల్లో పోటీ చేస్తారని, ఎవరూ అధైర్యపడాల్సిన పనిలేదని ప్రత్తిపాటి భరోసా ఇచ్చారు. పార్టీల గుర్తులతో, పార్టీలతో సంబంధం లేకుండా జరిగే ప్రతి ఎన్నికలో టీడీపీ విజయమే లక్ష్యంగా అందరూ కష్టపడి పనిచేయాలని ప్రత్తిపాటి సూచించారు.

# నిరుద్యోగులకు నిజమైన ఉగాది కానుక

◆10,060 పోస్టులతో జాబ్ క్యాలెండర్ విడుదల చేసిన మంత్రి లోకేష్‌కు ఎమ్మెల్యే గళ్ళా మాధవి కృతజ్ఞతలు



గుంటూరు (చైతన్యరథం): ఉగాది పండుగ సందర్భంగా నిరుద్యోగ యువతకు మంత్రి నారా లోకేష్ జాబ్ క్యాలెండర్ విడుదల చేయడం హర్షణీయమని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి పేర్కొన్నారు. గురువారం నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ... సీఎం చంద్రబాబు నాయకత్వంలో, మంత్రి లోకేష్ చొరవతో ఒక వైపు రాష్ట్రానికి కొత్త పరిశ్రమలను తీసుకువస్తూ, మరో వైపు జాబ్ క్యాలెండర్ ద్వారా యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నారని పేర్కొన్నారు. జాబ్ క్యాలెండర్‌లో ముఖ్యంగా విద్య, పోలీస్ శాఖలకు అధిక ప్రాధాన్యం ఇవ్వడం ప్రభుత్వ సంకల్పాన్ని స్పష్టంగా చూపిస్తోందన్నారు. గత వైసీపీ ప్రభుత్వంపై విమర్శలు గుప్పించిన ఎమ్మెల్యే, ప్రతి ఏడాది జాబ్ క్యాలెండర్ ఇస్తామని చెప్పి జగన్‌రెడ్డి యువతను మోసం చేశారని, కమిషన్ల కోసం ఉన్న పరిశ్రమలను కూడా రాష్ట్రం నుంచి వెళ్లగొట్టారని ఆరోపించారు. దీంతో నిరుద్యోగ యువత తీవ్రంగా నష్టపోయిందన్నారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చే దిశగా కట్టుబడి పనిచేస్తోందని, నిరుద్యోగులకు నారా లోకేష్ పెద్దన్నలా అండగా నిలుస్తున్నారని తెలిపారు. 2026 జాబ్ క్యాలెండర్ విడుదల ద్వారా యువత ఆశలకు అనుగుణంగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని, ఇది కూటమి ప్రభుత్వ నిబద్ధతకు నిదర్శనమని చెప్పారు. రాష్ట్రంలో 10,060 ఉద్యోగాల భర్తీకి జాబ్ క్యాలెండర్ విడుదల కావడం శుభపరిణామమని, కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రెండు సంవత్సరాల్లో సుమారు 30 వేల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేసినట్లు తెలిపారు. గత వైసీపీ హయాంలో జాబ్ క్యాలెండర్ హామీ అమలు కాకపోవడం వల్ల యువత నష్టపోయిందని విమర్శించారు. యువగళం పాదయాత్రలో ఇచ్చిన ప్రతి హామీని నారా లోకేష్ అమలు చేస్తున్నారని, యువత తమకు లభిస్తున్న ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే గళ్ళా మాధవి పిలుపునిచ్చారు. ఈ జాబ్ క్యాలెండర్ విడుదలతో నిరుద్యోగులకు నిజమైన ఉగాది పండుగ వచ్చిందని పేర్కొన్నారు.

# యువగళం హామీలు నెరవేరుస్తున్న కూటమి ప్రభుత్వం

◆బొల్లా బ్రహ్మనాయుడు అసత్య ప్రచారాలు మానాలి : ప్రభత్వు చీఫ్ విప్ జీవీ



వినుకొండ (చైతన్యరథం): యువగళం పాదయాత్రలో నారా లోకేష్ ఇచ్చిన ప్రతి ఒక్క హామీని కూటమి ప్రభుత్వం అమలు చేస్తుందని ప్రభుత్వం జీవి ఆంజనేయులు అన్నారు. పట్టణంలోని చీఫ్ విప్ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు మాట్లాడారు. ఉగాది కానుకగా రాష్ట్ర ప్రభుత్వ జాబ్ క్యాలెండర్‌ను ఆవిష్కరించినట్లు తెలిపారు. ఈ జాబ్ క్యాలెండర్ ద్వారా ఉన్నత విద్య విభాగంలో 1500 పోస్టులు, గ్రూప్-1, గ్రూప్-2, హోమ్ శాఖ, పాఠశాల మరియు ఇంటర్ విద్య శాఖల ద్వారా మొత్తం 10,060 పోస్టులను భర్తీ చేయనున్నట్లు ఆయన వెల్లడించారు. యువతకు ఉపాధి కల్పనలో ప్రభుత్వం ఇచ్చిన హామీలను నిలబెట్టుకుంటోందని స్పష్టం చేశారు. యువగళం పాదయాత్రలో ఇచ్చిన హామీల మేరకు నారా లోకేష్ చెప్పిన విధంగా ఇప్పటికే 6,25,300 ఉద్యోగాలు కల్పించామని జీవీ ఆంజనేయులు తెలిపారు. అదేవిధంగా మెగా డీఎస్సీ ద్వారా 16,500 పోస్టులను భర్తీ చేసినట్లు పేర్కొన్నారు. రాష్ట్రానికి దావోస్‌లో జరిగిన పెట్టుబడుల సదస్సులో రూ.23 లక్షల కోట్ల పెట్టుబడులు ఆకర్షించామని, రాష్ట్ర అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, నారా లోకేష్ సమిష్టిగా కృషి చేస్తున్నారని అన్నారు. గత ప్రభుత్వం రూ.9.70 లక్షల కోట్ల అప్పులు చేసినప్పటికీ, ఆ అప్పులకు వడ్డీలు చెల్లిస్తూ అభివృద్ధి మరియు సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తున్నామని తెలిపారు. జాబ్ క్యాలెండర్‌ను దృష్టిలో పెట్టుకుని నిరుద్యోగ యువత పోటీ పరీక్షలకు సిద్ధం కావాలని జీవీ ఆంజనేయులు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా శ్రీ పరాభవనామ సంవత్సర ఉగాది పర్వదినం, రంజాన్ పండుగల శుభాకాంక్షలను ప్రజలకు తెలియజేశారు.

**బొల్లా అసత్య ప్రచారాలు మానాలి..**

ఐదేళ్లు వైసిపి పాలనలో అసత్య ప్రచారాలు చేసిన బొల్లా బ్రహ్మనాయుడుకు నియోజవర్గ ప్రజలు తగిన విధంగా బుద్ధి చెప్పారని, పద్ధతి మార్చుకొని అసత్య ప్రచారాలు చేయటం మానుకుంటే మంచిదని ప్రభుత్వ చీఫ్ విప్, ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు హెచ్చరించారు. వినుకొండలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో జీవి మాట్లాడుతూ... ప్రతిపక్ష నాయకుడు బ్రహ్మనాయుడు చేస్తున్న అసత్య ప్రచారాలపై ఆయన మండిపడ్డారు. వైసీపీ ప్రజలను తప్పుదారి పట్టించేలా అసత్య ప్రచారం చేస్తోందని ఆరోపించారు. వైసీపీ ప్రభుత్వం హయాంలో ఒక్క రైతుని కూడా ఆదుకోలేదని ప్రశ్నించిన జీవీ ఆంజనేయులు, రైతుల వద్ద నుంచి ధాన్యం కొనుగోలు చేసి నెలల తరబడి డబ్బులు చెల్లించలేదని విమర్శించారు. అబద్ధాలు చెప్పడంలో వైసీపీ నాయకుడు బొల్లా బ్రహ్మ నాయుడు ముందుంటారని వ్యాఖ్యానించారు.

"మీరు నీతులు చెప్పడం దొంగే దొంగ అన్నట్టుంది" అంటూ ప్రతిపక్షాలపై విమర్శలు గుప్పించారు. మొక్కజొన్న రైతులను కూడా ప్రభుత్వం ఆదుకుంటుందని, రైతులకు అవసరమైన మద్దతు అందిస్తామని తెలిపారు. అదేవిధంగా, పల్నాడు జిల్లాలో 50 వేల ఎకరాల్లో హార్టికల్చర్ పంటలను ప్రోత్సహించేందుకు తాను ప్రయత్నిస్తున్నానని జీవీ తెలిపారు. వైసీపీ హయాంలో రైతులకు జరిగిన నష్టాన్ని ప్రస్తుత కూటమి ప్రభుత్వం భర్తీ చేస్తుందని స్పష్టం చేశారు. పల్నాడు జిల్లాకు హామీలు ఇచ్చిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఐదేళ్ల పాటు వైసీపీ అసత్య ప్రచారాలను విని ప్రజలు తగిన సమాధానం ఇచ్చారని జీవీ ఆంజనేయులు అన్నారు. కార్యక్రమంలో టీడీపీ పట్టణ అధ్యక్షుడు బొంకూరి రోశయ్య, టీడీపీ నాయకులు పెమ్మసాని నాగేశ్వరావు, పీవీ సురేష్, వెంకట నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# బాబు వచ్చారు.. జాబ్ వచ్చింది : ఎమ్మెల్యే నసీర్ హర్షం

◆మంత్రి నారా లోకేశ్ యువగళంలో ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారు

◆10 వేలకుపైగా పోస్టులతో జాబ్ క్యాలెండర్ హర్షణీయం



గుంటూరు (చైతన్యరథం): యువగళం పాదయాత్రలో యువనేత, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ చెప్పిన హామీ మేరకు ప్రతి ఏటా జాబ్ క్యాలెండర్ ఇస్తూ మడమతిప్పని ప్రభుత్వమని నిరూపించుకున్నారని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే, అసెంబ్లీ మైనారిటీస్ కమిటీ చైర్మన్ నసీర్ అన్నారు. ఈ మేరకు గురువారం విడుదల చేసిన ఓ ప్రకటనలో ఎమ్మెల్యే నసీర్ సీఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. తెలుగు నూతన సంవత్సరం సందర్భంగా నిరుద్యోగులకు తీపి కబురు తీసుకొచ్చారని పేర్కొన్నారు. ఈ ఏడాది యువత జీవితాలు కాంతిమయంగా కావాలని కోరుకుంటున్నానని పేర్కొన్నారు.

10,060 పోస్టులతో జాబ్ క్యాలెండర్ విడుదలైందని, ఉన్నత విద్యాశాఖలో 1,500 పోస్టుల భర్తీకి మే 15న నోటిఫికేషన్ విడుదల చేయబోతున్నారని తెలిపారు. 91 గ్రూపు-1పోస్టులకు, హోం శాఖలో 2,778 పోస్టులకు ఆగస్టు 15న, విశ్వవిద్యాలయాల్లో అధ్యాపక పోస్టులు, 750 గ్రూపు-2 పోస్టులకు, 503 ఏఈఈ పోస్టులకు, ఇతరత్రా 506 పోస్టులకు సెప్టెంబరు 15న, పాఠశాల, ఇంటర్ విద్యకు చెందిన 3,004 పోస్టులకు అక్టోబరు 15న నోటిఫికేషన్ విడుదల చేయనుండటం సంతోషకరమన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో డీఎస్సీ పేరిట నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడారని ఎమ్మెల్యే నసీర్ విమర్శించారు. సీఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే 16 వేలకుపైగా టీచర్ పోస్టులు భర్తీ చేశామని వెల్లడించారు. దీంతోపాటు ఇంటికో పారిశ్రామికవేత్తను తయారు చేసేందుకు, నిరుద్యోగుల యువతకు అపారమైన అవకాశాలు సృష్టించేందుకు లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులు రాష్ట్రానికి తీసుకొస్తున్నారని వివరించారు. ఇటు ఉద్యోగావకాశాలు కల్పించడంతోపాటు వృత్తి నైపుణ్య శిక్షణలోనూ ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటుందని చెప్పారు. నిరుద్యోగులకు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ కలలను నెరవేర్చుకోవాలని ఆకాంక్షించారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు



వేమూరు (చైతన్యరథం): ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి భట్టిప్రోలు మండలం భట్టిప్రోలు గ్రామానికి చెందిన దారం అన్వేష్, భట్టిప్రోలు మండలం, అల్లమూడి గ్రామానికి చెందిన కనపర్తి నాగమణి అనారోగ్యంతో ప్రైవేట్ ఆసుపత్రిలో చేరారు. వైద్యానికి అవసరమైన ఖర్చుల నిమిత్తం లెటర్ అఫ్ క్రెడిట్ చికిత్స కోసం బిల్‌ని వేమూరు నియోజక వర్గ శాసనసభ్యులు నక్కా ఆనందబాబు వారి రిఫరెన్స్ లెటర్ ద్వారా CMRF కార్యాలయానికి పంపించారు. తదుపరి ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి LOC రూపంలో దారం అన్వేష్‌కి రూ.1,33,430, కనపర్తి నాగమణికి రూ.71,285 మొత్తం రూ.2,04,715 మంజూరు చేశారు. మంజూరు అయిన మొత్తాన్ని వారి కుటుంబ సభ్యులకు LOC రూపంలో అందజేశారు.

# యానాదుల అభివృద్ధికి నిధులివ్వండి

## జాతీయ ఎస్టీ కమిషన్ చైర్మన్ ఆర్యను కోరిన సోమిరెడ్డి




నెల్లూరు, (చైతన్యరథం): జిల్లా గిరిజనుల దుర్భర పరిస్థితులను జాతీయ ఎస్టీ కమిషన్ చైర్మన్ ఆంతర్ సింగ్ ఆర్య దృష్టికి సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి తీసుకెళ్లారు. జిల్లా పరిషత్ కార్యాలయంలో ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి పలు సమస్యలను వివరించారు. ఈ సందర్భంగా సోమిరెడ్డి మాట్లాడుతూ, జిల్లా జనాభాలో సుమారు 16 శాతం గిరిజనులు ఉన్నప్పటికీ, వారు ప్రాథమిక సౌకర్యాలకు కూడా నోచుకోని పరిస్థితి నెలకొన్నదని తెలిపారు. అనేక మందికి ఆధార్ కార్డులు కూడా లేవని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత సర్వేపల్లి నియోజకవర్గంలో ప్రత్యేక గ్రీవెన్స్ కార్యక్రమాలు నిర్వహించి 3 వేల మందికి ఆధార్ కార్డులు అందించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమం స్ఫూర్తితో అప్పటి కలెక్టర్ ఆనంద్ జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక డ్రైవ్ చేపట్టి సుమారు 11 వేల మందికి ఆధార్ కార్డులు జారీ చేయించినట్లు వెల్లడించారు. గిరిజనుల జీవనోపాధి మెరుగుపరిచేందుకు సర్వేపల్లి నియోజకవర్గంలో ప్రత్యేక చర్యలు తీసుకున్నామని, 11 గిరిజన కాలనీలను పామాయిల్ కంపెనీలకు దత్తత ఇచ్చినట్లు తెలిపారు. టీపీ గూడూరు మండలం మల్లికార్జునపురంలో 280 గిరిజన కుటుంబాలను కూడా ఒక సంస్థ దత్తత తీసుకున్నట్లు పేర్కొన్నారు. 'తల్లికి వందనం' పథకం అమలు వల్ల గిరిజనులు తమ పిల్లలను పాఠశాలలకు పంపేందుకు ముందుకు వస్తున్నారని చెప్పారు. అలాగే, ఐటీడీఏ పాడేరు, రంపచోడవరం ప్రాంతాల్లో అమలవుతున్న గిరిజన సంక్షేమ పథకాలను నెల్లూరు ఐటీడీఏ పరిధిలోనూ అమలు చేయాలని చైర్మన్‌ను కోరారు. జిల్లాలో దుర్భర పరిస్థితుల్లో జీవిస్తున్న యానాదులను పీవీటీజీ పరిధిలో చేర్చి, వారి అభివృద్ధికి అవసరమైన నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. కేంద్ర ప్రభుత్వం గిరిజనుల కోసం అమలు చేస్తున్న పథకాలను మైదాన ప్రాంతాల్లో నివసిస్తున్న గిరిజనులకు కూడా వర్తింపజేయాలని సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి కోరారు.



# ఇఫ్తార్ విందులో మునిసిపల్ మంత్రి నారాయణ

## మసీదు అభివృద్ధికి భారీ విరాళం.. ముస్లిం సోదరుల హర్షం

నెల్లూరు (చైతన్యరథం): నెల్లూరు నగరం 48వ డివిజన్‌లోని ఖతీజా మసీదులో నిర్వహించిన ఇఫ్తార్ విందులో రాష్ట్ర మంత్రి నారాయణ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అబ్దుల్ అజీజ్, డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్, వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి, ఇంతియాజ్‌తో కలిసి మంత్రి ముస్లిం సోదరులతో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి, అందరికీ ముందస్తు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మసీదులో సోలార్ యూనిట్ ఏర్పాటు కోసం మంత్రి 5 లక్షల విరాళాన్ని ప్రకటించారు. అనంతరం మౌజాంలు, ఇమామ్‌లకు రంజాన్ తోఫాతో పాటు నూతన వస్త్రాలు, రూ. 10 వేల నగదును అందజేశారు. మసీదు అభివృద్ధికి ముస్లింల సంక్షేమానికి మంత్రి చూపుతున్న చొరవపై ముస్లిం సోదరులు హర్షం వ్యక్తం చేస్తూ ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.

# సంక్షేమానికి చిరునామా సీఎం చంద్రబాబు పాలన

## కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి



కోవూరు (చైతన్యరథం): కూటమి ప్రభుత్వ 20 నెలల పరిపాలనను అభివృద్ధి సంక్షేమాలకు చిరునామాగా ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి అభివర్ణించారు. నెల్లూరు నగరం మాగుంట లేఔట్ లోని ఆమె నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కోవూరు నియోజకవర్గ ప్రజానీకానికి ఉగాది, రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఉగాది కానుకగా ప్రభుత్వం జాబ్ క్యాలెండర్ విడుదల చేసిన సందర్భాన్ని పురస్కరించుకుని ఆమె మాట్లాడుతూ యువతకు 20 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోనికి వచ్చిన 20 నెలల్లోనే 6 లక్షలు28 వేల 347 ఉద్యోగ అవకాశాలు కల్పించిన విషయాన్ని ఈ సందర్భంగా ఆమె ప్రస్తావించారు. రానున్న రోజులలో రాష్ట్రంలో 23 లక్షల కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు పారిశ్రామికవేత్తలు ప్రభుత్వంతో ఒప్పందం చేసుకున్నారని తద్వారా 25 లక్షల ఉద్యోగ అవకాశాలు వచ్చే అవకాశం ఉందన్నారు. కూటమి ప్రభుత్వ పాలనలో అమలు చేసిన తల్లికి వందనం, స్త్రీ శక్తి, మత్స్యకార భరోసా, అన్నదాత సుఖీభవ పథకాలతో ప్రజలకు ఎంతో లబ్ధి చేకూరిందని కొనియాడారు. మానవతా దృక్పథంతో ఒక్క కోవూరు నియోజకవర్గంలోనే ద్వారా దాదాపు మంది అనారోగ్య బాధితులకు 8 కోట్లు ఆర్థిక సహాయం చేసినట్లు ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డిపేర్కొన్నారు. సంక్షేమం అభివృద్ధి సమపాళ్లలో అమలు చేయగల సామర్థ్యం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు మాత్రమే ఉందని ఆమె కూటమి ప్రభుత్వ పాలను ప్రశంసించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మెగా డీఎస్సీ ప్రకటించి భారీగా టీచర్ పోస్టులను భర్తీ చేయడమే కాకుండా మరోసారి డీఎస్సీ ద్వారా 3 వేల జూనియర్ లెక్చరర్ పోస్టుల భర్తీ కోసం చేస్తున్న ప్రయత్నాలను ఆమె వివరించారు. పరిపాలనలో అతి కీలకమైన గ్రూప్-1, గ్రూప్-2 ఉద్యోగాల కోసం దాదాపు 600 పోస్టులతో పాటు శాంతిభద్రతల పరిరక్షణ కోసం 1 వెయ్యి మంది పోలీస్ కానిస్టేబుల్, 400 మంది ఎక్సైజ్ కానిస్టేబుల్ పోస్టుల భర్తీకి ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం నిరుద్యోగ యువత పాలిట వరమని ఆమె ప్రభుత్వం నిర్ణయాన్ని స్వాగతించారు. జాబ్ క్యాలెండర్ అంటే కేవలం ప్రకటన మాత్రమే కాదని అది నిరుద్యోగుల ఉపాధి కల్పనకు ఒక భరోసా అన్న విషయాన్ని కూటమి ప్రభుత్వం ఆచరణలో అమలు చేసిందని కొనియాడారు.

# గిరిజన పాఠశాలకు నిధులిస్తా

## జాతీయ ఎస్టీ కమిషన్ చైర్‌పర్సన్ ఆర్య

నెల్లూరు (చైతన్యరథం): పర్యటనకు వచ్చిన జాతీయ ఎస్టీ కమిషన్ చైర్ పర్సన్ అంతర్ సింగ్ ఆర్యను నెల్లూరు జెడ్పీ కార్యాలయంలో టీడీపీ నాయకుడు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని దర్గామిట్టలో ట్రైబల్ వెల్ఫేర్ బాలికల రెసిడెన్షియల్ స్కూల సమస్యను ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. బాలికలకు చదువుకునేందుకు ఎంతో ఉపయోగపడే ఈ రెసిడెన్షియల్ స్కూల్‌లో తరగతి గదులు నిర్మించేందుకు, మరిన్ని వసతులు కల్పించేందుకు నిధులు మంజూరు చేయవలసిందిగా అంతర్ సింగ్ ఆర్యను కోరారు. అందుకు జాతీయ ఎస్టీ కమిషన్ చైర్పర్సన్ అంతర్ సింగ్ ఆర్య సానుకూలంగా స్పందించారు.



# సింగపూర్ తరహాలో నెల్లూరు అభివృద్ధి

## నగరంలో పురపాలక మంత్రి డాక్టర్ నారాయణ సుడిగాలి పర్యటన

నెల్లూరు (చైతన్యరథం): ప్రశాంతమైన నెల్లూరులో గతపాలకులు అశాంతి నెలకొల్పి వెళ్లారని రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖా మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ ఆరోపించారు. వైఎస్సార్సీపీ పాలనలో పెరిగిన క్రైమ్ రేట్‌కు కళ్లెం వేసే దిశగా అడుగులు వేస్తున్నామన్నారు. 1300 సీసీ కెమెరాలతో నిఘా ఏర్పాటు చేసి నేరనియంత్రణ చేస్తామన్నారు. ఉగాది పర్వదినం సందర్భంగా గురువారం మూలాపేట అంకమ్మ తల్లిని రాష్ట్ర పురపాలక మరియు పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్పొంగూరు నారాయణ దర్శించుకున్నారు. స్థానిక మిత్రమండలి ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని మంత్రి ప్రారంభించారు. అనంతరం నగరవ్యాప్తంగా సుడిగాలి పర్యటన చేశారు. వెంకన్న కాలువ, ఎల్లికాలువ, రామిరెడ్డి రేవులపాటి కెనాల్ ఆధునీకరణ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ జూన్ 12 కల్లా నెల్లూరును ఒక అద్భుతమైన 'గ్రీన్ సిటీ'గా మారుస్తామన్నారు. సీఎం చంద్రబాబు నాయుడి మార్గదర్శకత్వంలో సింగపూర్, సౌత్ కొరియా తరహా అభివృద్ధిని ఇక్కడ అమలు చేస్తూ 50 వేల చెట్ల లక్ష్యంతో ప్రతి ఐదు మీటర్లకు ఒక మొక్కను నాటుతూ పచ్చదనానికి కేరాఫ్ అడ్రస్‌గా నగరాన్ని తీర్చిదిద్దుతున్నామన్నారు. ముంపు ముప్పును శాశ్వతంగా తొలగించేలా 15 కాలువల పనులను వేగవంతం చేయడమే కాకుండా, దుమ్ము లేని నగరంగా మార్చేందుకు స్పెషల్ డ్రైవ్స్ చేపట్టామన్నారు. ప్రజల భద్రత కోసం 1300 సీసీ కెమెరాలతో నగరాన్ని నిఘా నీడలోకి తెస్తూ, గత ప్రభుత్వ పాలనతో పెరిగిన క్రైమ్ రేటును ఉక్కుపాదంతో అణిచివేస్తామని మంత్రి నారాయణ పేర్కొన్నారు. ప్రతి ఇంటికీ మంచినీటి కొళాయితో పాటు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పూర్తి చేసి ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చి నెల్లూరును ఆదర్శ నగరంగా నిలబెట్టబోతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ నందన్, మేయర్ సుజాత అశోక్, డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ తాళ్ళపాక అనూరాధ, మాజీ జెడ్పిటిసి విజేతా రెడ్డి, కార్పొరేటర్ కరీముల్లా, టీడీపీ నేతలు అన్నంగి ప్రసాద్, మనోహర్, మొయినుద్దీన్, కాలేషా, అంకమ్మ ఆలయ మిత్రమండలి చైర్మన్ కొర్రా లోహిత్, ఎర్రంశెట్టి సుధీర్, సతీష్, రాజు తదితరులు పాల్గొన్నారు.





# ఒంటిమిట్ట రాములోరి కళ్యాణానికి ఆహ్వానం

## గవర్నర్ నజీర్, ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసిన ఆలయ ప్రతినిధులు



ఒంటిమిట్ట (చైతన్యరథం): శ్రీ కోదండరామ స్వామి ఆలయంలో శ్రీరామ నవమి వార్షిక బ్రహ్మోత్సవాలు జరగనున్నాయి. ఇందులో భాగంగా ఏప్రిల్ 1న జరిగే సీతారాముల కల్యాణోత్సవానికి హాజరు కావాలని రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును తితిదే అధికారులు గురువారం ఆహ్వానించారు. తితిదే అదనపు ఈవో వెంకయ్య చౌదరి ఆధ్వర్యంలో అధికారులు, ఒంటిమిట్ట రామయ్య క్షేత్రం అర్చకులు.. విజయవాడలో గవర్నర్, సీఎంను కలిసి రాములోరి పెళ్లి ఆహ్వాన పత్రికను అందజేశారు. డిప్యూటీ ఈవో శివప్రసాద్, ఏఈవో బాలరాజు, అర్చకులు వీణా రాఘవాచార్యులు, ఎ. శ్రావణ్ కుమార్ ఉన్నారు.



# ఒంటిమిట్ట దేవాలయానికి కిరీటాల బహూకరణ

ఒంటిమిట్ట (చైతన్యరథం): ఒంటిమిట్ట శ్రీ కోదండరామ స్వామి ఆలయంలో శ్రీ సీతారాముల ఉత్సవమూర్తులకు ఓ దాత కిరీటాలు బహూకరించారు. హైదరాబాద్ లోని అమీర్పేటకు చెందిన దాత కల్వాకం క్రాంతి కుమార్ రూ. 65 వేలు విలువ చేసే బంగారు పూత పొదిగిన కిరీటాలను కానుకగా బహూకరించారు. ఈ కిరీటాలను తమిళనాడులోని కుంభకోణంలో తయారుచేయించామని అన్నారు. రామయ్య క్షేత్రానికి దాత క్రాంతి కుమార్ కుటుంబసభ్యులతో కలిసి వచ్చి అర్చకులకు కిరీటాలను సమర్పించారు. ఈ సందర్భంగా అర్చకులు దాతలను ఆలయ మర్యాదలతో సత్కరించి వేదాశీర్వచనం చేశారు.

# దివ్యాంగుల అభివృద్ధి, సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం కృషి

## దర్శి టీడీపీ ఇన్చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి వెల్లడి

దర్శి (చైతన్యరథం): దివ్యాంగుల అభివృద్ధి, సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం నిరంతరం పాటుపడుతుందని దర్శి టీడీపీ ఇన్చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఐటీ విద్యాశాఖమాత్యులు నారా లోకేష్ దివ్యాంగుల అభివృద్ధికి చేస్తున్న కృషిలో భాగమే నేడి ఈ దివ్యాంగ శక్తి పథకం ఉచిత బస్ ప్రయాణం అన్నారు. ఈ పథకం ప్రారంభం సందర్భంగా ఆమె మాట్లాడారు. దివ్యాంగులు సమాజంలో ఆర్థికంగా అభివృద్ధి చెందాలని స్వశక్తిగా బతకాలని అన్ని రంగాల్లో రాణించాలని సమాజంలో ఎక్కడా వెనుకబడకుండా పరిగెత్తాలని ఆర్టీసీ ఉచిత బస్ ప్రయాణాన్ని అందించారన్నారు. దివ్యాంగులతో పాటు సహాయకులకు కూడా 50 శాతం రాయితీ అందజేయడం ఒక చారిత్రాత్మక నిర్ణయం అన్నారు. 21 నెలల్లో కూటమి ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం ఎన్నో కార్యక్రమాలు చేపట్టింది. లి ఇవాళ ప్రారంభించిన ఈ దివ్యాంగ శక్తి పథకం ఎంతో సంతృప్తిని, సంతోషాన్ని కలిగిస్తోందన్నారు. పొదిలి డిపో మేనేజర్ కలిసి ఈ పథకాన్ని ప్రారంభించి మీతో ప్రయాణించటం నాకు సంతృప్తిని ఇచ్చిందన్నారు. దివ్యాంగులు అంటే విభిన్న ప్రతిభావంతులు, సమస్యను అధిగమించి విజయాలు సాధించే శక్తి ఉన్న వాళ్లు. గతంలో చేయూత కార్యక్రమం ద్వారా దివ్యాంగులకు సహాయం చేశామన్నారు. దివ్యాంగులకు పింఛను కింద రూ. 6 వేలు ఇస్తున్న ఏకైక ప్రభుత్వం ఇదే. లి రూ. 500 ఉండే దివ్యాంగుల పెన్షన్ ను రూ. 6 వేలకు పెంచి ఇస్తున్నామన్నారు. తీవ్ర ఆరోగ్య ఇబ్బందుల్లో ఉండే వారికి రూ. 10 వేలు, మంచానికి పరిమితమైన వారికి రూ. 15 వేలు ఇస్తున్నాం. లి రూ. 33 వేలు ఏటా పింఛన్ల కోసం ఖర్చు చేస్తున్నామన్నారు. ఇప్పుడు బస్సుల్లో దివ్యాంగులకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్నామన్నారు.





# మెలకువలు పాటిస్తేనే వ్యవసాయంలో లాభాలు

## రైతులకు రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత సూచన

రాప్తాడు (చైతన్యరథం): వ్యవసాయంలో ఎప్పటికప్పుడు పరిస్థితులు తెలుసుకుంటూ మెలకువలు పాటిస్తేనే మంచి దిగుబడులు, లాభాలు ఉంటాయని ఎమ్మెల్యే పరిటాల సునీత రైతులకు సూచించారు. రామగిరి మండల కేంద్రంలో ఆమె రైతన్న-మీ కోసం కార్యక్రమంలో పాల్గొన్నారు. పలువురు రైతుల ఇళ్ల వద్దకు వెళ్లి వ్యవసాయానికి సంబంధించిన అవగాహన కరపత్రాలను అందజేశారు. ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలు, అలాగే రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ఆమె వివరించారు. ప్రస్తుతం ఏ పంటలు సాగు చేస్తున్నారు.. పంటలు ఏ దశలో ఉన్నాయి.. దిగుబడులు ఎలా ఉన్నాయి.. వ్యవసాయాధికారులు మీకు అందుబాటులో ఉంటున్నారా లేదా వంటి అంశాల గురించి తెలుసుకున్నారు. గతంలో లాగా మూస పద్ధతిలో వ్యవసాయం చేసి చాలా మంది నష్టపోతున్నారని ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత అన్నారు. ప్రస్తుతం ఏ పంట వేస్తే నీరు సరిపోతుంది.. దిగుబడులు ఏ నేలలో వస్తాయి.. దిగుబడులకు తగిన విధంగా లాభాలు ఉంటాయా లేదా వైరస్ లు వంటివి సోకితే ఎలాంటి మందులు వాడాలి వంటి పూర్తి అవగాహనతో వ్యవసాయం చేయాలన్నారు. అధికారులు సిబ్బంది కూడా రైతులకు అందుబాటులో ఉండి తగిన సూచనలు సలహాలు ఇవ్వాలన్నారు. అధికారులు స్పందించకపోతే.. స్థానిక నాయకుల ద్వారా తమ దృష్టికి తీసుకురావాలన్నారు. ఇప్పటికే అన్నదాత సుఖీభవ ద్వారా రైతులకు 20వేలు ప్రభుత్వం ఇచ్చిందని.. విత్తనాలు, ఎరువులు వంటివి కూడా సబ్సిడీపై ఇస్తోందని ఎమ్మెల్యే సునీత వివరించారు.

# నాణ్యమైన భోజనం.. పరిసరాల పరిశుభ్రత అమలు కావాలి

## మంత్రి సవిత ఆదేశం

పెనుకొండ (చైతన్యరథం): నియోజకవర్గం పెనుకొండ మండలశీలోని రాంపురం ఎంజెపి పాఠశాలను రాష్ట్ర బీసీ సంక్షేమ, చేనేత జౌళి శాఖల మంత్రి సవిత సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనం నాణ్యతను పరిశీలించి, భోజనాన్ని స్వయంగా రుచి చూసి పిల్లలకు వడ్డిస్తూ వారితో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు తమకు పోషకాలతో కూడిన నాణ్యమైన భోజనం అందుతున్నదని తెలిపారు. అనంతరం మంత్రి సవిత విద్యార్థులకు పండ్లు పంపిణీ చేశారు. తరువాత పాఠశాల పరిసరాలను పరిశీలించిన మంత్రి, వాటిని శుభ్రంగా ఉంచుకోవాలని పాఠశాల సిబ్బందిని ఆదేశించారు.



# మంత్రి నారాయణ కుటుంబం చొరవతో నిరుపేదలకు కార్పొరేట్ వైద్యం



నెల్లూరు (చైతన్యరథం): నగరంలోని పేదల ఏరియాల్లో గత 12 రోజులుగా నిర్వహిస్తున్న ఉచిత వైద్య శిబిరాల ద్వారా పేదలకు కార్పొరేట్ వైద్యాన్ని మంత్రి నారాయణ కుటుంబం ఉచితంగా అందిస్తోంది. ఇప్పటివరకు 12 చోట్ల నిర్వహించిన శిబిరాల్లో 1316 మందికి పరీక్షలు చేయగా, 716 మందికి కంటి అద్దాలు అవసరమని గుర్తించారు..ఇందులో భాగంగా తొలి విడతలో 230 మందికి మంత్రి నారాయణ, ఆయన కుమార్తె షరణి, అల్లుడు గంటా రవితేజ ఉచితంగా అద్దాలను పంపిణీ చేశారు. రాబోయే రెండేళ్లలో నగరంలో 48 వేల మందికి పరీక్షలు నిర్వహించడమే లక్ష్యమని, అవసరమైన వారికి ఉచితంగా శస్త్రచికిత్సలు చేసి, సొంత వాహనాల్లోనే ఇంటికి చేర్చుతామని మంత్రి ప్రకటించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కమిషనర్ నందన్, మేయర్ సుజాతా అశోక్, డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్, టీడీపీ నేత వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి, సంక్రాంతి కళ్యాణ్, లెక్కల వెంకారెడ్డి, విజయమ్మ, మాజీ జెడ్పిటీసీ విజేతా రెడ్డి పాల్గొన్నారు.



బోస్టన్‌లో ఘనంగా

# ఉగాది సంబరాలు

- తెలుగు సంస్కృతికి నీరాజనం పట్టిన ప్రవాసాంధ్రులు
- సందడి చేసిన 700 మంది తెలుగు ప్రజలు
- ప్రధాన ఆకర్షణగా 'బ్యాండ్ కాప్రిసియో' మ్యూజికల్ కాన్సర్ట్

**బోస్టన్, మాసచుసెట్స్:** గ్రేటర్ బోస్టన్ తెలుగు అసోసియేషన్ (TAGB) ఆధ్వర్యంలో ఉగాది కన్నుల పండువగా జరిగింది. స్థానిక రెంథమ్ కింగ్ ఫిలిప్ హైస్కూల్ వేదికగా జరిగిన సంబరాలకు సుమారు 700 మందికి పైగా తెలుగు వారు హాజరై సందడి చేశారు. మన సంస్కృతి, సంప్రదాయాలు ప్రతిబింబించేలా సాగిన ఉత్సవం ప్రవాసాంధ్రులను విశేషంగా ఆకట్టుకుంది.

**హోరెత్తించిన 'బ్యాండ్ కాప్రిసియో'**

ఉగాది సంబరాల్లో హైదరాబాద్‌కు చెందిన ప్రముఖ 'బ్యాండ్ కాప్రిసియో' మ్యూజికల్ కాన్సర్ట్ ప్రధాన ఆకర్షణగా నిలిచింది. ఏకానాథ్ బృందం ఆలపించిన పాటలు, కీబోర్డ్, గిటార్, పెర్కషన్ వాయిద్యాల హోరుతో సభికులంతా ఉత్సాహంతో ఊగిపోయారు. సుమారు 900 నిమిషాల పాటు సాగిన ఈ సంగీత విభావరి బోస్టన్ తెలుగు వారిని మంత్రముగ్ధులను చేసింది.

**అలరించిన సాంస్కృతిక ప్రదర్శనలు**

సంగీత విభావరికి ముందు జరిగిన సాంస్కృతిక కార్యక్రమాల్లో సుమారు 200 మంది స్థానిక కళాకారులు 43 రకాల ప్రదర్శనలతో మెప్పించారు. పిల్లలు, పెద్దల కోసం నిర్వహించిన 'పద్యాల పోటీలు' ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. పద్య ఆరంభ మణి, పద్య కుశల, పద్య ప్రవీణ, పద్య విశారద వంటి విభాగాల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. హాస్య బ్రహ్మ 'పద్మశ్రీ' బ్రహ్మానందం 70వ జన్మదినోత్సవం సందర్భంగా నిర్వహించిన "ఆనందం బ్రహ్మానందం" రీల్స్ కాంటెస్ట్ ఆహుతులను కడుపుబ్బ నవ్వించింది.



గ్రేటర్ బోస్టన్ తెలుగు అసోసియేషన్ అధ్యక్షురాలు సుధా ముల్పూర్ మాట్లాడుతూ... కొత్త తెలుగు సంవత్సరానికి స్వాగతం పలుకుతూ అన్ని వయసుల వారిని అలరించేలా బ్యాండ్ కాప్రిసియోను తీసుకురావడం సంతోషంగా ఉందన్నారు. స్థానిక కళాకారులు ఇంత పెద్ద సంఖ్యలో పాల్గొనడం గర్వకారణమని, స్పాన్సర్ల సహకారంతోనే ఇలాంటి అద్భుతమైన కార్యక్రమాలు సాధ్యమవుతున్నాయని ఆమె పేర్కొన్నారు.

**2026-27 కార్యవర్గం**

సుధా ముల్పూర్– ప్రెసిడెంట్
దీప్తి కొరిపల్లి – ప్రెసిడెంట్ ఎలెక్ట్
జగదీష్ చిన్నం – సెక్రటరీ
సూర్య తేలప్రోలు – ట్రెజరర్
మానస కృష్ణ – కల్చరల్ సెక్రటరీ

**ట్రస్టు బోర్డు:**

కాళిదాస్ సూరపనేని – చైర్మన్
చంద్ర వల్లూరుపల్లి – మెంబరు
కల్యాణ్ కాకి – మెంబర్
శిరీష కేతిరెడ్డి – మెంబర్
శ్రీనివాస్ గొంది – ఎక్స్ అఫీషియో

వీరంతా ఉగాది వేడుకను దిగ్విజయం చేయడంలో కీలక పాత్ర పోషించారు.

**పూర్వ చైర్మన్లకు సన్మానం:**

కార్యక్రమంలో భాగంగా TAGB పూర్వ చైర్మన్లను వేదికపై ఘనంగా సత్కరించారు. సంస్థ అభివృద్ధికి వారు చేసిన సేవలను ఈ సందర్భంగా గుర్తు చేసి సభాముఖంగా మరోసారి ధన్యవాదాలు తెలిపారు.



ప్రవాస భారతీయుల ఐక్యతకు ప్రతీక

# 'అమానా' ఇఫ్తార్ వేడుక

ప్రముఖ సామాజికవేత్త విజయ్ చవ్వకు ప్రతిష్ఠాత్మక పురస్కారం... సత్కరించిన భారత కాన్సుల్ జనరల్ శ్రీకర్ రెడ్డి

**కాలిఫోర్నియా:** అమెరికాలోని ఉత్తర అమెరికా ఆంధ్ర ముస్లిం అసోసియేషన్ (AMANA) ఆధ్వర్యంలో నిర్వహించిన ఇఫ్తార్ వేడుకలు కుల, మతాలకు అతీతంగా మానవతా విలువలను చాటిచెప్పాయి. బే ఏరియాలోని వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు, ప్రవాస భారతీయులు, వారి కుటుంబ సభ్యులు ఈ వేడుకలో పాల్గొని రంజాన్ మాసం విశిష్టతను, సోదరభావాన్ని పంచుకున్నారు.

**విజయ్ చవ్వకు అరుదైన సన్మానం:**

ఈ వేడుకలో ఒక ప్రత్యేక ఆకర్షణగా.. 'యమ్-పవర్' (YemPover) సీఈవో, ప్రముఖ కమ్యూనిటీ లీడర్ విజయ్ చవ్వను అరుదైన పురస్కారంతో గౌరవించారు. సమాజంలో వివిధ వర్గాల మధ్య సత్సంబంధాలను పెంపొందించడంలో ఆయన చేస్తున్న కృషికి, ఎన్ఆర్ఐ కమ్యూనిటీ ద్వారా భారతదేశానికి అందిస్తున్న నిరంతర సేవలకు గుర్తింపుగా ఈ అవార్డును అందించారు. శాన్‌ఫ్రాన్సిస్కోలోని భారత కాన్సుల్ జనరల్ కె.శ్రీకర్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి విజయ్ చవ్వను ఘనంగా సన్మానించారు.

**దశాబ్ద కాలపు సంప్రదాయం:**

తెలంగాణ సాంస్కృతిక సమితి 2016లో ప్రారంభించిన ఇఫ్తార్ సంప్రదాయం పదేళ్లు పూర్తి చేసుకున్న సందర్భాన్ని గుర్తు చేసుకున్నారు. మనుషుల మధ్య ప్రేమ, శాంతి, సామరస్యాన్ని పెంపొందించాలనే ఉద్దేశంతో మొదలైన ఈ సంప్రదాయం నేడు ఒక గొప్ప సామాజిక వేదికగా ఎదిగిందని వక్తలు కొనియాడారు.

**గంగా-జమునీ తహజీబ్ స్ఫూర్తి:**

పురస్కార గ్రహీత విజయ్ చవ్వ మాట్లాడుతూ... "హైదరాబాద్, తెలంగాణ సంస్కృతిలో భాగమైన 'గంగా–జమునీ తహజీబ్' (మత సామరస్యం) మన మూలాల్లోనే ఉంది. అమెరికా వంటి బహుళ సంస్కృతులు గల దేశంలో ఇలాంటి వేడుకలు మన మూలాలను మరువకుండా, భిన్నత్వంలో ఏకత్వాన్ని చాటేలా చేస్తాయి" అని పేర్కొన్నారు. కార్పొరేట్ రంగంలో సీఈవోగా రాణిస్తూనే తెలంగాణ రేడియో, టీసీఏ వంటి సంస్థల ద్వారా ఆయన చేస్తున్న సామాజిక సేవలను అందరూ అభినందించారు.

ఈ కార్యక్రమం దిగ్విజయం కావడంలో 'అమానా' కీలక సభ్యులైన అబ్దుల్ ఖుద్దూస్ (నేషనల్ ప్రెసిడెంట్), కరీముల్లా షేక్ (బే ఏరియా చాప్టర్ ప్రెసిడెంట్), మహమ్మద్ గౌస్ షేక్ (జనరల్ సెక్రటరీ), ఇమ్రాన్ లోధి (ట్రెజరర్), ఉమర్ షరీఫ్ (నేషనల్ జనరల్ సెక్రటరీ), జి.మహమ్మద్ ఇక్బాల్ (చైర్, బోర్డ్ ఆఫ్ ట్రస్టీస్), డాక్టర్ అబ్దుల్ రహిమాన్ (చైర్, బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్) ముఖ్య పాత్ర పోషించారు.

ముస్లింలతో కలిసి ఇతర మతాల వారు కూడా ఇఫ్తార్ విందులో పాల్గొనడం అమెరికాలోని భారతీయ సమాజం ఐక్యతకు నిదర్శనమని అతిథులు కొనియాడారు.









# ఎత్తుకు పై ఎత్తు

'తానా' మిడ్-అట్లాంటిక్ చెస్ పోటీల్లో మెరిసిన యువ క్రీడాకారులు

**డెలావేర్:** ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా) మిడ్ అట్లాంటిక్ విభాగం డెలావేర్‌లోని మిడిల్‌టౌన్ 'బెస్ట్ బ్రెయిన్స్' వేదికగా మిడ్–అట్లాంటిక్ చెస్ టోర్నమెంట్–2026 నిర్వహించింది. ఎంతోమంది యువ ఆటగాళ్లు ఎత్తులు, పైఎత్తులతో సత్తా చాటి ఆకర్షించారు.

'తానా' అధ్యక్షుడు డాక్టర్ నరేన్ కొడాలి, బోర్డ్ డైరెక్టర్ రవి పొట్లూరి, మిడ్–అట్లాంటిక్ ప్రాంతీయ ప్రతినిధి ఫణి కంతేటి, బెనిఫిట్స్ కో–ఆర్డినేటర్ వెంకట్ సింగు మార్గదర్శకత్వంలో ఈ పోటీలు జరిగాయి. టోర్నమెంట్ డైరెక్టర్ జోషువా ఆండర్సన్, తానా చెస్ ఈవెంట్ కో–ఆర్డినేటర్ నాయుడమ్మ యలవర్తి పోటీలను సమర్థవంతంగా నిర్వహించడంలో కీలక పాత్ర పోషించారు. 'తానా' చేసిన ఏర్పాట్లు అందరి ప్రశంసలు అందుకున్నాయి.

'తానా' మిడ్–అట్లాంటిక్ బృంద సభ్యులు సతీష్ తుమ్మల, ఫణి కంతేటి, సత్యనారాయణ పొన్నగంటి, సునీల్ కోగంటి, రంజిత్ మామిడి, నాయుడమ్మ యలవర్తి, నవీన్ ఘంటా, హిమతేజ మికిలినేని టోర్నమెంట్ విజయవంతానికి ఎంతో శ్రమించారు. యువ వాలంటీర్లు తపస్వి ఘంటా, కృతి రెడ్డి నిమ్మ, లాలిత్య రెడ్డి యెరువ, ప్రణవ్ కంతేటి, ఆర్నవ్ కంతేటి, దివిత్ శర్మ సేవలను 'తానా' గుర్తించింది.

టోర్నమెంట్ నిర్వహణలో కీలక పాత్ర పోషించిన డైరెక్టర్ జోషువా ఆండర్సన్‌ను తానా బోర్డ్ డైరెక్టర్ రవి పొట్లూరి ఘనంగా సన్మానించారు. అనంతరం క్రీడాకారులకు, వాలంటీర్లకు సర్టిఫికెట్లు అందజేశారు. యువతలో మేథోపరమైన నైపుణ్యాలను పెంపొందించడానికి 'తానా' ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని రవి పొట్లూరి చెప్పారు.

ఇక ఈ పోటీలకు గ్రాండ్ స్పాన్సర్లుగా గ్లెన్‌మూర్ ఫ్యామిలీ డెంటిస్ట్రీ, రాజా గాంధే (ఎక్స్‌పీరియర్ ఫైనాన్షియల్ గ్రూపు ఇంక్ వ్యవహరించారు. మౌలిక సదుపాయాలను కల్పించిన కిషోర్ కుకలకుంట్ల, శ్రీదేవి నెక్కలపులకు 'తానా' ధన్యవాదాలు తెలిపింది. వచ్చిన ఆటగాళ్లకు, వాలంటీర్లకు రుచికరమైన భోజనం, టీ, కాఫీని 'నమస్తే ఇండియా' (గ్రోసరీ స్టోర్ అండ్ రెస్టారెంట్) సమకూర్చింది.

**విజేతలు వీరే...**

**నాన్ రేటెడ్ కె.8 విభాగంలో...**

ధన్విన్ అమిరిశెట్టి, అనయ్ వర్మ, సరాన్ష్ సాగర్

**నాన్-రేటెడ్ 9-12 (పెద్దలతో కలిపి)**

చాణక్య వర్ధన్ కేతిరెడ్డి, లాల్ ఎం, ధ్రుపద్ వెలగపూడి

**రేటెడ్ 500 లోపు**

హర్షిత్ కన్నన్, రేయాన్ష్ కక్కెర్ల, ప్రతీక్ పరిదా

**రేటెడ్ 900 లోపు**

సాయి వెంకట్ శాన్విత్ నందన్ అలహరి, లూకాస్ లియు, పూర్వాన్స్ నాయక్

**రేటెడ్ ఓపెన్**

సాయి రేయాన్ష్ నగిశెట్టి, లోహిత్ శ్రీకృష్ణ ఎంగళ్ళ, సిద్ధ్ తివారీ



# రాజకీయాల్లో ఫుల్‌స్టాప్ ఉండదు



## రాజ్యసభ సభ్యుల పదవీ విరమణ సందర్భంగా ప్రధాని మోదీ వెల్లడి

ఫుల్ స్టాప్ అనేది రాజకీయాల్లో ఉండదని ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఉద్ఘాటించారు. ఈ ఏడాది ఏప్రిల్, జూలై మధ్య పదవీవిరమణ చేయబోతున్న 50 మంది రాజ్యసభ సభ్యులకు ఎగువసభలో వీడ్కోలిచ్చారు. వీరు అందించిన సేవల్ని ప్రధాని కొనియాడుతూ పార్లమెంటు అనేది సార్వత్రిక విశ్వవిద్యాలయమని చెప్పారు. పదవీ విరమణ చేస్తున్నవారు దేశానికి సంబంధించిన అంశాల్లో క్రియాశీలంగా ఉండాలని కోరారు. ఇలాంటి వీడ్కోలు కార్యక్రమాలు మనలో విభేదాలు సమసిపోయేలా చేస్తాయి. ఇలాంటి సందర్భాల్లో మనం భిన్నాభిప్రాయాలను పక్కనపెట్టి ఉమ్మడి భావాలను పంచుకుంటాం. రిటైరవుతున్నవారి జీవితం ఇక్కడితో ముగిసిపోయినట్లు కాదు. వారికీ భవిష్యత్తు ఉంటుంది. వారి అనుభవం, సేవలు దేశానికి ఎప్పటికీ గుర్తుంటాయి. రిటైరవుతున్న మాజీ ప్రధాని హెచ్‌డీ దేవెగౌడ, విపక్షనేత మల్లికార్జున ఖర్గే, ఎన్సీపీ అధిపతి శరద్ పవార్లు దిగ్గజాలు. వీరు తమ జీవితాల్లో సగభాగాన్ని పార్లమెంటరీ కార్యకలాపాలకే వెచ్చించారు.. ఎంతో అంకితభావంతో సభకు హాజరవుతూ వస్తున్నారు. కొత్త సభ్యులకు ఇది స్ఫూర్తినిస్తుంది. ఇంతకాలం పాటు కొనసాగడం చిన్న అంశం కాదు. డిప్యూటీ ఛైర్మన్ హరివంశ్ ఎంతో మృదువుగా మాట్లాడే వ్యక్తి అయినా కఠిన నిర్ణయాలు తీసుకుంటారు. దేశం నలుమూలలా ఆయన పర్యటిస్తూ, యువతరంతో ముచ్చటిస్తూ, వారిలో చైతన్యం రగిలించేందుకు పాటుపడ్డారు. కేంద్ర మంత్రి రాందాస్ అథవాలే ఎవర్‌గ్రీన్ నేత, నిరంతరం మీడియా కళ్ళు మనపై ఉండటం మూలాన సభలో ఛలోక్తులు, హాస్యభరిత ఘటనలు తగ్గాయి" అని మోదీ చెప్పారు.

### రెండు సభల విధానంతో మేలు

పార్లమెంటులో రెండుసభలు ఉండటం వల్ల ఒక అంశంపై రెండో అభిప్రాయం తెలుసుకునేందుకు వీలవుతూ ప్రజాస్వామ్యంలో నిర్ణాయక ప్రక్రియను బలోపేతం. చేస్తోందని మోదీ అన్నారు. కుటుంబంలోనైనా కీలక నిర్ణయాలు తీసుకోవాల్సి వచ్చినప్పుడు సభ్యులంతా కూర్చొని ఏకాభిప్రాయాన్ని సాధిస్తారని చెప్పారు. ఆరేళ్ల పదవీకాలంలో పలువురు సభ్యులు పార్లమెంటు పాత, కొత్త భవనాల్లో సేవలు అందించారని గుర్తుచేశారు. పార్లమెంటులో అనుభవం ఎంతో విస్తారమైనదని పేర్కొన్నారు. 30 రాష్ట్రాలకు చెందిన 50 మంది సభ్యుల పదవీకాలం రాబోయే నాలుగు నెలల్లో ముగుస్తోందని, వారిలో 9 మంది మహిళలని రాజ్యసభ ఛైర్మన్ సీపీ రాధాకృష్ణన్ చెప్పారు. పదవీ విరమణను కొత్త బాధ్యతలకు నాందిగా చూడాలన్నారు.




# ప్రజా ప్రయోజనాలపై కేంద్రం దృష్టి

## గ్యాస్ కంపెనీల ఉత్పత్తి, వినియోగం, నిల్వలపై ఆరా

పశ్చిమాసియా ఉద్రిక్తతల వేళ దేశంలో ఇంధన అవసరాలకు అంతరాయం కలగకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. ఇందులోభాగంగా దేశంలోని చమురు, గ్యాస్ కంపెనీలకు ఒక నోటిఫికేషన్ జారీ చేసింది. వాటి వద్ద ఉన్న నిల్వలు, ఉత్పత్తి, వినియోగం, దిగుమతులకు సంబంధించిన సమాచారాన్ని షేర్ చేయాలని ఆదేశించింది. ప్రజాప్రయోజనాలను దృష్టి పెట్టుకొని పెట్రోల్, సహజవాయువు సరఫరా గొలుసును పర్యవేక్షించేందుకు ఒక కేంద్రీకృత వ్యవస్థను ఏర్పాటుచేసే ఉద్దేశంతో ఈ నోటిఫికేషన్ జారీ చేసింది. పెట్రోలియం ప్లానింగ్ అండ్ అనాలసిస్ సెల్‌కు కంపెనీలు ఈ వివరాలివ్వాలి.

భారతీయులు దాదాపు వెయ్యి మంది భారతీయులు ఇరాన్లోనే ఉన్నారని విదేశీ వ్యవహారాల స్టాండింగ్ కమిటీకి కేంద్రం వెల్లడించింది. అలాగే ఉద్రిక్తతల వల్ల గల్ఫ్ ప్రాంతాల్లోని 23 వేల మంది విద్యార్థులు సీబీఎస్‌ఈ పరీక్షలు రాయలేకపోయారని తెలిపింది. అయితే అభ్యర్థుల ఫలితాలను ఏవిధంగా ప్రకటిస్తామనే విషయాన్ని త్వరలో వెల్లడిస్తామని కొన్ని రోజుల క్రితం సీబీఎస్‌ఈ పేర్కొంది. యూనిట్ టెస్టులు, ప్రీ–బోర్డ్, ప్రాక్టికల్. ప్రాజెక్టు వంటి ఇంటర్నల్ మార్కుల ఆధారంగా ఫలితాలను ప్రకటించే అవకాశం ఉందని తెలుస్తోంది.

# ఇరాన్ భూగర్భంలో క్షిపణుల కోట

## దేశ రక్షణకు ముందస్తు చర్యలు, పకడ్బందీ వ్యూహాలు



అమెరికా, ఇజ్రాయెల్ దేశాలు భారీ దాడులతో విధ్వంసం సృష్టిస్తున్నా.. క్షిపణులు, డ్రోన్ల ప్రయోగ కేంద్రాలపై దాడులు చేస్తున్నా.. ఇరాన్‌కు ఏమాత్రం ఆయుధాల కొరత రావడం లేదు. దీనికి ఆ దేశం చేపట్టిన ముందస్తు చర్యలే కారణం. అంతలా ఇరాన్ ఏం చేయగలిగిందంటే.. భూగర్భంలో క్షిపణుల కోటను నిర్మించుకుంది. ఖెష్ అనే దీవిలో అది నిర్మించిన ఈ కోట దుర్భేద్యం. అది ఇరాన్‌కు ఆయుధ పట్టుగానే కాకుండా అద్భుత పర్యాటక కేంద్రంగానూ ఉంది. పురాతన ఎరిట్రాస్ సమాధుల నుంచి ఆధునిక క్షిపణుల కేంద్రం దాకా ఇది ఎంతో కీలకమైంది. గల్ఫ్‌లోనే అతి పెద్ద దీవి అయిన బెష్.. యుద్ధంలో కీలకంగా నిలుస్తోంది. హర్మూజ్ ప్రాంతంలో ఇది ఉంది. టెస్ట్ లో ఉప్పు గుహలు, మడ అడవుల కింద అద్భుత శిల్పకళా సౌందర్యం ఉంది. ఒకప్పుడు పర్యాటకులు ఈ ప్రాంతంలోని అద్భుతమైన ప్రకృతిని ఆస్వాదించేందుకు వచ్చేవారు. కానీ ఇప్పుడా ప్రాంతంలో క్షిపణుల కోట ఉంది. 1445 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో బెష్ విస్తరించి ఉంది. గల్ఫ్ నుంచి రవాణాకు ప్రవేశమార్గంగా ఉండే ఈ దీవి.. చమురు మార్గాన్ని అడ్డుకోగలిగే వ్యూహాత్మక ప్రాంతంలో ఉంది. అందుకే ఇక్కడి నుంచే హర్మూజ్లో రవాణాను ఇరాన్ అడ్డుకోగలుగుతోంది. ఈ దీవిలో 1,48,000 మంది సున్నీ ముస్లింలుంటారు. వారిది బందరి మాండలికం. ప్రస్తుతం వారు తీవ్ర ఉద్రిక్తతల మధ్య జీవిస్తున్నారు. అమెరికా దాడితో ఇక్కట్లు ఎదురయ్యాయి. ఈ నెల 7వ తేదీన ఈ దీవిలోని డీశాలినేషన్ ప్లాంటు పై అమెరికా దాడి చేసింది. దీంతో 30 గ్రామాలకు నీటి సరఫరా నిలిచిపోయింది.

అబ్బాస్ పోర్టు నగరానికి 22 కిలోమీటర్ల దూరంలో ఉన్న బెష్.. ఇరాన్ నౌకా శక్తికి వేదికగా ఉంది. దీనిద్వారానే హర్మూజ్లో నౌకలను ఇరాన్ అడ్డుకోగలుగుతోంది. ఇక్కడి భూగర్భంలో క్షిపణుల నగరమే ఉంది. అందుకే ఇది 21వ శతాబ్దపు ఇంధన యుద్ధానికి వేదికగా నిలుస్తోంది. ఇక్కడ ఏయే ఆయుధాలను దాచారన్నది పూర్తిగా రహస్యమే అయినా ఇరాన్ అమ్ముల పొదిలో ఇక్కడి నుంచి వాడగలిగే ఆయుధాలన్నీ ఉన్నాయని అంటున్నారు. ఇక్కడ ఇరాన్కు చెందిన నౌకా విధ్వంసక క్రూజ్ క్షిపణులున్నాయి. జలసంధిలోని నౌకలను లక్ష్యంగా చేసుకోవడం కోసం వీటిని వాడతారు.

# యుద్ధ నివారణకు ప్రధాని మోదీ మంతనాలు

## సంయమనం పాటిస్తామని మాటిస్తున్న పలువురు దేశాధినేతలు

పశ్చిమాసియాలో ఉద్రిక్తపరిస్థితులు నెలకొన్న వేళ.. పలు దేశాధినేతలతో ప్రధాని మోదీ ఫోన్లో మాట్లాడుతున్నారు. తాజాగా ఒమన్ సుల్తాన్, మలేషియా ప్రధాని, ఫ్రాన్స్ అధ్యక్షుడితో సంభాషించారు. ఘర్షణలు తక్షణమే తగ్గించాల్సిన ఆవశ్యకతపై చర్చించారు. ఒమన్ సుల్తాన్ హైతమ్ బిన్ తారిక్ మాట్లాడినట్లు ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు. ఉద్రిక్తతలు తగ్గించేందుకు అవసరమైన చర్చలకు ప్రాధాన్యం ఇచ్చామని చెప్పారు. హర్మూజ్ జలసంధి మార్గంలో నౌకలు సురక్షితంగా వెళ్లే అంశానికి ఇరుదేశాలు కట్టుబడి ఉన్నాయన్నారు. మలేసియా ప్రధాని అన్వర్ ఇబ్రహీంతోనూ ఇదే విషయమై చర్చించారు. ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మెక్రాన్తో ఫోన్లో మాట్లాడినట్లు మరో పోస్టు చేశారు. పశ్చిమాసియా ప్రాంతంలోని నెలకొన్న పరిస్థితులు, అక్కడ ఉద్రిక్తతలు తక్షణమే తగ్గించాల్సిన ఆవశ్యకతపై చర్చించాం" అని పేర్కొన్నారు. ఘర్షణలకు ముగింపు పలికేలా చర్చలు, దౌత్య మార్గాలను పునప్రారంభించాల్సి ఉందన్నారు. ఈ ప్రాంతంలో శాంతి, స్థిరత్వం నెలకొల్పేందుకు ఇరుదేశాలు సమన్వయంతో ముందుకు సాగేందుకు సిద్ధంగా ఉన్నాయన్నారు.



# జాలుక్బరీ నుంచి అస్సాం సీఎం



అస్సాం అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి భాజపా తన అభ్యర్థుల తొలి జాబితాను విడుదల చేసింది. మొత్తం 88 మంది అభ్యర్థుల పేర్లను వెల్లడించింది. అస్సాం ముఖ్యమంత్రి హిమంత బిశ్వశర్మ జాలుక్బరీ నియోజకవర్గం నుంచి పోటీ చేయనున్నారు. ఇది ఆయనకు కంచుకోట. 2001, 2006 2011, 2016, 2021ల్లో జరిగిన అసెంబ్లీ ఎన్నికలన్నింటిలోనూ హిమంత ఇక్కడి నుంచే విజయం సాధించారు. ఇక, కాంగ్రెస్ పార్టీ నుంచి వచ్చిన కీలక నేతల పేర్లు కూడా తాజా జాబితాలో ఉన్నాయి. ఇటీవల భాజపాలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర విభాగం మాజీ అధ్యక్షుడు భూపేన్ కుమార్ బోరా బిహేపురా నియోజకవర్గం నుంచి బరిలోకి దిగారు. ఇక కాంగ్రెస్‌ను వీడి కాషాయం కండువా కప్పుకున్న ప్రద్యుత్ బోర్డలోయ్ దిస్పూర్ నుంచి ఎన్నికల్లో పోటీ చేయనున్నారు. కాగా 120 అసెంబ్లీ స్థానాలు ఉన్న అస్సాంలో ఏప్రిల్ 9న పోలింగ్ జరగనుంది. మే 4న ఫలితాలు వెలువడనున్నాయి.

# కేరళ సీఎం విజయన్ నామినేషన్

దేశవ్యాప్తంగా అసెంబ్లీ ఎన్నికలకు నగారా మోగిన విషయం తెలిసిందే. కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ ధర్మదం నుంచి బరిలో దిగనున్నారు. ఏప్రిల్ 9న రాష్ట్రంలో ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో.. గురువారం ఆయన నామినేషన్ వేశారు. ఉదయం 11 గంటల సమయంలో తలస్సెరి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో నామినేషన్ పత్రాలను సమర్పించారు. బుధవారం తన నియోజకవర్గంలో రోడ్ షో నిర్వహించారు. 80 ఏళ్ల వయసులోనూ ఉత్సాహంగా ప్రచారం మొదలు పెట్టిన విజయన్ తన రాజకీయ జీవితంలో అసెంబ్లీ ఎన్నికలకు పోటీ చేయడం ఇది ఏడోసారి, ధర్మదం నుంచి బరిలోకి దిగడం ఇది మూడోసారి. ఈ నియోజకవర్గంలో కాంగ్రెస్ తరపున వీపీ అబ్దుల్ రషీద్ బరిలో నిలవగా, భాజపా అభ్యర్థిగా రంజిత్ పోటీ చేయనున్నారు. రాష్ట్రవ్యాప్తంగా



ఏప్రిల్ 9న 140 అసెంబ్లీ స్థానాల్లో ఎన్నికలు జరగనున్న విషయం తెలిసిందే.

# పశ్చిమాసియాకు మరిన్ని బలగాలు?

**అమెరికా అధ్యక్షుడు ట్రంప్ నిర్ణయం**

అమెరికా– ఇజ్రాయెల్, ఇరాన్ మధ్య యుద్ధాన్ని తదుపరి దశకు తీసుకెళ్లేందుకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ యంత్రాంగం సన్నాహాలు చేస్తున్నట్టు తెలుస్తోంది. అందులో భాగంగా వేలాదిగా యూఎస్ బలగాలను పశ్చిమాసియాకు తరలించాలని యోచిస్తున్నట్టు అమెరికా అధికారులు తెలిపారంటూ రాయిటర్స్ తన కథనంలో పేర్కొంది. దాని ప్రకారం.. 'పశ్చిమాసియాలో తమ కార్యకలాపాలను బలోపేతం చేసేందుకు వేలాది సైనికులను అక్కడ మోహరించాలని ప్రభుత్వం యోచిస్తోంది' అని ఆ అమెరికా అధికారి పేర్కొన్నారు. వైమానిక, నావికాదళాల ద్వారా హార్మూజ్ జలసంధి మీదుగా చమురు ట్యాంకర్ల రవాణాకు రక్షణ కల్పించే విషయంపైనా ప్రభుత్వం చర్చలు జరిపినట్టు వెల్లడించారు. అయితే, ఇందుకోసం ఇరాన్ తీర ప్రాంతంలో యూఎస్ సైన్యాన్ని మోహరించాల్సి రావచ్చన్నారు. వీటితోపాటు ఇరాన్ చమురు ఎగుమతులకు కీలకమైన ఖర్గ్ ద్వీపానికి యూఎస్ బలగాలను పంపే విషయంపైనా మాట్లాడుకున్నట్టు పేర్కొన్నారు. అయితే, ఈ ఆపరేషన్ అత్యంత ప్రమాదకరమైనదని యూఎస్ అధికారి ఒకరు హెచ్చరించారు. ఈ ప్రణాళికలన్నింటిపై చర్చలు జరిగినప్పటికీ.. ఇంకా తుది నిర్ణయం తీసుకోలేదని స్పష్టం చేశారు. కాగా, ఈ చర్చల విషయంపై పెంటగాన్ ఎలాంటి అధికారిక ప్రకటన చేయలేదు. ఇదిలావుంటే.. గతనెల 28న యుద్ధం ప్రారంభమైనప్పటినుంచి ఇరాన్‌పై 7,800కు పైగా దాడులు చేసినట్టు యూఎస్ సెంట్రల్ కమాండ్ పేర్కొంది. ఈ



క్రమంలో ఇప్పటివరకు ఇరాన్కు చెందిన 120 నౌకలను ధ్వంసం చేసినట్టు వెల్లడించింది. ఈ యుద్ధంలో ఇప్పటివరకు 13మంది యూఎస్ సైనికులు మరణించగా.. సుమారు 200మంది గాయపడ్డారు.

# యుద్ధంనుంచి 'ఫోర్డ్' వెనక్కి..!



అమెరికాకు చెందిన అత్యంత శక్తిమంతమైన విమాన వాహక నౌక జెరాల్డ్ ఆర్ ఫోర్డ్ యుద్ధక్షేత్రం నుంచి వైదొలిగింది. ఇది మెల్లగా గ్రీస్‌లోని నాటో స్థావరమైన క్రెటెకు మరమ్మతుల నిమిత్తం బయల్దేరింది. ఈ నౌక లాండ్రీలో గత వారం భారీ అగ్నిప్రమాదం చోటుచేసుకొంది. మార్చి 12వ తేదీన దీనిలో మంటలు చెలరేగాయి. దీంతో గాయపడిన ఇద్దరు సైలర్లకు చికిత్సను అందించారు. ఈక్రమంలో జెరాల్డ్ ఆర్ ఫోర్డ్ ఎర్ర సముద్రం మీదుగా కెటెలోని సౌద బేకు ప్రయాణిస్తోంది. ఇక్కడ కొంతకాలం ఉండి తక్షణం చేయగలిగిన మరమ్మతులు పూర్తి చేసుకొంటుంది. ఇక క్యారియర్ స్ట్రైక్ గ్రూపులోని మిగిలిన నౌకలు మాత్రం ఇప్పటికీ యుద్ధ క్షేత్రంలోనే ఉన్నాయి. అవి జెరాల్డ్ ఆర్ ఫోర్డ్తో కలిసి ప్రయాణించడం లేదు. వాస్తవానికి ఈ నౌక మరమ్మతులకు వెళుతోందన్న విషయాన్ని యూఎస్ఎన్ఎస్ఐ న్యూస్ వెల్లడించిన పెంటగాన్ తక్షణమే స్పందించలేదు. అయితే పెంటగాన్ తీవ్రతను తగ్గించి చూపిస్తోందనే ఆరోపణలు ఉన్నాయి. వాస్తవానికి ఈ అగ్ని ప్రమాదంలో 600 మంది సిబ్బందికి సంబంధించిన బెడ్లు పూర్తిగా కాలిపోయినట్లు న్యూయార్క్ టైమ్స్ పేర్కొంది. దీంతోపాటు నౌకపై అగ్నికీలలు 30 గంటల పాటు ఆగకుండా మండినట్లు వెల్లడించింది.

# సౌదీ రిఫైనరీపై డ్రోన్ దాడి



పశ్చిమాసియాలో యుద్ధం తీవ్రమవుతున్న నేపథ్యంలో.. గల్ఫ్ దేశాల్లోని ఇంధన మౌలిక సదుపాయాలపై ఇరాన్ భీకర దాడులు చేస్తోంది. తాజాగా సౌదీ అరేబియాకు చెందిన అరామ్కో రిఫైనరీపై డ్రోన్ దాడి జరిగింది. ఎర్రసముద్రంలోని యాన్బు పోర్టు సమీపంలో ఈ రిఫైనరీ ఉంది. దీంతో పెద్దఎత్తున మంటలు చెలరేగగా.. రిఫైనరీ స్వల్పంగా దెబ్బతిన్నట్లు తెలుస్తోంది. ఈ ఘటనలో ఎవరైనా గాయపడ్డారా? లేదా? అనే విషయం తెలియరాలేదు. యుద్ధం నేపథ్యంలో హార్మూజ్ జలసంధిని ఇరాన్ మూసివేసిన సంగతి తెలిసిందే. అప్పటినుంచి సౌదీ అరేబియా ఎర్రసముద్రం ద్వారా చమురును రవాణా చేస్తోంది. తాజాగా దీనిపై కూడా దాడి జరిగడం గమనార్హం. కాగా.. ఖతార్‌లోని అత్యంత కీలకమైన రస్ లాఫాన్ ఇండస్ట్రియల్ సిటీపై ఇరాన్ దాడి చేసిన సంగతి తెలిసిందే. ఇక, కువైట్‌లోని రెండు చమురు శుద్ధి కార్మాగారాలే లక్ష్యంగా ఇరాన్ దాడి చేసింది. తొలుత మిన్ అల్ అహ్మదీపై డ్రోన్ దాడి జరగ్గా.. పెద్ద ఎత్తున మంటలు చెలరేగాయి. అయితే, ఈ ఘటనలో ఎవరికీ ఎలాంటి గాయాలు కాలేదని తెలుస్తోంది. అనంతరం మరో చమురు శుద్ధి కర్మాగారంపై కూడా డ్రోన్ దాడి జరగడం గమనార్హం.

# యుద్ధం కోసం నిధులివ్వండి

**200 బిలియన్ డాలర్లు అడుగుతున్న పెంటగాన్**



ఇజ్రాయెల్‌తో కలిసి ఇరాన్‌పై భీకర యుద్ధం చేస్తోన్న అమెరికా.. ఇందుకోసం భారీగా ఖర్చుపెడుతోంది. ఇప్పటికే రూ. వేలాది కోట్ల విలువైన ఆయుధాలను వినియోగించగా.. రానున్న రోజుల్లో దీనిని కొనసాగించేందుకు భారీ ప్రణాళికలు సిద్ధం చేసుకుంటోంది. ఈ క్రమంలో 200 బిలియన్ డాలర్లకుపైగా నిధులు ఇవ్వాలని కోరుతూ.. అమెరికా పార్లమెంట్‌కు చేసిన ప్రతిపాదనను ఆమోదించాలని పెంటగాన్ కోరినట్లు తెలిసింది. ఈమేరకు వాషింగ్టన్ పోస్టు కథనాన్ని ప్రచురించింది. దీనిపై ఇరాన్ స్పందిస్తూ.. ఇజ్రాయెల్ అజెండాను అమలు చేసేందుకు సొంత పౌరులపైనే అమెరికా భారం మోపుతోందని విమర్శలు గుప్పించింది. "ఇరాన్, అమెరికాలపై రుద్దిన ఈ యుద్ధం మొదలై మూడు వారాలు మాత్రమే అయ్యింది. 200 బిలియన్ డాలర్లు అనేది చిన్న మొత్తమే. ఇజ్రాయెల్ అజెండా కోసం రూ.లక్షలాది కోట్లు ఖర్చుపెడుతున్నారు. అమెరికా ఆర్థికవ్యవస్థను దెబ్బతీసే ఈ చర్యలపట్ల ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహుకు అమెరికన్లు కృతజ్ఞత చెప్పాలి. సామన్య అమెరికన్లపైనే యుద్ధభారం పడుతోంది" అని ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాగ్చీ వ్యంగ్యంగా స్పందించారు. ఈ యుద్ధంలో పాల్గొనడం అమెరికాకు ఇష్టం లేదని అరాగ్చీ ఇటీవల పేర్కొన్న విషయం తెలిసిందే. అమెరికాను నెతన్యాహు ఇందులోకి లాగారన్నారు. అమెరికాలోని కొందరు అధికారుల కారణంగా అక్కడి పౌరులు ఈ యుద్ధ భారాన్ని మోస్తున్నారని అన్నారు. మరోవైపు, ఇరాన్ గ్యాస్ క్షేత్రాలపై దాడి గురించి ఇజ్రాయెల్ తమకు చెప్పలేదని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ పేర్కొన్నారు.

# హార్మూజ్‌పై టోల్ టాక్స్

**కొత్త విధివిధనాలు వస్తాయంటున్న ఇరాన్**




ప్రపంచ ఇంధన రవాణాకు అత్యంత కీలకమైన హార్మూజ్‌ను.. ఇరాన్ ఇప్పటికే బ్లాక్ చేసిన సంగతి తెలిసిందే. తన దేశానికి ఆనుకొని ఉన్న ఆ జలసంధినుంచి నౌకలు రాకపోకలు సాగించాలంటే ఇకనుంచి కొంత రుసుము చెల్లించాల్సి రావొచ్చని తెలుస్తోంది. ఆ నౌకలపై టోల్ విధించాలనే ప్రతిపాదనను పరిశీలిస్తున్నట్టు ఇరాన్ చట్టసభ సభ్యుడు ఒకరు స్థానిక మీడియాతో పేర్కొన్నారు. నౌకాయానం, ఇంధన రవాణా, ఆహార సరఫరా కోసం హార్మూజ్‌ను ఉపయోగించుకునే దేశాలు ఇకనుంచి ఇరాన్‌కు టోల్ ట్యాక్స్ కట్టేలా ఒక బిల్లును తీసుకురావాలని యోచిస్తున్నట్టు వెల్లడించారు. "యుద్ధం ముగిసిన తర్వాత హార్మూజు కొత్త విధివిధానాలు వస్తాయి. మాపై ఆంక్షలు విధించిన దేశాలపై మేమూ అలాంటి చర్యలే తీసుకునేలా నిర్ణయాలుంటాయి" అని ఇప్పటికే ఇరాన్‌నుంచి స్పందన వచ్చింది. ఇదిలావుంటే.. అమెరికా ఇజ్రాయెల్ నౌకలకే ఆ జలసంధిని మూసివేసినట్టు ఇటీవల ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాగ్చీ వెల్లడించారు. ఇతర దేశాల నౌకలు స్వేచ్ఛగా ప్రయాణించవచ్చని చెప్పారు.

# ఇరాన్ గురిలో అండర్ సీ కేబుల్స్

**ప్రపంచానికి కొత్త గుబులు**

పశ్చిమాసియాలో కొనసాగుతున్న యుద్ధానికి ముగింపు ఎప్పుడో తెలియని అనిశ్చితి నెలకొంది. ఈ పరిస్థితుల్లో ప్రపంచదేశాల నెత్తిన మరో కత్తి వేలాడుతోంది..! ఇప్పటికే హార్మూజ్ అంతరాయాలు, గ్యాస్, చమురు క్షేత్రాలపై దాడులతో ఇంధన ధరలు భగ్గుమంటున్నాయి. అంతర్జాతీయ మార్కెట్లు కుదేలవుతున్నాయి. చమురు క్షేత్రాలపై దాడులతో యుద్ధం మరోస్థాయికి చేరిన నేపథ్యంలో ఇంటర్నెట్‌పై ఇరాన్ గురిపెట్టనున్నట్టు ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. హార్మూజ్‌లో ఇరాన్.. ఎర్ర సముద్ర దక్షిణ ముఖద్వారం బాబ్ అల్ మందేబ్ జలసంధిలోని సముద్రగర్భ కేబుళ్లను హూతీలు టార్గెట్ చేస్తారా..? అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ రెండుచోట్ల సముద్రం అడుగున వేల కిలోమీటర్ల మేర విస్తరించి ఉన్న ఈ కేబుళ్లు.. ప్రపంచ ఇంటర్నెట్‌కు అత్యంత కీలకం. వీడియో కాల్స్, ఈమెయిల్స్, బ్యాంకింగ్ లావాదేవీలు, ఏఐ సర్వీసులకు సంబంధించిన డేటానంతా మోసుకెళ్తాయి. ఎర్రసముద్రం అడుగునుంచి 17 కేబుళ్లు వెళ్తున్నాయి. ఐరోపా, ఆసియా, ఆఫ్రికాలోని ఇంటర్నెట్ ట్రాఫిక్‌లో వీటిదే ప్రధానపాత్ర. అలాగే పర్షియన్ గల్ఫ్ కూడా భారతదేశ విదేశీ డేటా కనెక్షన్లకు ఇవి కీలకం.

**టెక్ కంపెనీల్లో వణుకు..**



అమెజాన్, మైక్రోసాఫ్ట్, గూగుల్‌వంటి సంస్థలు గల్ఫ్ దేశాల్లో డేటా సెంటర్ల కోసం బిలియన్ల కొద్దీ డాలర్లను కుమ్మరించాయి. ఈ ప్రాంతాన్ని కృత్రిమ మేధకు ఒక ముఖ్యమైన కేంద్రంగా మార్చాలన్నది ఆ టెక్ సంస్థల ప్రణాళిక. ఆసియా, ఆఫ్రికా ఖండాల్లోని యూజర్లు, మార్కెట్లను డేటా సెంటర్లతో ఈ కేబుళ్లు అనుసంధానిస్తున్నాయి. ఈ నేపథ్యంలో సీమైన్స్ పేలుడు, ఉద్దేశపూర్వకంగా కత్తిరించడం, ఏదైనా ప్రమాదంవంటివి వాటిని కొన్ని వారాలు లేక నెలలు పనిచేయకుండా చేస్తాయి. ఎందుకంటే.. దెబ్బతిన్న కేబుళ్లను సరిచేసేందుకు ప్రత్యేక నౌకలు ఆ జలసంధుల వద్దకు వెళ్లాల్సి ఉంటుంది. ప్రస్తుత పరిస్థితుల్లో అలా వెళ్లడం అసాధ్యంగా కనిపిస్తోంది.

ఇరాన్ అనుబంధ గ్రూప్ హూతీ తన మిత్రులకు మద్దతుగా ఎప్పటికప్పుడు ఎర్రసముద్రంపై విరుచుకుపడుతుంటుంది. హమాస్‌పై ఇజ్రాయెల్ దాడులకు నిరసనగా 204లో రెడ్ సీలో పలు కేబుళ్లపై దాడులు చేసింది. దాంతో ఆసియా, ఆఫ్రికాలో ఇంటర్నెట్ వేగం నెమ్మదించింది. వాటిని సరిచేయడానికి నెలల సమయం పట్టింది. ఇప్పుడు హార్మూజ్‌లో ఇరాన్ సీమైన్స్‌ను పరిచిన సంగతి తెలిసిందే. ఇవి ఇంటర్నెట్కు ప్రమాదంగా పరిణమించాయి.

**యాక్సెస్ పాయింట్లు ఉన్నాకానీ...**

ఇదిలాఉంటే, ప్రస్తుతం సముద్రగర్భంలో 300కు పైగా కీలక ఫైబర్ ఆప్టిక్ లైన్లు ఉన్నాయి. ఫోన్కాల్స్, రోజువారీ జరిగే బిలియన్ డాలర్ల అంతర్జాతీయ నగదు లావాదేవీలు, దౌత్య సందేశాలు వంటివి వీటినుంచే సాగుతుంటాయి. ప్రపంచ కమ్యూనికేషన్లలో 90శాతానికి ఇవే ఆధారం. శాటిలైట్ కనెక్షన్, ఉపరితల కేబుళ్లతోపాటు ప్రపంచ కమ్యూనికేషన్ వ్యవస్థలకు సముద్రగర్భ కేబుళ్లు అత్యంత కీలకంగా వ్యవహరిస్తాయి. సాధారణంగా, ఇంటర్నెట్ సర్వీస్ ప్రొవైడర్లు బహుళ యాక్సెస్ పాయింట్లను ఏర్పాటు చేస్తారు. ఏదైనా సమస్యవల్ల ఒకటి విఫలమైనా.. మిగిలిన పాయింట్లనుంచి వినియోగదారులకు ఇంటర్నెట్ అందుతుంది. అయితే సేవలు నెమ్మదిస్తాయి.

# కెప్టెన్‌గా ఉన్నప్పుడు రిలాక్స్ అవ్వొద్దు..

### అక్షర్ పటేల్‌కు పుజారా సూచన



ఐపీఎల్ 2026 మరికొద్ది రోజుల్లో ప్రారంభం కానుంది. మార్చి 28న ఆర్సీబీ-ఎస్ఆర్‌హెచ్ మ్యాచ్‌తో ఈ మెగా టోర్నీకి తెరలేవనుంది. గత సీజన్‌లో ఢిల్లీ క్యాపిటల్స్ జట్టు ఆరంభంలో వరుసగా నాలుగు మ్యాచుల్లో అదరగొట్టి.. ఆ తర్వాత పేలవ ప్రదర్శనతో ప్లే ఆఫ్స్‌కు కూడా చేరని సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో డీసీ కెప్టెన్ అక్షర్ పటేల్‌కు టీమిండియా మాజీ ప్లేయర్ ఛతేశ్వర్ పుజారా కీలక సూచనలు చేశారు. జట్టుకు సారథిగా ఉన్న సమయంలో ఎప్పుడూ రిలాక్స్ అవ్వొద్దని చెప్పాడు. 'అక్షర్ పటేల్ చాలా ప్రశాంతంగా ఉంటాడు. ఎక్కువ ఒత్తిడిని తీసుకోడు. అతడి వ్యక్తిత్వం మంచిది. అయితే ఐపీఎల్‌లో తీవ్ర ఒత్తిడి ఉంటుందని అందరికీ తెలుసు. ప్లేయర్లకు నిరంతరం మద్దతుగా నిలవాలి. అదే సమయంలో అక్షర్ పటేల్ ఢిల్లీ జట్టుకు కెప్టెన్.. సారథిగా ఉన్నప్పుడు ఎప్పుడూ రిలాక్స్‌గా ఉండకూడదు. విజయాలతో వచ్చే జోష్‌ను కొనసాగించేలా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలి. ఒక్కసారి వదిలేస్తే మళ్లీ కోలుకోవడం చాలా కష్టం. గతేడాది కూడా ఢిల్లీకి ఇలాంటి అనుభవమే ఎదురైంది. అందుకే ఈ సీజన్‌లో అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలి' అని పుజారా వెల్లడించాడు.

# ఆర్సీబీ -18 వేల కోట్లు!



### బిడ్ దాఖలు చేసిన స్వీడన్ సంస్థ?

బెంగళూరు: ఐపీఎల్ డిఫెండింగ్ ఛాంపియన్ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్సీబీ) జట్టు అమ్మకం వ్యవహారం తుది దశకు చేరింది. ఈ జట్టు కొనుగోలు రేసులో రెండు సంస్థలు బరిలో నిలిచాయి. అందులో ఒకటి స్వీడన్‌కు చెందిన ప్రైవేటు ఈక్విటీ సంస్థ (ఈక్వేటీ)కాగా.. మణిపాల్ ఆసుపత్రికి చెందిన రంజనీ పాయ్, అమెరికాకు చెందిన ప్రైవేటు ఈక్విటీ సంస్థ కోల్‌బెర్గ్ క్రావిస్ రాబర్ట్స్ అండ్ కో (కేకేఆర్), సింగపూర్ ఇన్వెస్ట్‌మెంట్ గ్రూపు తేమాసెక్‌తో కూడిన కన్సార్షియం రెండోది. ఈక్వేటీ రూ.18,486 కోట్లకు బిడ్ దాఖలు చేసినట్టు సమాచారం. ఇదే ధరను ప్రస్తుత ఆర్సీబీ యాజమాన్యం ఆశిస్తు న్నట్టు తెలుస్తోంది.. బిడ్ దాఖలుకు ఆఖరైన సోమవారం నాటికి మొత్తం ఐదు సంస్థలు ఆర్సీబీని కొనుగోలు చేసేందుకు ఆసక్తి కనబరిచాయి.

# 'ఐపీఎల్'పై పిటిషన్ దాఖలు

### కేసును కొట్టేసిన కేరళ హైకోర్టు




*ఐపీఎల్ 2026 మరికొద్ది రోజుల్లో ప్రారంభం కానుంది. ఈ నేపథ్యంలో 'ఇండియన్ ప్రీమియర్ లీగ్' పేరుపై వచ్చిన* వివాదానికి కేరళ హైకోర్టు ఫుల్‌స్టాప్ పెట్టింది. ఐపీఎల్ పేరును బీసీసీఐ అక్రమంగా ఉపయోగిస్తోందంటూ ఓ పిటిషనర్ గతంలో పిటిషన్ దాఖలు చేశారు. విచారణ చేపట్టిన కోర్టు.. ఆ పిటిషన్‌ను తాజాగా కొట్టివేస్తూ తీర్పునిచ్చింది. అశీఖ్ కరోత్ అనే ఓ సామాజిక కార్యకర్త ఐపీఎల్ పేరుపై పిటిషన్ దాఖలు చేశాడు. 'ఇదేమీ జాతీయ టోర్నీ కాదు. అలాంటప్పుడు 'ఇండి యన్' అనే పేరు ఎలా వాడుతారు? బీసీసీఐ అక్రమంగా 'ఇండియన్ ప్రీమియర్ లీగ్' అనే పేరును వాడుతోంది. ఇది సమంజసం కాదు' అంటూ కోర్టుకెక్కాడు. అయితే కేరళ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి సౌమెన్ సేన్, జస్టిస్ శ్యామ్ కుమార్ ధర్మాసనానికి ఈ అంశంపై వాదనలు వినిపించారు. 'ఇండియన్ ప్రీమియర్ లీగ్ అనే మెగా టోర్నీ ఎన్నో ఏళ్లుగా జరుగుతోంది. ఐపీఎల్ గురించి ఇప్పటికిప్పుడు తెలుసుకుని పిటిషన్ వేయడం పద్ధతి కాదు. మీ వాదనలో బలం లేదు. సరైన ఆధారాలు లేవు' అంటూ ఆ పిటిషన్‌ను కేరళ హైకోర్టు కొట్టివేసింది. ఐపీఎల్ 2026 ఆరంభానికి ఆర్సీబీ చిక్కుల్లో పడిన సంగతి తెలిసిందే. గత సీజన్‌లో ఛాంపియన్‌గా నిలిచిన ఆర్సీబీ.. హోం గ్రౌండ్ బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియం బయట విక్టరీ పరేడ్ నిర్వహించింది. దీంట్లో తొక్కిసలాట జరిగి 11 మంది మరణించగా.. పలువురు తీవ్ర గాయాలపాలయ్యారు. ఆ తర్వాత చిన్నస్వామి స్టేడియంలో మ్యాచ్‌లు జరగడానికి వీల్లేదంటూ కర్ణాటక ప్రభుత్వం తేల్చి చెప్పింది. సుదీర్ఘ న్యాయ పోరాటం తర్వాత కర్ణాటక ప్రభుత్వం.. చిన్నస్వామిలో మ్యాచ్‌ల నిర్వహణకు అనుమతినిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. *దీంతో ఆర్సీబీ హోం గ్రౌండ్‌ను వేరే దగ్గరకి తరలించాల్సిన అవసరం లేకపోయింది. ఐపీఎల్ 2026కి ముందు నెలకొన్న వివాదాలన్నింటికీ ఫుల్ స్టాప్ పడటంతో.. అభిమానులు సంతోషంలో మునిగితేలుతున్నారు. కాగా మార్చి 28న ఆర్సీబీ-ఎస్ఆర్‌హెచ్ మ్యాచ్‌తో ఈ మెగా టోర్నీకి తెరలేవనుంది.*

# పదవీకాలం పొడిగించండి

### బీసీసీఐని కోరిన అజిత్ అగార్కర్



టీమిండియా ఇటీవలే టీ20 ప్రపంచ కప్‌ను ముద్దాడిన సంగతి తెలిసిందే. భారత జట్టు వరుస విజయాల నేపథ్యంలో చీఫ్ సెలక్టర్ అజిత్ అగార్కర్ కీలక నిర్ణయం తీసుకున్నాడు. తన పదవీకాలాన్ని వన్డే ప్రపంచ కప్ 2027 వరకు పొడిగించాలని బీసీసీఐని కోరినట్లు సమాచారం. పొట్టి ప్రపంచ కప్ ముగిసిన కొద్ది రోజులకే ఈ అభ్యర్థన రావడం గమనార్హం. ఇప్పటికే టీ20 వరల్డ్ కప్ 2024, ఛాంపియన్స్ ట్రోఫీ 2025 విజయాల నేప థ్యంలో అగార్కర్ కాంట్రాక్ట్‌ను బోర్డు ఒక సంవత్సరం పొడిగించిన విషయం తెలిసిందే. అజిత్ అగార్కర్ 2023లో టీమిండియా చీఫ్ సెలక్టర్‌గా బాధ్యతలు చేపట్టాడు. అప్పటి నుంచి ఇప్పటి వరకు జట్టులో పలు కీలక మార్పులు చేస్తూ వస్తున్నాడు. అగార్కర్ పదవీకాలంలో టీమిండియా 4 ఐసీసీ టోర్నీలు ఆడింది. 2023 వన్డే ప్రపంచ కప్, టీ20 ప్రపంచ కప్ 2024, ఛాంపియన్స్ ట్రోఫీ 2025, టీ20 ప్రపంచ కప్ 2026.. వీటిల్లో మూడు టైటిళ్లు భారత జట్టు సొంతం చేసుకోవడం విశేషం. భారత జట్టు విజయాలకు క్రీడాకారులతో పాటు సెలక్టర్ల పాత్ర కూడా ఎంత ముఖ్యమో అగార్కర్ ప్యానెల్ స్పష్టంగా చూపించింది. ఇప్పుడు అతని పదవీకాల పొడిగింపుపై బీసీసీఐ ఎలాంటి నిర్ణయం తీసు కుంటుందోనని అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.




## సన్‌రైజర్స్ కెప్టెన్‌గా ఇషాన్ అభిషేక్‌కు వైస్ కెప్టెన్సీ

*హైదరాబాద్: ఐపీఎల్ జట్టు సన్‌రైజర్స్ హైదరాబాద్ తాత్కాలిక కెప్టెన్‌గా ఇషాన్ కిషన్ నియమితుడయ్యాడు. వెన్నెముక గాయం నుంచి కోలుకొంటున్న రెగ్యులర్ కెప్టెన్ ప్యాట్ కమిన్స్ ఆరంభ మ్యాచ్‌లకు దూరం కానున్నాడు. అతడి గైర్హాజరీలో ఇషాన్ నాయకత్వం వహించనున్నట్టు సన్‌రైజర్స్ యాజమాన్యం ప్రకటించింది. మరో డాషింగ్ బ్యాటర్ అభిషేక్ శర్మ ఉప సారథిగా వ్యవహరించనున్నాడు. టీ20 వరల్డ్‌కప్‌లో అదరగొట్టిన ఇషాన్.. కెప్టెన్‌గా జార్ఖండ్‌కు సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీని అందించాడు.*

## 'క్యాండిడేట్స్'పై ఇంకా నిర్ణయం తీసుకోలేదు




న్యూఢిల్లీ: ప్రతిష్ఠాత్మక క్యాండిడేట్స్ చెస్ టోర్నమెంట్‌లో ఆడేదీలేనిది ఇంకా నిర్ణయించుకోలేదని కోనేరు హంపి తెలిపింది. ఇరాన్-ఇజ్రాయెల్ యుద్ధ నేపథ్యంలో సైప్రస్‌లోని బ్రిటిష్ ఎయిర్ బస్‌పై కొద్దిరోజుల కిందట డ్రోన్ దాడి జరిగింది. దీంతో.. ఈనెల 28 నుంచి సైప్రస్ వేదికగా జరిగే క్యాండిడేట్స్ టోర్నీలో ఆడేందు కు పలువురు గ్రాండ్‌మాస్టర్లు తటపటాయిస్తున్నారు. ప్రస్తుత యుద్ధ వాతావరణ పరిస్థితుల్లో టోర్నీ నుంచి తప్పుకోవాలని ఆలోచిస్తున్నట్టు రెండ్రోజుల క్రితం హంపి సోషల్ మీడియాలో పోస్ట్ చేసింది. దీంతో ఆమె టోర్నీలో ఆడడం లేదంటూ మీడియాలో వార్తలు వెలువడ్డాయి. ఇదే విషయమై స్పందిస్తూ.. తానింకా నిర్ణయం తీసుకోలేదని హంపి పేర్కొంది. మరోవైపు ఈ టోర్నీకి సంబంధించి ఏర్పాట్లు తుదిదశకు చేరుకున్నాయని, యుద్ధ పరిస్థితులను పర్యవేక్షిస్తున్నామని అంతర్జాతీయ చెస్ సమాఖ్య (ఫిడే) తెలిపింది.

గత సీజన్‌లో ఢిల్లీ క్యాపిటల్స్ జట్టు ఆరంభంలో వరుసగా నాలుగు మ్యాచుల్లో అదరగొట్టి.. ఆ తర్వాత పేలవ ప్రదర్శనతో ప్లే ఆఫ్స్‌కు కూడా చేరని సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో డీసీ కెప్టెన్ అక్షర్ పటేల్‌కు టీమిండియా మాజీ ప్లేయర్ ఛతేశ్వర్ పుజారా కీలక సూచనలు చేశాడు.

చైతన్య రథం సినిమా

శుక్రవారం 20 మార్చి 2026 X

# క్యారెక్టరే కంటెంటా?



రామ్ చరణ్ ప్రస్తుతం బుచ్చిబాబు సానా దర్శకత్వంలో రూపొందుతున్న 'పెద్ది' చిత్రంతో బిజీగా ఉన్నాడు. 'పెద్ది' చిత్రం తర్వాత రామ్‌చరణ్ మళ్లీ సెన్సేషనల్ డైరెక్టర్ సుకుమార్‌తో జతకట్టనున్నాడు. గతంలో వీరిద్దరి కలయికలో వచ్చిన 'రంగస్థలం' ఇండస్ట్రీ హిట్‌గా నిలవడంతో, ఈ క్రేజీ కాంబినేషన్‌పై అప్పుడే అంచనాలు ఆకాశాన్ని తాకుతున్నాయి. ప్రస్తుతం సుకుమార్ ఈ ప్రాజెక్టుకు సంబంధించిన స్క్రిప్ట్ పనుల్లో నిమగ్నమై ఉన్నాడు. సినిమా జోనర్‌కంటే కూడా రామ్‌చరణ్ పాత్రను ఎలా మలచాలనే అంశంపైనే ఆయన పూర్తి దృష్టి పెట్టినట్టు తెలుస్తోంది. ముఖ్యంగా ఈ చిత్రంలో రామ్‌చరణ్ పాత్ర మునుపెన్నడూ చూడని విధంగా, చాలా వినూత్నంగా ఉండబోతోందని సమాచారం. గతంలో 'ఆర్య', 'పుష్ప'వంటి సినిమాలతో పాత్రల ద్వారానే ప్రేక్షకులను మాయ చేసిన సుకుమార్, ఇప్పుడు చరణ్ కోసం ఒక అద్భుతమైన రోల్‌ను సిద్ధం చేస్తున్నాడట. చరణ్ కెరీర్‌లోనే ఇది అత్యంత వైవిధ్యమైన పాత్రగా నిలుస్తుందని, ఆయన నటనతో ప్రేక్షకులను మెస్మరైజ్ చేయడం ఖాయమని ఫిల్మ్ నగర్ టాక్.

# నెక్స్ట్.. తమిళ డైరెక్టర్‌తోనేనా?



పవన్ కళ్యాణ్ హీరోగా నటిస్తున్న "ఉస్తాద్ భగత్ సింగ్" ప్రస్తుతం థియేటర్లలో సందడి చేస్తోంది. తాజాగా పవన్ నెక్స్ట్ ప్రాజెక్టుల గురించిన వార్తలు ఫిల్మ్ నగర్‌లో జోరందుకున్నాయి. ప్రముఖ తమిళ దర్శకుడు మోహన్ రాజా.. పవన్‌కు ఆసక్తికరమైన కథను వినిపించాడట. ప్రస్తుతం వీరిద్దరి మధ్య చర్చలు జరుగుతున్నాయని, అంతా అనుకున్నట్టు జరిగితే పీపుల్ మీడియా ఫ్యాక్టరీ అధినేత టీజీ విశ్వప్రసాద్ ఈ చిత్రాన్ని నిర్మించే అవకాశముందని టాక్. గతంలో చిరంజీవితో 'గాడ్‌ఫాదర్' చిత్రాన్ని తెరకెక్కించిన మోహన్ రాజా, బ్లాక్ బస్టర్ మూవీ 'తని ఒరువన్'తో తన సత్తా చాటుకున్నారు. అయితే, ఈ కొత్త ప్రాజెక్టుపై ఇంకా ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు. ప్రస్తుతమున్న కమిట్‌మెంట్ల ప్రకారం, పవన్ కళ్యాణ్ తన తదుపరి చిత్రాన్ని స్టైలిష్ డైరెక్టర్ సురేందర్‌రెడ్డి దర్శకత్వంలో చేయాల్సి ఉంది. రామ్ తాళ్లూరి నిర్మించనున్న ఈ క్రేజీ ప్రాజెక్ట్ త్వరలోనే పట్టాలెక్కనుంది. 'ఉస్తాద్ భగత్ సింగ్' విడుదల తర్వాత పవన్ కళ్యాణ్ తన లైనప్‌ను ఎలా ముందుకు తీసుకెళ్తారో చూడాలి.

# సోషల్ మీడియాలో డ్యూన్ వేవ్స్




ప్రపంచవ్యాప్తంగా సినీప్రియులు ఎంతగానో ఎదురుచూస్తున్న 'డ్యూన్: పార్ట్ త్రీ' అధికారిక టీజర్ ట్రైలర్ తాజాగా విడుదలై సోషల్ మీడియాలో ప్రకంపనలు సృష్టిస్తోంది. దర్శకుడు డెనిస్ విల్లెనూవ్ తెరకెక్కిస్తున్న ఈ భారీ చిత్రం ఫ్రాంక్ హెర్బర్ట్ రాసిన 'డ్యూన్ మెస్సయ్య' నవల ఆధారంగా రాబోతుంది. ఈ చిత్రంలో పాల్ అట్రిడెస్ ప్రయాణం రెండోభాగం ముగిసిన చోటునుండే ప్రారంభం కాబోతుండగా.. చక్రవర్తిగా బాధ్యతలు చేపట్టిన పాల్ (తిమోతీ చాలమెట్) తన అధికారాన్ని ఎలా నిలబెట్టుకుంటాడు, విశ్వవ్యాప్తంగా తలెత్తే భీకర యుద్ధాలను ఎలా ఎదుర్కొంటాడు అనే ఆసక్తికర అంశాలతో ఈ సినిమా రూపొందుతోంది. టీజర్‌లో చూపించిన విజువల్స్ అత్యద్భుతంగా ఉండటమే కాకుండా, అరాకిస్ గ్రహంపై జరిగే యుద్ధ సన్నివేశాలు ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేస్తున్నాయి. తిమోతీ చాలమెట్‌తోపాటు జెండయా, ఫ్లోరెన్స్ పగ్, అన్యా టేలర్-జోయ్‌వంటి స్టార్ నటులు కీలక పాత్రల్లో కనిపిస్తుండగా, హన్స్ జిమ్మెర్ అందించిన నేపథ్య సంగీతం టీజర్‌కు ప్రధాన ఆకర్షణగా నిలిచింది. హాలీవుడ్ సెన్సేషన్‌గా మారిన ఈ టీజర్ ప్రస్తుతం బాక్సాఫీస్ వద్ద మరో సునామీ రాబోతుందనే సంకేతాలను ఇస్తోంది.

# పిడికిలి బిగించిన శివన్న!




పేద ప్రజల గురించి ఆలోచించే నాయకుడిగా ఎంతో ప్రజాదరణ పొందిన నాయకుడు గుమ్మడి నర్సయ్య. ఎంతోమందికి స్ఫూర్తిగా నిలిచే ఆయన బయోపిక్ సిల్వర్ స్క్రీన్‌పై సందడి చేసేందుకు రెడీ అవుతున్న విషయం తెలిసిందే. ఈ చిత్రానికి గుమ్మడి నర్సయ్య టైటిల్‌ను ఫిక్స్ చేశారు మేకర్స్. కన్నడ స్టార్ యాక్టర్ శివరాజ్‌కుమార్ టైటిల్ రోల్‌లో నటిస్తున్నారు. పరమేశ్ హివ్‌రాలే డైరెక్ట్ చేస్తున్నాడు. తాజాగా మేకర్స్ ఉగాది శుభాకాంక్షలు తెలియజేస్తూ కొత్త లుక్ విడుదల చేశారు. తాజా పోస్టర్‌లో శివన్న ఎర్ర జెండాల మధ్య పిడికిలి బిగించి కనిపిస్తున్నాడు. దృఢ సంకల్పం, మండుతున్న కళ్లు, దశాబ్దాల ప్రజల పోరాటాలను ప్రతిధ్వనించే ఎర్ర జెండాల సముద్రం అంటూ షేర్ చేసిన నయా లుక్ సినిమాపై అంచనాలు మరింత పెంచేస్తుంది. ఇప్పటికే విడుదల చేసిన ఫస్ట్ లుక్‌లో శివన్న తెలుగు రంగుచొక్కా, ధోతిలో భుజాన ఎర్ర కండువా వేసుకుని సైకిల్‌ను తోసుకుంటూ వెళ్తుండటం చూడొచ్చు. సైకిల్ హ్యాండిల్‌కు సీపీఐఎంఎల్ జెండాను గమనించవచ్చు. అసెంబ్లీ ముందునుంచి మిగిలిప ప్రజాప్రతినిధులంతా బుగ్గ కార్లలో వస్తుంటే.. గుమ్మడి నర్సయ్య మాత్రం సాదాసీదాగా సామాన్య వ్యక్తిలా సైకిల్‌తో వెళ్తుంటాడు.

గుమ్మడి నర్సయ్య పేరునే టైటిల్‌గా ఫిక్స్ చేసి మొదటి ప్రయత్నంలోనే అందరి ఫోకస్ తనవైపునకు తిప్పుకుంటున్నాడు డైరెక్టర్. ఈ చిత్రాన్ని ప్రవల్లిక ఆర్ట్స్ క్రియేషన్స్ బ్యానర్‌పై ఎన్ సురేశ్‌రెడ్డి నిర్మిస్తుండగా.. సురేశ్ బొబ్బిలి సంగీతం అందిస్తున్నాడు. చిరు గొడవలు, లావణ్య విత్ లవ్ బాయ్స్ సినిమాల్లో నటించిన పరమేశ్ హివ్‌రాలే ఈ మూవీతో డైరెక్టర్‌గా మారుతుండటంతో క్యూరియాసిటీ పెరిగిపోతుంది.

# మోహన్‌బాబు మేకోవర్



నాని హీరోగా హై ఎక్స్‌పెక్టేషన్స్‌తో చేస్తోన్న భారీ చిత్రమే 'ది ప్యారడైజ్'. తను పరిచయం చేసిన యువ దర్శకుడు శ్రీకాంత్ ఓదెల తెరకెక్కిస్తున్న భారీ సినిమాలో విలన్‌గా విలక్షణ నటుడు కలెక్షన్ కింగ్ మోహన్‌బాబు నటిస్తున్న సంగతి తెలిసిందే. తన రోల్‌నుంచి ఆ మధ్య వదిలిన ఫస్ట్ లుక్ పోస్టర్ కూడా బ్లాస్టింగ్ ట్రీట్‌ని అందించింది. ఇక లేటెస్ట్‌గా మోహన్‌బాబు బర్త్ డే కానుకగా వదిలిన బర్త్ డే మేకింగ్ టీజర్‌తో మోహన్‌బాబు అంటే ఏంటో చూపిస్తున్నారు. తన క్రేజీ మేకోవర్ మొదలు అసలు ఆ రోల్‌కి తను ఎలా ఒప్పుకున్నారు అనేది మోహన్‌బాబు తెలిపారు. అంతేకాకుండా శ్రీకాంత్ ఓదెల కూడా ఒక మాస్ ప్రామిస్ చేస్తున్నాడు. ఇప్పుడున్న జెనరేషన్‌కి అసలు మోహన్‌బాబు అంటే తెలీదు. నేను చూపిస్తానంటూ ప్రామిస్ చేశాడు. దీంతో తాను ఏ లెవెల్లో మోహన్‌బాబుని ప్రెజెంట్ చేయనున్నారో అన్న క్యూరియాసిటీ ఆడియన్స్‌లో కనిపిస్తోంది.

# అది పద్ధతి కాదంటోన్న స్వీటీ టీం



గత కొన్ని రోజులుగా నటి అనుష్క పెళ్లి వార్త సోషల్ మీడియాలో చర్చనీయాంశమైన విషయం తెలిసిందే. ఈ ఏడాది ఆమె ఓ వ్యాపారవేత్తతో పెళ్లి పీటలెక్కనున్నట్టు జోరుగా ప్రచారం జరుగుతోంది. దీనిపై ఆమె టీమ్ స్పందించింది. ఆ వార్తలను ఖండిస్తూ ప్రకటన విడుదల చేసింది "ఒకరి వ్యక్తిగత జీవితాన్ని రోజువారీ ముఖ్యాంశాలుగా మార్చే ముందు కనీసం అది అధికారికమా, కాదా.. అని కూడా చూడడం లేదు. ఊహించడం, అంచనా వేయడం, అనధికారిక సమాచారాన్ని పదేపదే ప్రచురించడం సరైన పద్ధతి కాదు. అన్నిటికంటే నిరాశ కలిగించే విషయం ఏమిటంటే.. ఆమె వయసుపై అనవసరమైన శ్రద్ధ చూపడం. ప్రతి పోస్టులోనూ '44' అనే నంబర్‌ను ఏదో వివాదాస్పదమైన అంశంలా ఎందుకు హైలైట్ చేస్తున్నారు? వయసు అంత పెద్ద సమస్య అయితే.. హీరోల వయసు విషయంలో కూడా ఇదే ఉత్సాహం ఎందుకు కనిపించడం లేదు? మహిళల విషయంలోనే ఈ కథనం ఎందుకు భిన్నంగా ఉంటుంది?" అని టీమ్ ప్రశ్నించింది. "అనుష్క శెట్టి తన కెరీర్ను గౌరవం, ప్రతిభతో హుందాగా నిర్మించుకున్నారు. ఆమె గోప్యంగా ఉంచుకోవాలని కోరుకునే వ్యక్తిని ఇలా టార్గెట్ చేయడం అన్యాయం. ప్రతిఒక్కరూ తమ జీవితంలో జరిగే విషయాలను అందరికీ చెప్పాలని అనుకోరు. ఆ నిర్ణయాన్ని గౌరవించాలి. వివాహం అనేది వ్యక్తిగత విషయం. ఇది బ్రేకింగ్ న్యూస్ కాదు, ట్రెండ్ కాదు, కేవలం వ్యూస్ కోసం సెన్సేషనలైజ్ చేయాల్సిన విషయం అంతకంటే కాదు. ఇకనైనా బాధ్యతగా వ్యవహరించండి. హద్దులను గౌరవించండి. ప్రచురించే ముందు నిజాన్ని నిర్ధరించుకోండి. ముఖ్యంగా హీరోయిన్లను కూడా హీరోలతో సమానంగా గౌరవంగా చూడండి" అని టీమ్ పేర్కొంది.

# తప్పుకున్న కీర్తి సురేష్



'బలగం' సినిమాతో దర్శకుడిగా తనకంటూ ప్రత్యేక ముద్ర వేసుకున్న వేణు యెల్దండి, తన నెక్స్ట్ చిత్రాన్ని 'ఎల్లమ్మ' పేరుతో తెరకెక్కిస్తున్నాడు. తెలంగాణ నేపథ్యంలో సాగే ఈ కంటెంట్ ఓరియెంటెడ్ చిత్రంపై భారీ అంచనాలున్నాయి. మొదట ఈ ప్రాజెక్ట్‌లో నాని లేదా నితిన్‌వంటి అగ్ర హీరోలు నటిస్తారని ప్రచారం జరిగింది. ఆ సమయంలో మహానటి కీర్తి సురేష్ కూడా ఈ సినిమాలో నటించడానికి ఎంతో ఆసక్తి చూపించారు. కానీ, హీరో ఎంపికలో మార్పులు జరగడం, చివరకు ప్రముఖ సంగీత దర్శకుడు దేవి శ్రీ ప్రసాద్ హీరోగా ఈ ప్రాజెక్ట్‌లోకి రావడంతో సమీకరణాలు మారిపోయాయి. తాజా సమాచారం ప్రకారం, దేవి శ్రీ ప్రసాద్ హీరోగా నటిస్తుండటంతో కీర్తిసురేష్ ఈ చిత్రంనుండి తప్పుకున్నట్టు తెలుస్తోంది. డీఎస్పీ లీడ్ రోల్ ప్లే చేస్తున్న పక్షంలో తాను ఈ బోర్డులోకి రావడానికి సిద్ధంగా లేనని ఆమె నిర్మాతలకు సున్నితంగా తెలియజేసినట్టు సమాచారం. దీంతో ఈ ప్రాజెక్ట్‌నుంచి కీర్తి తప్పుకోవడం ఇప్పుడు ఫిల్మ్ నగర్‌లో హాట్ టాపిక్‌గా మారింది. మరోవైపు, దేవి శ్రీ ప్రసాద్ తన మొదటి సినిమా కోసం హీరోగా తనను తాను సిద్ధం చేసుకునే పనిలో నిమగ్నమై ఉన్నాడు. ప్రస్తుతం 'ఎల్లమ్మ' బృందం హీరోయిన్ వేటలో పడింది. ఈ పాత్ర చాలా కీలకం కావడంతో సాయిపల్లవివంటి నటనకు ప్రాధాన్యమున్న నటీమణులను సంప్రదిస్తున్నట్టు తెలుస్తోంది. అయితే ఇప్పటివరకు ఏ టాప్ హీరోయిన్ కూడా ఈ సినిమాపై సంతకం చేయలేదు. దిల్ రాజు అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న 'డ్రీమ్ ప్రాజెక్ట్' త్వరలోనే షూటింగ్ ప్రారంభం కానుంది. బలగం వేణు మార్క్ మేకింగ్‌తో రాబోతున్న సినిమా చివరకు ఎవరిని హీరోయిన్‌గా ఎంచుకుంటుందో వేచి చూడాలి.